


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 21 | సంచిక : 146 వెల : 4 గురువారం 28 మే 2026 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

# పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలన్న రేవంత్



**హైదరాబాద్,మే 27 :** వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, బలమైన మిగతా2లో...

# త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం

జీహెచ్ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు

కెటిఆర్ సవాల్‌పైనా మరోమారు ఘాటు విమర్శలు

మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,మే 27 :** రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. జూన్ చివరి నాటికి మరో లక్ష పూర్తవుతాయన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు చేశామని మంత్రి వివరించారు. సచివాలయంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్‌తో కలిసి పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు. తొలిదశలో హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు ఇవ్వాలని మిగతా2లో...



# డిజిటల్ చెల్లింపుల్లో జాగ్రత్త

- ప్రజలను హెచ్చరించిన సిపి సజ్జన్నార్

**హైదరాబాద్,మే 27 :** బక్రీద్ పండుగ నేపథ్యంలో.. డిజిటల్ చెల్లింపుల విషయంలో వ్యాపారులు జాగ్రత్తగా ఉండాలని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. ఇటీవల కాంచన్‌బాగ్, రాజేంద్రనగర్ పీఎస్‌ల పరిధుల్లో రెండు డిజిటల్ మోసాలు వెలుగులోకి వచ్చాయని సీపీ తెలిపారు. కాంచన్‌బాగ్‌లో ఆరుగురు వ్యక్తులు ఒక వ్యాపారితో బేరమాడి, రూ.5వేలు చెల్లించినట్లుగా చూపించే నకిలీ యాప్ స్క్రీన్‌ను చూపించి రూ.68వేల విలువైన పశు వులతో ఉడాయించారని తెలిపారు.అదేవిధంగా, రాజేంద్రనగర్‌లో నలుగురు వ్యక్తులు రూ.48వేల విలువైన మేకలను కొనుగోలు మిగతా2లో...

# కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాలు

- వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తున్న భక్తులు



**కాళేశ్వరం,మే 27 :** కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాలకు భక్తులు పోటెత్తుతున్నారు. పుష్కరఘాట్‌ల వద్ద తెల్లవారు జాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో చేరుకుని పవిత్ర స్నానాలు ఆచరించారు. వేద మంత్రోచ్ఛరణలు, హారతులు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో కాళేశ్వర క్షేత్రం మార్మోగుతోంది. ఈ నెల 21న ప్రారంభం అయిన పుష్కరాల్లో భక్తులు వివిధ ప్రాంతాల న ఉంచి వచ్చి నదీ స్నానం ఆరిస్తున్నారు. ఈ పుష్కర పుణ్య స్నానాలకు తెలంగాణ రాష్ట్రంలోని నలుమూలల నుంచే కాకుండా మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. హంపి మిగతా2లో...



# గాంధీ భవన్‌లో కాంగ్రెస్ నేతల ఘర్షణ

**హైదరాబాద్ మే 27 :** హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ నేతల సమావేశంలో రసాభాస చోటు చేసుకుంది. గాంధీ భవన్‌లో మంత్రులు అజహరుద్దీన్, పొన్నం ప్రభాకర్ ముందే కాంగ్రెస్ నేతలు చొక్కాలు పట్టుకొని ఘర్షణ పడ్డారు. అజహరుద్దీన్ పక్కన కూర్చునే అంశంలో ఫిరోజ్‌ఖాన్, ఉస్మాన్ అల్ హజ్రీ మధ్య ఈ గొడవ జరిగింది. ఉస్మాన్ అల్ హజ్రీ తోసేయడంతో ఫిరోజ్‌ఖాన్ కిందపడ్డారు. వీహెచ్‌ను కూడా తోసేందుకు యత్నించగా నేతలు అడ్డుకున్నారు. ఈక్రమంలో అజహరుద్దీన్ సమావేశం నుంచి వెళ్లిపోయారు. సమావేశం ముగిసినట్లు పొన్నం ప్రభాకర్ ప్రకటించారు.

# పంటల కొనుగోలు లేక దీనావస్థ

● వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి ● బిఆర్ఎస్ శ్రేణులు రైతులకు అండగా నిలవాలి ● పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పిలుపు



**హైదరాబాద్,మే 27 :** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా అనేక వ్యవసాయ మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరి, మొక్కజొన్న తదితర పంటలు తీవ్రంగా దెబ్బతినడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రైతాంగానికి అండగా ఉండాలని మిగతా2లో...

# పసుపు జెండా తెలుగువారి ఆత్మవిశ్వాసం

● సంస్కరణలకు,విజన్ పాలిటిక్స్‌కు తెలుగుదేశం నాంది ● టిడిపి పుట్టుక, ప్రయాణం ప్రస్థానం అన్నీ అద్భుతాలే.. ● దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలిచిన పార్టీ టిడిపి ● మహిళా రిజర్వేషన్లు సాధించి చరిత్ర తిరగరాస్తాం ● 45 ఏళ్లుగా ప్రజా సమస్యలపై తెదేపా పోరాటం ● మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ● ఈ మహానాడు మహిళలకు అంకితం ఇస్తున్నాం ● 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు ● మహానాడు మోడల్ మారింది తప్ప..విధానం మారలే

● వైసిపి హయాంలో అణచివేతలను ఎదుర్కొని నిలబడ్డాం ● మహానాడు ప్రారంభోపన్యాసంలో టిడిపి అధినేత చంద్రబాబు



**అమరావతి,మే 27 :** విజన్ పాలిటిక్స్‌కు తెలుగు దేశం పార్టీ నాంది అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమం త్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పుట్టుక, ప్రయాణం, ప్రస్థానం అన్ని అద్భుతాలేన ని... ప్రతి అడుగు సంచలనమేనని పేర్కొన్నారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయం లో మహానాడు వేడుకల్లో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. 1875 క్లస్టర్‌ల వేదికగా ఈసారి మహానాడు జరుగుతోందని సీఎం చంద్ర బాబు తెలిపారు. లక్షలాదిమంది కార్యకర్తలు తొలిరోజే అదరగొట్టారని ప్రశంసించారు. పశ్చి మాసియా యుద్ధవాతావరణం మూలంగా మహా నాడును వర్చువల్‌గా నిర్వహిస్తున్నామని వెల్లడిం చారు. 'సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు' అని 44 ఏళ్ల క్రితం పుట్టిన పార్టీ తెలుగుదేశం అని వ్యాఖ్యానించారు. సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలనను టీడీపీ పరిచయం చేసిందని ప్రస్తావించారు. జెండర్ ఈ క్వాలిటీ, సామాజిక సమస్యలపై తెలుగుదేశం మిగతా 2లో...

ప్రధాని మోదీని కలిసిన తమిళనాడు సీఎం విజయ్.. 2లో

# కర్నాటకలో మారుతున్న సమీకరణాలు

సిద్దరామయ్యను తప్పుకోవాలని అధిష్టానం సూచన

నేడు గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరినట్లు సమాచారం

30న డికె శివకుమార్ ప్రమాణం చేస్తారన్న ప్రచారం

సిద్దరామయ్యను రాజ్యసభకు పంపాలని అధిష్టానం నిర్ణయం


2లో


2లో

- సీన్ రీ కన్‌స్ట్రక్షన్ కోసం మొయినాబాద్‌కు తరలింపు

## పోలీస్ కస్టడీకి బండి భగీరథ్

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికి అవసరమైన కార్యాచరణ కోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లాం. 13 చోట్ల స్థలాలు పరిశీలించాం. జీహెచ్ఎంసీలో స్థలం కొరతతో 18వేల ఇళ్లే ఇచ్చాం. పేదల ఇళ్ల కోసం విలువైన ప్రభుత్వ భూములను కేటాయిస్తున్నాం. జీవనోపాధికి అనుగుణంగా ఉండే ప్రాంతాల్లో, నివాసయోగ్యమైన ప్రదేశాల్లో ఇళ్లు నిర్మించి ఇస్తాం అని వివరించారు. పేదల ఆలోచనలు, సూచనలకు అనుగుణంగానే యుద్ధ ప్రాతిపదికన ఇళ్లు నిర్మిస్తాం. ఒక్క రూపాయి ఫీజు కూడా తీసుకోకుండా మహిళల పేరుమీద రిజిస్ట్రేషన్ న్ చేస్తాం. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పంపిణీ జరుగుతుంది. బీఆర్ఎస్ నియోజకవర్గానికి 10 ఇళ్లు కూడా నిర్మించ లేదు. మా ప్రభుత్వం వచ్చాక ఒక్కో నియోజకవర్గానికి 3,500కు పైగా ఇళ్లు ఇచ్చాం. రెండో విడతలో 2వేల ఇళ్లు కేటాయిస్తాం అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే ఇందిరమ్మ ఇళ్లపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు, తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం హైదరాబాద్‌లో సవాల్ విసిరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన ఇళ్ల కంటే ఎక్కువ కడితేనే తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. లేదంటే ఎమ్మెల్యేగా కూడా పోటీ చేయనని పేర్కొన్నారు. మీకంటే ఎక్కువ ఇళ్లు నిర్మిస్తే.. మీరు పోటీకి దూరంగా ఉంటారా? అంటూ కేటీఆర్‌ను పొంగులేటి శ్రీనివాసరెడ్డి సవాల్ విసిరారు. వీరిద్దరి మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. తెలంగాణ రాజధాని హైదరాబాద్ మహానగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కట్టినట్లు నిరూపించినా.. తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ సవాల్ విసిరారు. ఈ సవాల్‌పై మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. మే 23వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో హైదరాబాద్‌లోని మూడు కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన తొలి రెండున్నర ఏళ్లలోనే రాష్ట్రంలో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు. ఇందిరమ్మ పాలన అంటే ఏమిటో గ్రామాల్లోకి వెళ్లి ఆ ఇళ్లు కట్టుకున్న కుటుంబాలను అడిగితే తెలుస్తుందని కేటీఆర్‌కు ఆయన స్పష్టం చేశారు. ఫామ్‌హౌస్‌లలో ఉంటే ఏం తెలుస్తుందంటూ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి చురకలంటించారు. అలాగే జూన్ 1వ తేదీన మరో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారని వివరించారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి నిన్న మొన్నటి వరకు జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటిందని కేటీఆర్‌కు పొంగులేటి గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కేటీఆర్‌కు పొంగులేటి స్పష్టం చేశారు. దాంతో మీరు ప్రత్యేకంగా రాజకీయ సన్యానం తీసుకోనక్కర్లేదరటూ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి వ్యంగ్యంగా అన్నారు.

# కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాలు

(మొదటి పేజీ తరువాయి)

పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతి మహాస్వామి హాజరై పుష్కరఘాట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం భక్తులకు ఆశీర్వచనాలు అందించి, పుష్కరాల ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను గురిం చి వివరించారు. అలాగే దేవాదాయ కమిషనర్ హనుమంతరావు హాజరై పుష్కర స్నానం ఆచరించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు. పుష్కరాల సందర్భంగా శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో సకల ఐశ్వర్య ప్రాసస్థ్యం దుర్గ సూక్త హోమం అత్యంత వైభవంగా జరిగింది. పండితులు వేద మంత్రాల నడుమ హోమ క్రతువులను నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూర్ణాహుతి సమర్పించారు.

ఆర్టీసీ సంస్థ సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. పుష్కరఘాట్ వద్ద ఏర్పాటు చేసిన బాహుబలి సెట్టింగ్‌ను చూసి మురిసిపో యిన భక్తులు సెల్ఫీలు దిగుతూ సందడి చేస్తున్నారు. సరస్వతి పుష్కరఘాట్ వద్ద ఏర్పాటు చేసిన సరస్వతి మాత, శివుని విగ్రహాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. అలాగే పిల్లలు ఆడు కోవడానికి ఇక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పిల్లాపాపలతో వచ్చిన భక్తులు ఆహ్లాదాన్ని పొందుతున్నారు. అలాగే అంత్య పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ చూపరులను మంత్రముగ్ధులను చేస్తోంది. కాళేశ్వర ముక్తీశ్వర ఆలయంలో మంగళ, గురువారాల్లో కాల సర్ప దోశ పూజలు నిర్వహించడం ఆనవాయితీ. పుష్కరాల నేపథ్యంలో ఆ పూజలను తాత్కలికంగా నిలిపివేశారు. పుష్కర స్నానం ఆచరించి ఆలయంలో ముక్తీశ్వరుడిని దర్శించుకుని వెళ్లారు. శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయంలో ప్రతి రోజూ శివపార్వతుల కల్యాణ మహోత్సవం నిర్వ హించడం ఇక్కడ ప్రత్యేకత. ఈ ఆలయానికి వచ్చే భక్తులు ఈ కల్యాణోత్సవంలో పాల్గొని పునీతులవుతారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కల్యాణాన్ని నిర్వహించి

# పంటల కొనుగోలు లేక దీనావస్థ

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఆపత్కాలంలో రైతన్నలకు భరోసా ఇవ్వాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలతో సహా రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు పలు మార్కెట్ యార్డుల్లో వడ్లు వర్షానికి కొట్టుకుపోతుంటే రైతన్నలు కన్నీరుమున్నీరు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు లేక సెల్‌ఫోన్‌ల వెలుతురులో రైతులు తమ ధాన్యాన్ని కాపాడుకోవడానికి పడుతున్న అవస్థలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ అసమర్థత, ముందుచూపు లేకపోవడం వల్లే నేడు రైతన్నలు ఈ దుస్థితిని ఎదుర్కొంటున్నారని, ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర జాప్యం వల్లే రైతుల ఆరుగాలం కష్టం కళ్లముందే నీళ్లపాలవుతోందని ధ్వజమెత్తారు. ఈ కష్టకాలంలో రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందని స్పష్టం చేశారు.

ఈ విపత్కర పరిస్థితుల్లో రైతాంగానికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ శ్రేణులన్నీ క్షేత్రస్థాయి లోకి వెళ్లాలని కేటీఆర్ సూచించారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తక్షణమే తమ పరిధిలో అకాల వర్షాల వల్ల ప్రభావితమైన అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని ఆదేశించారు. రైతుల పక్షాన నిలబడి ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలా, రైతులకు న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచాలని దిశానిర్దేశం చేశారు. మార్కెట్ యార్డుల్లో తడిసిన వరి, మొక్కజొన్న తదితర ధాన్యాన్ని తేమ శాతం, తరుగు లాంటి ఎలాంటి సాకులు చెప్పకుండా బేషరతుగా కనీస మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వర్షాలకు పంట నష్టపోయిన రైతులందరికీ వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకో వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మొద్దునిద్ర వీడి, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# పసుపు జెండా తెలుగువారి ఆత్మవిశ్వాసం

(మొదటి పేజీ తరువాయి)

తెదేపా అని కొనియాడారు. జాతీయ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరీంచిన ఏకైక ప్రాంతీయ పార్టీ మనదని గుర్తుచేశారు. మహిళా రిజర్వేషన్లు సాధించి చరిత్ర తిరగరాస్తామని ధీమా వ్యక్తంచేశారు. కూడు, గూడు నీడ లాంటి సంక్షేమ విధానాలతో తెదేపా ఆవిర్భవించిందని గుర్తు చేశారు. 45 ఏళ్లుగా ప్రజా సమస్యలపై తెదేపా పోరాటం చేస్తూనే ఉందన్నారు. దాడులు, హింస, హత్యా రాజకీయాలు, అక్రమ కేసులు, వేధింపులు వచ్చినా ప్రజా పోరాటాలు ఆపలేదని గుర్తుచేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఇచ్చిన హామీలు నెరవేరుస్తు న్నాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాం. మహిళల వంటింటి కష్టాలు తగ్గేందుకు నాడు గ్యాస్ కనెక్షన్ ఉచితంగా ఇచ్చాం. నేడు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఆడబిడ్డలకు ఆర్థిక, సామాజిక గౌరవమిస్తున్నాం. ఎన్టీఆర్ హయాంలో మహిళలకు ఆస్తి హక్కు కల్పించాం. తల్లికి వందనం వంటి అనేక పథకాలు అమలు చేస్తున్నాం. మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరి రోజు అని నిరూపించాం. గంజాయి, డ్రగ్స్‌పై అత్యంత కఠినంగా ఉన్నాం. సోషల్ సైకోల తాటతీసి. మహిళల గౌరవాన్ని కాపాడుతాం. నాడు ఒక్క ఐటీనే.. యువత తల రాత మార్చింది. తలసరి ఆదాయం, జీవన ప్రమాణాలు పెరిగాయి. ఏఐ, క్వాంటమ్, డేటా సెంటర్లు వంటివన్నీ రాష్ట్రానికి వస్తున్నాయి. 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు, 23 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. 20 లక్షల మందికి ఉద్యోగాలిస్తామని చెప్పాం. ఎంవోయూలన్నీ పూర్తయితే ఇది సాధ్యమే. ఒకప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై మాట్లాడాం. ఇప్పుడు గేర్ మార్చాం.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై మాట్లాడుతున్నాం. ఏ ప్రాజెక్టు వచ్చినా మాటల్లో



కాదు.. చేతల్లో చూపిస్తున్నాం. 288 ప్రాజెక్టులు ప్రారంభించే రోజు కూడా నిర్ణయించేశాం అని సీఎం తెలిపారు. వర్చువల్ మహానాడు కారణంగా వాహనాల హోరు తగ్గిందేమో కానీ... కార్యకర్తల్లో జోరు మాత్రం తగ్గలేదని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. అన్ని క్లస్టర్లను అనుసంధానించి మహానాడును నిర్వహిస్తున్నా మని తెలిపారు. యుద్ధం వల్ల మహానాడును హైబ్రీడ్ పద్ధతిలో నిర్వహిస్తున్నామని వివరించారు. మీటింగ్ మోడల్ మారిందే తప్ప.. మహానాడు విధానం మారలేదని అన్నారు. భవిష్యత్తు గురించి అన్ని విషయాలు చర్చించుకుందామని తెలిపారు. కూడు, గూడు, నీడ లాంటి సంక్షేమ విధానాలతో టీడీపీ ఆవిర్భవించిందని ప్రస్తావించారు. జాతీయ జెండా దేశానికి గౌరవం, పసుపు జెండా తెలుగువారి గౌరవం, ఆత్మవిశ్వాసమని ఉద్ఘాటించారు. ప్రతీ ఒక్కరికీ తెలుగుదేశం జెండా చూస్తేనే నమ్మకం, భరోసా కలుగుతోందని తెలిపారు. నాటికి, నేటికి టీడీపీపై ప్రజలకు ఆదరణ చెక్కు చెదరలేదని చెప్పారు. 45 ఏళ్లుగా ప్రజాసమస్యల కోసం టీడీపీ నిరంతర పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో దాడులు, హింస, హత్యా రాజకీయాలు, అక్రమ కేసులు, వేధింపులు వచ్చినా టీడీపీ నేతలు, కార్యకర్తలు ప్రజా పోరాటాలు ఆపలేదని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'వైసీపీ హయాంలో నరహంతకులు పీకలు కోస్తున్నా.. టీడీపీ కార్యకర్తలు తెలుగుదేశం జెండాను వీడలేదు. చంద్రయ్య లాంటి కార్యకర్తను నరుకుతున్నా.. జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ నినదించి అమరుడయ్యారు. ఆయన స్ఫూర్తి కలకాలం నిలుస్తోంది. అక్రమంగా నన్ను జైల్లో పెట్టారు, లోకేశ్ యువగళాన్ని అడ్డుకున్నారు. మన నేతలను అరెస్టు చేశారు. బాధితులనే నిందితులుగా చేశారు. అయినా టీడీపీ వెనకడుగు వేయలేదు. ప్రజా స్వామ్యం కోసం టీడీపీ నిలిచిందని అంటూ వివరిం చారు. ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో కలిసి కూటమిగా ఏర్పడి రాష్ట్ర పునర్నిర్మాణం కోసం పనిచేస్తున్నాం. ప్రజలు ఆదరించి, ఆశీర్వదించి రాష్ట్రాన్ని నిలబెట్టే బాధ్యత అప్పగించారు. పాలనలో అగ్రెసివ్‌గా, ప్రోగ్రెసివ్‌గా ముందుకు వెళ్తున్నాం. మహిళా సాధికారిత, సామాజిక, ఆర్థిక రాజకీయ గౌరవం కోసం టీడీపీ పనిచేస్తోంది. ఆస్తి హక్కు నుంచి.. నేడు తల్లికి వందనం వరకూ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించటంతో పాటు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు సాధించే వరకూ టీడీపీ వారి వెనుక ఉంటుంది. ఒకప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా మార్చాం. ఇది చూసే నా చిన్నప్పుడు ఇష్టంగా నడిపిన రాయల్ ఎన్‌ఫిల్డ్ కూడా రాష్ట్రానికి వచ్చింది. 1875 ప్రాంతాల్లో మహానాడు హైబ్రిడ్ సమావేశం జరుగుతోంది. ఏ తీర్మానానికి ఎంతమంది ఆమోదం తెలిపారో రియల్ టైంలో వస్తున్నాయి. బెస్ట్ టెక్నాలజీ ఫ్లస్‌ని ఇక్కడికి తెస్తామని యువతకు విజ్ఞప్తి చేస్తున్నా' అని సీఎం పేర్కొన్నారు.

# పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

(మొదటి పేజీ తరువాయి)

ఈదురుగాలులపై అలర్ట్‌గా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రత్యేకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అదనపు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. కల్లాల్లో నిల్వ ఉంచిన ధాన్యం వర్షానికి తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సీఎం సూచించారు. ఇప్పటికే కొనుగోళ్లు పూర్తయిన కేంద్రాల నుంచి టార్పాలిన్లను ఇతర అవసరమైన ప్రాంతాలకు తరలించాలని పేర్కొన్నారు. రైతుల ధాన్యం భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. అలాగే వాతావరణ కేంద్రం బలమైన ఈదురుగాలుల హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారులు వెంటనే స్పందించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# డిజిటల్ చెల్లింపుల్లో జాగ్రత్త

(మొదటి పేజీ తరువాయి)

చేసి, నకిలీ పేమెంట్ యాప్‌తో బురిడీ కొట్టించారన్నారు. ఖాతాలో డబ్బు జమ కాలేదని గుర్తించిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో, మేకలు, గొర్రెల అమ్మకందారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశువులను అప్పగించే ముందు, మీ బ్యాంకింగ్ ఖాతాలో బ్యాలెన్స్ నిర్ధారించుకోవాలన్నారు. ఎవరైనా మోసం చేయడానికి ప్రయత్నిస్తే డయల్ 100కు కాల్ చేసి పోలీసు అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

# కర్నాటకలో మారుతున్న సమీకరణాలు



**న్యూఢిల్లీ,మే 27** :కర్నాటకం క్లైమాక్స్‌కు చేరినట్లు తెలుస్తోంది. కర్ణాటకలో నాయకత్వ మార్పుపై కాంగ్రెస్ అధిష్ఠానం చురుగ్గా పావులు కదుపుతోంది. మే 30వ తేదీ శనివారంనాడు కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలున్నాయని పార్టీ వర్గాల తాజా సమాచారం. కొత్త మంత్రివర్గంలో ముగ్గు రు ఉపముఖ్యమంత్రులకు చోటు కల్పిస్తారని తెలుస్తోంది. వీరిలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన ఒకరు, ఓబీసీ వర్గానికి చెందిన మరొకరితో పాటు ఒక మహిళ ఉంటారు. కర్ణాటకలో నాయకత్వ మార్పునకు మార్గం సుగమం చేయాలని, జాతీయ స్థాయిలో కీలకమైన సంస్థాగత బాధ్యత చేపట్టాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను పార్టీ అధిష్ఠానం కోరినట్టు విస్తృత ప్రచారం జరుగుతోంది. రాహుల్ గాంధీ నుంచి నేరుగా ఈ సందేశం రావడంతో సిద్ధరామయ్య సైతం పదవి నుంచి తప్పుకునే అవకాశం ఉందని అంటున్నారు. తాజా సమాచారం ప్రకారం, ఈనెల 28న అపాయింట్‌మెంట్ ఇవ్వాలని గవర్నర్ తావర్‌చంద్ గెహ్లోట్‌ను సిద్ధరామయ్య కోరారు. అదేరోజు తన రాజీనామా పత్రాన్ని అందజేసి, తన డిప్యూటీ డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమం చేస్తారు. 'గురువారంనాడు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని గవర్నర్‌ను ముఖ్యమంత్రి కోరిన మాట నిజమే' అని సిద్ధరామయ్య సన్నిహితుడు ఒకరు తెలిపారు. సిద్ధరామయ్య పదవి నుంచి తప్పుకోనున్నారనే ఊహాగానాల నేపథ్యంలో తన క్యాబినెట్ మంత్రులతో కీలకమైన బ్రేక్‌ఫాస్ట్ మీట్‌ను ఆయన గురువారం ఉదయం ఏర్పాటు చేయనున్నట్టు అధికారిక వర్గాల సమాచారం.

# పోలీస్ కస్టడీకి బండి భగీరథ్

## ●సీన్ రీ కన్‌స్ట్రక్షన్ కోసం మొయినాబాద్‌కు తరలింపు

**హైదరాబాద్,మే 27** : పోక్సో కేసులో నిందితుడు బండి భగీరథ్‌ను బుధవారం పేట్ బషీరాబాద్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. అనంతరం అతడిని మొయినాబాద్‌లోని అరణ్య ఫామ్‌హౌస్‌కు తరలించారు. సీన్ రీకన్‌స్టక్షన్ కోసం భగీరథ్‌ను పోలీసులు ఈ ఫామ్‌హౌస్‌కు తీసుకెళ్లినట్ల తెలుస్తోంది. మరోవైపు భగీరథ్‌ను మూడు రోజులపాటు ప్రశ్నించేందుకు పోలీసులకు కోర్టు అనుమతి ఇచ్చింది. పోక్సో కేసులో అరెస్టయిన బండి భగీరథ్ చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న సంగతి తెలిసిందే. అతడిని కస్టడీకి కోరుతూ మేడ్చల్ మల్కాజ్‌గిరి కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు.. బండి భగీరథ్‌ను మూడు రోజుల పాటు పోలీసుల కస్టడీకి ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో బండి భగీరథ్‌ను చంచల్‌గూడ జైలు నుంచి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించారు. అతడిని మూడు రోజుల పాటు పోలీసులు విచారించనున్నారు. బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా.. ఆమెపై అత్యాచారం చేశాడనే ఆరోపణలు బండి భగీరథ్‌పై వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో మే 16వ తేదీన అతడిని పేట్ బషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. బండి భగీరథ్ నుంచి మరిన్ని ఆధారాలు సేకరించాల్సి ఉందని.. వారం రోజుల పాటు అతడిని తమ కస్టడీకి ఇవ్వాలని కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో పోలీసులు స్పష్టం చేశారు. కానీ కోర్టు మాత్రం భగీరథ్‌ను మూడు రోజుల వరకే పోలీసుల కస్టడీకి అనుమతి ఇచ్చింది.

# ప్రధాని మోదీని కలిసిన తమిళనాడు సీఎం విజయ్.. 12 ఏళ్ల తర్వాత మోదీతో భేటీ



**న్యూఢిల్లీ,మే 27** :తమిళనాడు సీఎం పదవి చేపట్టిన తర్వాత తొలిసారిగా విజయ్ ప్రధాని మోదీని కలిశారు. న్యూఢిల్లీలోని సేవా తీర్థ్‌లో బుధవారం ప్రధాని మోదీతో సీఎం జోసెఫ్ విజయ్ భేటీ అయ్యారు. గతంలో 12 ఏళ్లక్రితం మోదీని విజయ్ మర్యాదపూర్వకంగా కలిశారు. కానీ, ఈసారి విజయ్ సీఎం హోదాలో ప్రధానిని కలవడం విశేషం.మోదీ, విజయ్ ఈరోజు దాదాపు 25 నిమిషాలపాటు భేటీ అయినట్లు తెలుస్తోంది. మోదీతో భేటీ అనంతరం విజయ్.. న్యూఢిల్లీలోని తమిళనాడు హౌజ్‌కు చేరుకున్నారు. అక్కడ ఆయనకు అధికారిక స్వాగతం లభించింది. ఇది సీఎం హోదాలో విజయ్ మొదటి ఢిల్లీ పర్యటన. అక్కడ అధికారికంగా పర్యటిస్తున్న విజయ్ మొదటి పర్యటన కాబట్టి కేంద్రంలోని కీలక నేతలతో మర్యాదపూర్వకంగా భేటీ కానున్నారు. తాజా సమాచారం ప్రకారం ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ కానున్నారు.తమిళనాడుకు సంబంధించి కొన్ని అభ్యర్థనల్ని కూడా విజయ్.. ప్రధాని, కేంద్ర మంత్రులకు సమర్పించే అవకాశం ఉంది. అలాగే, తమిళనాడులో టీవీకే కూటమి ప్రభుత్వ ఏర్పాటులో సహకరించిన కాంగ్రెస్ పార్టీకి సంబంధించి.. ఆ పార్టీ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ, కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీలతో కూడా భేటీ కానున్నారు. ఢిల్లీలోని జన్‌పథ్‌లో వీరితో సమావేశమయ్యే అవకాశం ఉంది.

# నివాసయోగ్యమైన నగరంగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్







**పెద్దపల్లి, గోదావరిఖని, మే 27, న్యూస్ 9 :**
నగరాన్ని నివాసయోగ్యమైన నగరంగా, విద్యా, ఉపాధి కేంద్రంగా ప్రణాళికాబద్ధంగా తీర్చిదిద్దుతున్నామని రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. డిఎంఎఫ్టి నిధులు రూ. 4.18 కోట్లతో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 26, 02వ డివిజన్లలో సిసి, బిటి రోడ్ల నిర్మాణం, 48వ డివిజన్‌లో వర్షపు నీటి కాలువ నిర్మాణం, అలాగే 49వ డివిజన్‌తో పాటు ఇతర డివిజన్లలో ప్రహరీ గోడల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ బుధవారం టీచర్స్ కాలనీ లో నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ మహంకాళిస్వా మి తో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ"800 కోట్లతో మునిసిపల్ కార్పొరేషన్ లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మరో రూ" 400 కోట్ల నిధుల మంజూరుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. త్వరలో కొత్తగా ఎనిమిది కొత్త ట్యాంకులు నిర్మించి నగరమంతా 24ఇ7 నీటి సరఫరా ఆరంభించనున్నామని అన్నారు. ప్రతి చిన్న వీధిలోనూ సకల సదుపాయాలు కల్పించాలని ఇందుకు అవసరమైన నిధులు తీసుకువస్తున్నామన్నారు. నిధులు కొరతతో అర్ధాంతరంగా ఆగిపోయిన కోర్టు భవనాన్ని నిధులు మంజూరు చేయించి పూర్తి చేయిస్తామని అన్నారు. ప్రభుత్వ పాటశాలలు అద్భుత భవనాలతో నాణ్యమైన విద్య అందిస్తున్నందున అందులోనే పిల్లల్ని చేర్పించాలన్నారు. కబ్జాకు గురయిన ప్రభుత్వ భూమి అంగుళం కూడా తగ్గకుండా తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. త్వరలో ఇక్కడ అందుబాటులో ఉన్న భూమి లో హరిత హోటల్ నిర్మిస్తామన్నారు.మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ ఎంఎల్ఏ ఆదేశాల మేరకు టీచర్స్ కాలనీ లో వర్షాకాలంలో వరద ప్రభావం లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. టీచర్స్ కాలనీలో కాలువను కుదించి నిర్మించిన ఆక్రమణలు వెంటనే తొలగించడానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. గతంలో ద్విచక్ర వాహనం వెళ్లడానికి కూడా అవకాశం లేని టీచర్స్ కాలనీ, కెసిఆర్ కాలనీ ఆర్ టి సి కాలనీలలోని వీధుల్లో రోడ్లన్నీ నాణ్యత తో చేపట్టడం జరిగిందని అన్నారు. చివరి ఇంటి వరకు కూడా రోడ్లు, యుజిడి, మంచి నీళ్ళు, వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, అదనపు కలెక్టర్ రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణ శ్రీ, కార్పొరేటర్లు రేణికుంట్ల నిర్మల, సాగి సంతోష్ రావు, వెంగళ బాపు, బాలసాని తిరుపతి, దాసరి సాంబమూర్తి, బదావత్ నర్సమ్మ,,భాగ్యలక్ష్మి,సత్య ప్రసాద్, నగర పాలక సంస్థ ఎస్ ఇ గురువీర తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నాలుగైదు రోజుల పాటు అకాల వర్షాలు : వాతావరణ శాఖ




**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్రంలో కొద్ది రోజుల నుంచి పగటి పూట భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. సాయంత్ర సమయంతో మాత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కాస్త ఉపసమనాన్ని కలిగిస్తున్నాయి. దీంతో రాష్ట్రంలో విభిన్న వాతావరణ పరిస్థితులు నెలకొంటున్నాయి. ఒక వైపు మండుతున్న ఎండల వల్ల ప్రజలు వడదెబ్బకు గురవుతుంటే, మరోవైపు అకాల వర్షాల కారణంగా చేతికి వచ్చిన పంటలు నేలపాలై రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీంతో వాతావరణం పరిస్థితులు ఎలా ఉండనున్నాయో అని రైతులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం రాత్రి వానలు బీభత్సాన్ని సృష్టించాయి. వరుణుడు దాటికి రైతుల బతుకులు అతలాకుతలం అయ్యాయి.రాగల నాలుగైదు రోజుల పాటు అకాల వర్షాలు : తెలంగాణ రాష్ట్రంలో అనేక చోట్ల వడగండ్లతో కూడిన ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. వేడిగా ఉన్న భూభాగం మీదకు తేమ గాలులు ప్రవేశించడం వల్ల అకాల వర్షాలు కురుస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. వీటినే వేసవికాలంలో కురిసే ప్రీ మాన్‌సూన్ జల్లులంటారని పేర్కొంది. రాగల నాలుగైదు రోజుల పాటు అకాల వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్‌రావు తెలిపారు. ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో ఉరుములు మెరుపులు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నాయని తెలిపారు. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలను జారీ చేసినట్లు చెప్పారు. అకాల వర్షాలు కురుస్తున్నప్పటికీ ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు ఉండదని వాతావరణ కేంద్రం వివరించింది. ఇవాళ, రేపు ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలోని కొన్నింటికీ రెడ్ అలర్ట్ జారీ చేశామని వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్ రావు వివరించారు.చిరు జల్లుల వాతావరణం కొనసాగుతోంది : వేసవి కాలంలో భూభాగం బాగా వేడెక్కి 40 నుంచి 45 డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్నప్పుడు అదే సమయంలో విండ్ డైరెక్షన్?లో మార్పులు వచ్చి తేమ గాలులు సముద్ర ప్రాంతం నుంచి భూ ప్రాంతాన్ని ప్రవేశించినప్పుడు మధ్యాహ్న సమయంలో క్యుములోనింబస్ మేఘాలు ఏర్పడుతుంటాయని శ్రీనివాస్ రావు అన్నారు. దీంతో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు, పిడుగుపాటు, వడగండ్ల వాతావరణం ఉంటుందని తెలిపారు. గత నాలుగైదు రోజుల నుంచి తెలంగాణలో హీట్ వేవ్ వాతావరణం ఉత్తర, తూర్పు తెలంగాణలో కొనసాగుతోంది. దక్షిణ, పశ్చిమ తెలంగాణలో చిరు జల్లుల వాతావరణం కొనసాగుతోందని వివరించారు."నిన్న సుమారు 21 జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడ్డాయి. ఈరోజు తూర్పు, ఉత్తర తెలంగాణ ప్రాంతాల్లో జల్లులు పడే అవకాశం ఉంది. నిన్న ఎక్కడైతే ఎక్కువ వర్షాలు పడ్డాయో అక్కడ ఈరోజు తక్కువ వర్షాలు పడే అవకాశం ఉంది. ఇవి హీట్ వేవ్ వర్షాలు కావడంతో ఉష్ణోగ్రత ఎక్కువగ ఉన్న ప్రాంతాలలో దీని ప్రభావం ఉంటుంది"

# ప్రజలందరూ బాగుండాలి

**- గౌతమి నగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**పెద్దపల్లి, గోదావరిఖని, మే 27, న్యూస్ 9 :**
రామగుండం కార్పొరేషన్ పరిధిలోని గౌతమి నగర్‌లో అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్ర మం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బుధవారం జరిగిన ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. భక్తి ఆధ్యాత్మికత సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఆలయ గురుస్వామి అనుమ భద్రయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.



# తెలంగాణలో అకాల వర్షాలు - తడిసి ముద్దైన ధాన్యం



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో మంగళవారం రాత్రి ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వానలు బీభత్సాన్ని సృష్టించాయి. ఒక్కసారిగా కురిసిన వర్షానికి రైతుల బతుకులు అతలాకుతలం అయ్యాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలు అన్నదాతకు తీరని నష్టాన్ని మిగిల్చాయి. కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న, ధాన్యం తడిసి నీటిపాలయ్యింది. కన్న బిడ్డలా కాపాడుకున్న పంట అమ్మకం కోసం నిరీక్షిస్తున్న రైతుకు చివరాఖరికి కన్నీరే మిగిలింది.వడ్లు తూకం వేయకపోవడంతోనే : సిద్దిపేట జిల్లాలో అకాల వర్షం రైతులను తీవ్రంగా నష్టపరిచింది. మిరుదొడ్డి, తొగుట, దుబ్బాక, అక్బర్ పేట భూంపల్లి మండలాల్లో అర్ధరాత్రి ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. అకాల వర్షం అన్నదాతల గుండెల్లో గుబులు రేపింది. ఆయా మండలాల్లోని ఐకేపీ, సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేలాది క్వింటాళ్ల ధాన్యపు రాశులు వర్షపు నీటిలో తడిసి ముద్దయ్యాయి. తూకం వేసిన ధాన్యపు సంచులు సైతం తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గజ్వేల్ నియోజకవర్గం వ్యాప్తంగా మార్కెట్ యార్డులు, రహదారులపై ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. ములుగు మండలం బండతిమ్మపూర్ లో భారీ వర్షానికి ధాన్యం, పశుసంపద నష్టపోవడంతో రైతులు ఆందోళన చెందారు. నర్సాపూర్ నియోజకవర్గం, పాపన్న పేట మండలంలోని కొనుగోలు కేంద్రాలు జలమయమై చెరువులను తలపించాయి. సంగారెడ్డి జిల్లాలోని పలు కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన వేల ధాన్యపు బస్తాలు తడిసి ముద్దయ్యాయి. సకాలంలో వడ్లు తూకం వేయకపోవడంతోనే ఈ పరిస్థితి వచ్చిందని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులకు తీవ్ర నష్టం : అర్ధరాత్రి కురిసిన అకాల వర్షం ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైతుల గుండెల్లో గుబులు పుట్టించింది. చొప్పదండి, రామడుగు, గంగాధర, మానకొండూరు మండలాల్లో వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో నిల్వచేసిన ధాన్యం తడిసిముద్దైంది. నెల రోజులుగా విక్రయానికి ఎదురుచూస్తున్న రైతులకు తీవ్ర నష్టం వాటిల్లడంతో కన్నీరు మున్నీరవుతున్నారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లి మార్కెట్లో అమ్మకానికి తెచ్చిన మొక్కజొన్న, ధాన్యం తడిచిపోయింది. వర్షానికి పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో అమ్మకానికి పోసిన మక్కలు, వరి ధాన్యం తడిసి ముద్దయ్యాయి. కుండపోత వర్షం కురవడంతో వరి ధాన్యం కుప్పల్లోకి నీరు చేరి.. కొంత ధాన్యం కొట్టుకుపోగా, మక్కల బస్తాలు సైతం తడిసిపోయాయి. మార్క్ ఫెడ్ ద్వారా నెల రోజుల క్రితం కొనుగోలు కేంద్రం ప్రారంభించగా నేటికీ మక్కలను కొనలేదని అందుకే తమకు ఈ దుస్థితి ఏర్పడిందని రైతులు ఆరోపించారు.కొనుగోలు కేంద్రాల్లో తడిసిముద్దైన ధాన్యం : కామారెడ్డి జిల్లాలో అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి కొనుగోలు కేంద్రాల వద్ద అరబెట్టిన ధాన్యం తడిసి ముద్దైంది. మాచారెడ్డి, కామారెడ్డి, బిక్కనూర్, దోమకొండ, బీబీపేట్ మండలాలతోపాటు రాజంపేట, తాడ్వాయి, రామారెడ్డి, సదాశివ నగర్ మండలాల్లో సైతం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. కల్లాలో ఆరబెట్టిన వరి, మొక్కజొన్న, జొన్న పంటలు పూర్తిగా తడిసిపోయాయి. హమాలీల కొరత, అధికారుల అలసత్వంతో కాంటా ఆలస్యం కావడంతోనే ధాన్యం తడిసి పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు చేసి ఉంటే ఇలాంటి నష్టం జరిగేది కాదని వాపోతున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి, తెలకపల్లి, తాడూరు, తిమ్మాజిపేట మండలాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిముద్దయింది. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మార్కెట్‌లో ఆరబెట్టి సంచుల్లో నింపిన మట్నక్కజొన్న, ధాన్యం తడిసిపోయిందని రైతులు లబోదిబోమంటున్నారు. అకాల వర్షాలు పడుతున్న ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు.ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ : రెండు మూడు వారాలుగా కేంద్రాల్లో పడిగాపులు కాస్తున్నా ధాన్యం కొనకుండా ఇప్పుడు నష్టాలపాలు చేశారని రైతులు ప్రభుత్వంపై మండిపడుతున్నారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ఎలాంటి కోతలు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

# సమర్ధవంతంగా విధులు నిర్వహించాలి : వరంగల్ పోలీస్ కమిషనర్





**వరంగల్, మే 27, 2026, (న్యూస్9):**
అప్పగించిన పనులను అధికారులు సమర్థవంతంగా నిర్వర్తించాలని సీపీ స్పష్టం చేశారు. సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ విభాగాల్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇన్‌స్పెక్టర్లు దేవేందర్, హరికృష్ణ సీపీని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖ కీర్తిప్రతిష్టలు అధికారుల పనితీరుపైనే ఆధారపడి ఉంటాయన్నారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

# శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి: సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత






**వరంగల్, మే 27, 2026, (న్యూస్9):**
శాంతియుత వాతావరణంలో పండుగలను ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని సెంట్రల్ జోన్ డీసీపీ తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా బుధవారం వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో మతపెద్దలతో పీస్ కమిటీ మీటింగ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పండగలను ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని డీసీపీ ఆకాంక్షించారు. ప్రజలంతా పండుగలను మతసామరస్యంతో జరుపుకునే విధంగా ఆయా మతాల పెద్దలు ప్రజల్లో సమన్వయం ఏర్పడేలా చేయాలన్నారు. పండుగ ఏ మతానిది అయిన సామరస్యత చాలా మంచి సంబంధాలను పెంపొందిస్తుందన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో జరిగేలా మత పెద్దలు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని, ఎవరైనా గొడవలు సృష్టించేలా వ్యవహరిస్తే వెంటనే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో కాజీపేట, హన్మకొండ ఏసీపీలు ప్రశాంత్ రెడ్డి, నర్సింహారావు తో పాటు సెంట్రల్ జోన్ పరిధిలోని ఇన్స్పెక్టర్లు అన్ని మతాల పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తెలంగాణ వ్యాప్తంగా పలు చోట్ల వర్షం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం



**హైదరాబాద్ :** రాష్ట్రంలో పలు ప్రాంతాలలో అకాల వర్షం బీభత్సం సృష్టించింది. వేడిగా ఉన్న భూభాగం లోకి తేమగాలుల ప్రవేశంతోనే క్యుములోనింబస్ మేఘాల ఏర్పడి వర్షాలు కురుస్తున్నాయి. దాదాపు అన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసాయి. మంచిర్యాల జిల్లా మందమర్రిలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో కొనుగోలు కేంద్రాలలో పోసిన ధాన్యంపై కప్పిన కవర్లు ఎగిరిపోవడంతో పూర్తిగా తడిసిపోయింది. బెల్లంపల్లి మండలంలోని కన్నాలలో తాటి చెట్టుపై పిడుగు పడి మంటలు చెలరేగాయి. దీంతో చుట్టుపక్కన ఉన్న వారు భయభ్రాంతులకు గురయ్యారు. పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు : భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్, కామారెడ్డి, ఖమ్మం, మెదక్, నాగర్ కర్నూల్, నిజామాబాద్, సిద్దిపేట, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, మహబూ బ్నగర్, రంగారెడ్డి, వికారాబాద్?, వనపర్తి జనగాం, కరీంనగర్, మహబూబాబాద్ మేడ్చల్ మల్కాజిగిరి, నల్గొండ, రాజన్న సిరిసిల్ల, వరంగల్, హన్మకొండ, జోగులాంబ గద్వాల్, నారాయణపేట, సంగారెడ్డి జిల్లాలలో తదుపరి 2 నుంచి 3 గంటల్లో తేలికపాటి వానలు కురిసే అవకాశముందని హైదరాబాద్? వాతావరణ కేంద్రం పేర్కొంది. గంటకు 40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముందని తెలిపింది. వ్యవసాయ మార్కెట్ జలమయం : సిద్దిపేట జిల్లా దుబ్బాకలో వర్షానికి వ్యవసాయ మార్కెట్ జలమయమవ్వడంతో ధాన్యం మొత్తం తడిసి ముద్దయింది. ధాన్యం తడవకుండా కాపాడేందుకు టార్పాలిన్లు కప్పుతూ, వరద నీరు పోకుండా అడ్డుకట్టలు వేస్తూ రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. జయశంకర్ భూపాల జిల్లా రేగొండలో పిడుగు పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. జగిత్యాల జిల్లా మెట్?పల్లిలో వ్యవసాయ మార్కెట్?కు అమ్మకానికి తెచ్చిన ధాన్యం, మక్కలు వర్షానికి తడిసిపోయాయి. తాళ్ల ధర్మారంలో పిడిగుపడి తాటిచెట్లు కాలిపోయాయి. పలు చోట్ల విద్యుత్?కి అంతరాయం : ఉమ్మడి మెదక్ జిల్లాలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయింది. సంగారెడ్డిలో వర్షంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీంతో స్థానికుల ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొల్చారం, వెల్దుర్తి, మండలాల్లో భారీ వర్షం కురిసింది. కష్టపడి పండించిన ధాన్యం వర్షంలో తడవడంతో అన్నదాతల రోదనలు మిన్నంటాయి. తీవ్రంగా నష్టపోయిన రైతన్నలు : కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి, రామడుగు, గంగాధర మండలాల్లో వాన ధాటికి ధాన్యం తడిసింది. నెలరోజులుగా ధాన్యం విక్రయానికి ఎదురుచూస్తున్న రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈదురుగాలుల బీభత్సంతో పెంచాలపల్లిలో వాన కురిసింది. దీంతో చాలా చోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. వరంగల్ జిల్లాలోనూ అనేక చోట్ల ఉరుములతో కూడిన వాన కురిసింది. జిల్లా కేంద్రంలో మాత్రం మోస్తరు వర్షం కురిసింది. ప్రభుత్వమే తమను ఆదుకోవాలి : జగిత్యాల జిల్లా మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం, మక్కలు తడిసాయి. తడిసిన ధాన్యాన్ని ఆరబోసుకుంటూ అన్నదాతలు అవస్థలు పడ్డారు. వ్యవసాయ మార్కెట్లో కొనుగోలుకు సిద్ధంగా ఉన్న 4 వేల క్వింటాళ్ల మక్కలు, 6 వేల క్వింటాళ్ల ధాన్యం అకాల వర్షాల కారణంగా తడిసింది. దీంతో తడిసిన ధాన్యాన్ని, మక్కలను ఎలాంటి కోత లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని రైతులు వేడుకున్నారు. భారీ వర్షానికి కొట్టుకుపోయిన ధాన్యం : ఇదే తరహాలో పెద్దపల్లి మార్కెట్ యార్డులో భారీ వర్షానికి ధాన్యం కొట్టుకుపోయింది. దీంతో పాటు తూకానికి సిద్ధంగా ఉన్న మక్కల బస్తాల్లోకి వర్షపునీరు చేరింది. తడిసిన మక్కలను మద్దతుధరకు కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్ చేశారు. రాజధానిలో ఇలా : హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వాన కురిసింది. కుత్బుల్లాపూర్, మియాపూర్, చందానగర్, లింగంపల్లి, గచ్చిబౌలి, మాదాపూర్, రాయ దుర్గం, కూకట్‌పల్లి, జేఎన్టీయూ, నిజాంపేట, బాచుపల్లి ప్రాంతాల్లో వర్షం కురిసింది. లంగర్‌హౌస్, గోల్కొండ, రాందేవ్ పరిసర ప్రాంతాలలో చిరుజల్లులు కురిసాయి. నీటిని మితంగా వినియోగించాలి : దీంతో నగరంలోని పలుచోట్ల నీటిసరఫరాలో అంతరాయం ఏర్పడింది. మంజీరా ఫేజ్-1, 2కు చెందిన పంపింగ్ స్టేషన్లలో అర్ధరాత్రి అంతరాయం ఏర్పడింది. విద్యుత్ సరఫరా అంతరాయంతో పంపింగ్ పూర్తిగా నిలిచింది. ఈదురుగాలులు కారణంగా అనేక చోట్ల చెట్లు కూలడంతో పలుచోట్ల లైన్ల ట్రిప్ అయ్యాయి. దీంతో విద్యుత్ శాఖ సిబ్బంది వెంటనే మరమ్మతు చర్యలు చేపట్టారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరించాక పంపులు తిరిగి ప్రారంభం కానున్నాయి. విద్యుత్ సమన్వయంతో వేగంగా మరమ్మతు చేయాలని జలమండలి ఎండీ ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా విద్యుత్, నీటిసరఫరా పునరుద్ధరించాలని సూచించారు. ప్రజలు నీటిని మితంగా వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పొలాల్లో శాటిలైట్ నిఘా.. పంట వ్యర్థాలు తగులబెడితే జైలు శిక్ష, భారీ జరిమానా



**హైదరాబాద్ :** ఇంతకాలం ఉత్తర భారతదేశానిని, ముఖ్యంగా పంజాబ్ రాష్ట్రానికి పరిమితమనుకున్న పంట వ్యర్థాల దహనం ముప్పు ఇప్పుడు తెలంగాణను కూడా చుట్టుముడుతోంది. వరి, మక్కజొన్న సాగు తర్వాత మిగిలిపోయే వ్యర్థాలకు రైతులు నిప్పు పెడుతుండటం రాష్ట్రంలో ఇప్పుడిప్పుడే కొత్త పర్యావరణ, ప్రాణ నష్టాల సవాలుగా మారుతోంది. ఇటీవలి కాలంలో పలు జిల్లాల్లో పంట వ్యర్థాలను తగులబెడుతూ పలువురు రైతులు ప్రాణాలు కోల్పోవడం, వందల క్వింటాళ్ల పంట నష్టం వాటిల్లడం పట్ల తెలంగాణ ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సమస్య తీవ్రరూపం దాల్చకముందే అడ్డుకట్ట వేసేందుకు సర్కార్ నడుం బిగించింది. గత కొద్ది నెలలుగా రాష్ట్రంలో ఈ తరహా ఘటనలు గణనీయంగా పెరిగాయి. సాధారణంగా పంజాబ్ వంటి రాష్ట్రాల్లో తదుపరి పంటకు సమయం తక్కువగా ఉండటం వల్ల రైతులు వ్యర్థాలను తగులబెడతారు. అయితే తెలంగాణలో పరిస్థితి వేరు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీల కొరత తీవ్రం కావడం, పశువుల సంఖ్య క్రమంగా తగ్గిపోవడమే ఇందుకు ప్రధాన కారణాలని అధికారులు విశ్లేషిస్తున్నారు. గతంలో ఎండు గడ్డిని పశువుల మేతగా ఉపయోగించేవారు, కానీ ఇప్పుడు పశువులు లేకపోవడంతో పొలాలను త్వరగా శుభ్రం చేసుకునేందుకు రైతులు సులభమైన మార్గంగా భావించి నిప్పు పెడుతున్నారు. ఇప్పటికే ఖమ్మం, హనుమకొండ, మహబూబాబాద్ జిల్లాల్లో ఈ సమస్య తీవ్రమైంది. ఖమ్మం జిల్లా పాథర్లపాడులో ఇలా పెట్టిన మంటలు పక్క పొలాలకు వ్యాపించి వందల క్వింటాళ్ల దిగుబడి బూడిదైంది. పంట వ్యర్థాల దహనం కేవలం పర్యావరణానికే కాదు, రైతుల ప్రాణాలకూ ముప్పుగా మారింది. మే 24న భూపాలపల్లి జిల్లాలో చంద్రమౌళి అనే రైతు వ్యర్థాలను తగులబెడుతూ మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యాడు. ఆ ఘోరాన్ని కళ్లారా చూసిన ఆయన భార్య భాగ్యమ్మ గుండె ఆగి అక్కడికక్కడే మృతి చెందింది. మే 13న నిర్మల్ జిల్లాలో మంద గంగన్న రైతు మక్కజొన్న వ్యర్థాలకు నిప్పు పెట్టగా.. ఆ మంటలు పక్కనే ఉన్న వరి పొలానికి వ్యాపించాయి.

# హైదరాబాద్ నగరంలోని పలు ఆర్టీవో కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు




**హైదరాబాద్:** నగరంలోని పలు ఆర్టీవో కార్యాలయాల్లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఆకస్మిక సోదాలు నిర్వహించారు. మేడ్చల్ ఆర్టీవో కార్యాలయం, నాగోల్ ఆర్టీవో కార్యాలయాలతో పాటు కొండాపూర్ ఆర్టీవో కార్యాలయంలో కూడా తనిఖీలు కొనసాగుతు న్నాయి. సుమారు 8 మంది అధికారులతో కూడిన బృందాలు ఏకకాలంలో కార్యాలయాల ను తనిఖీ చేస్తున్నాయి. ఆర్టీవో కార్యాలయాల్లో పనిచేస్తున్న కొంతమంది సిబ్బందిపై అవినీతి ఆరోపణలు రావడంతో ఏసీబీ ఈ దాడులు చేపట్టినట్లు సమాచారం. పెండింగ్ ఫైళ్లు, వాహనాల రిజిస్ట్రేషన్లు, డ్రైవింగ్ లైసెన్స్‌ల జారీ ప్రక్రియపై అధికారులు ఆరా తీస్తున్నారు. అలాగే ఆర్టీఏ ఏజెంట్లు, డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులను కూడా విచారిస్తున్నారు. ఏజెంట్ల ద్వారా డ్రైవింగ్ లైసెన్స్‌లు, ఇతర రిజిస్ట్రేషన్ పనులు అక్రమంగా జరుగుతున్నాయనే సమాచారంతో ఈ సోదాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.

# హైదరాబాద్ ఓఆర్ఆర్ చుట్టూ మెట్రో కారిడార్.. 391 కిలోమీటర్ల నెట్‌వర్క్, టీ సర్కార్ మాస్టర్ ప్లాన్



**హైదరాబాద్ :** మహానగర కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో ప్రజా రవాణా వ్యవస్థను సమూలంగా మార్చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త మెగా మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేసింది. నగరంలో నానాటికీ పెరిగిపోతున్న కాలుష్య నివారణే ధ్యేయంగా పర్యావరణహిత ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు, మెట్రో నెట్‌వర్క్‌ను ఊహించని రీతిలో విస్తరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. దేశ రాజధాని ఢిల్లీలో ప్రతి రోజూ దాదాపు 40 లక్షల మంది ప్రయాణికులు మెట్రో ద్వారా ప్రయాణిస్తున్న తరహాలోనే.. హైదరాబాద్ క్యూర్ పరిధిలోని అన్ని వైపులా అద్భుతమైన మెట్రో కనెక్టివిటీని ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ మేరకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ, హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు ఉన్నతాధికారులు ఉమ్మడిగా కసరత్తు చేస్తూ చారిత్రాత్మక ప్రతిపాదనలను రూపొందించారు. ఇందులో భాగంగా.. హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపించింది. మొత్తం 122.6 కిలోమీటర్ల మేర సాగే ఈ రెండో దశ విస్తరణను రూ.38,595 కోట్ల భారీ అంచనా వ్యయంతో చేపట్టనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 నిధుల భాగస్వామ్యంతో జాయింట్ వెంచర్ పద్ధతిలో ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించనున్నారు. రెండో దశలో ప్రధానంగా నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు, రాయదుర్గం నుంచి కోకాపేట నియోపొలిస్ వరకు 11.6 కి.మీ., ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కి.మీ., మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు 13.4 కి.మీ., ఎల్‌బీ నగర్ నుంచి హయత్‌నగర్ వరకు 7.1 కి.మీ., జేబీఎస్ నుంచి మేడ్చల్ వరకు 24.5 కి.మీ., జేబీఎస్ నుంచి శామీర్‌పేట్ వరకు 22 కి.మీ. మెట్రో లైన్లను విస్తరించనున్నారు. మరోవైపు.. శంషాబా ద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ప్రతిష్టాత్మక 'భారత్ ఫ్యూచర్ సిటీ' వరకు 39.6 కిలోమీటర్ల మేర సాగే సరికొత్త మార్గాన్ని రూ.7,168 కోట్ల అంచనా వ్యయంతో రెండో దశ కింద ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే.. ఈ మార్గాన్ని మూడో ప్రాజెక్టుగా పరిగణించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. కేంద్రం నుంచి రెండో దశకు ఆమోదం లభించిన వెంటనే పనులు ప్రారంభించడంతో పాటు, మూడో దశ ప్రాజెక్టులకు సంబంధించిన పూర్తి స్థాయి డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులు నిశ్చయించారు. ఈ మూడో దశలోనే అత్యంత కీలకమైన ఔటర్ రింగ్ రోడ్డు మెట్రో రైలు విస్తరణ ప్రాజెక్టును కూడా చేర్చారు. ప్రస్తుతం హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు మొత్తం 158 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. రెండో దశలో ప్రతిపాదించిన మెట్రో లైన్లు అన్నీ కూడా దాదాపుగా ఓఆర్ఆర్ సరిహద్దులకు సమీపంలోనే ముగుస్తాయి. ఢిల్లీ మెట్రో లూప్ తరహాలో ఈ ప్రాంతాలన్నింటినీ అనుసంధానిస్తూ ఓఆర్ఆర్ చుట్టూ 160 కిలోమీటర్ల మేర ప్రత్యేక మెట్రో కారిడార్‌ను నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం ఇబ్రహీంపట్నం, పటాన్‌చెరు, చౌటుప్పల్, మేడ్చల్, శామీర్‌పేట్, శంషాబాద్, తుక్కుగూడ, ఘట్‌కేసర్ వంటి శివారు ప్రాంతాల నుండి ఉపాధి, ఉద్యోగాల నిమిత్తం ప్రతిరోజూ లక్షలాది మంది నగరంలోకి వస్తున్నారు. దీనివల్ల పగటిపూట విపరీతంగా వాహనాల రద్దీ పెరిగి తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు, ప్రయాణ సమయం వృధా అవ్వడంతో పాటు ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. ఈ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారంగా మెట్రో కనెక్టివిటీ ఒక్కటే మార్గమని ప్రభుత్వం భావిస్తోంది. అన్ని కారిడార్లు కలిపి హైదరాబాద్ మహానగరంలో మొత్తం 391 కిలోమీటర్ల మేర మెట్రో నెట్‌వర్క్ విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

# భూ భారతిలో ఎలాంటి మార్పులు చేయలేదు




**రంగారెడ్డి జిల్లా :** శంషాబాద్ మండలంలోని పెద్దషాపూర్ గ్రామ పరిధిలోని 94.28 ఎకరాల భూములకు సంబంధించి భూ భారతి పోర్టల్లో ఎలాంటి మార్పులు చేర్పులు చేయలేదని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ భూముల వివాదంపై బీఆర్?ఎస్? పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు పలు ఆరోపణలు చేయగా ఈ వివాదానికి సంబంధించి ఇప్పటి వంకు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని, హైకోర్టు స్టేటస్ కో ఉత్తర్వులు పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ వివరించారు. న్యాయ సలహా తీసుకొనే ముందుకు వెళ్తామని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వివాదానికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్దషాపూర్ గ్రామ పరిధిలో కొత్తగా సర్వే నంబర్లు 172 నుంచి 183లలో 170 ఎకరాల మేర భూములు ఉండగా అవి పట్టా భూములుగా రికార్డుల్లో ఉన్నాయి. రాజేంద్రనగర్ డివిజన్‌కు చెందిన ల్యాండ్ రిఫార్మ్స్ ట్రైబ్యునల్ (రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో)) కొన్ని సర్వే నంబర్లలోని వాటిని సీలింగ్ మిగులు భూములుగా తేల్చారు. సర్వే నంబర్లు 174 (7.73 ఎకరాలు), 175 (11.54), 176 (9.91), 177 (4.63), 178 (10.70), 182 (10.68), 183 (10.33), 154 (9.45) లలోని 74.97 ఎకరాలను స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ భూములు ప్రస్తుతం నిషేధిత జాబితా అంటే (22 ఎ)లో నమోదు అయ్యాయి. సర్వే నంబర్లు 172 నుంచి 177, 179, 180, 182లలో ఉన్న 94.28 ఎకరాలపై పట్టాదారు పాసుపు స్తకాలు జారీ చేయకపోవడం చట్ట విరుద్ధమం టూ నవాబ్ మొహమ్మద్ యూసుఫుద్దీన్ ఖాన్, నవాబ్ వజీయుద్దీన్ ఖాన్ (లేట్) కుమారు డితోపాటు మరో నలుగురు తెలంగాణ హైకోర్టు లో రిట్ పిటిషన్ వేశారు. ఈ రిట్ పిటిషన్‌పై 2025, జనవరి 21న న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. 2017, మార్చి 13న సంబంధిత తహసీల్దార్ సమర్పించిన నివేదిక అమలు విషయంపై పిటిషనర్ల ఇచ్చిన వినతి పత్రంపై తగిన నిర్ణయం తీసుకోవాలని సూచనలు చేసింది. హైకోర్టు ఆదేశాల ప్రకారం 2025, మే 2న రిట్ దాఖలు చేసిన పిటిషనర్లకు వారు చెబుతున్న హక్కులను సమర్థించే ఆధారాలు సమర్పించాలని తహసీల్దార్?కు మెమో జారీ చేశారు. ఐదో తేదీన వారు సంబంధిత డాక్యుమెంట్లను సమర్పించారు. మే 27న తహసీల్దార్ అన్ని పక్షాలకు నోటీసులు అందించారు. ఆధారాలను సమర్పించాలని కోరగా పలువురి నుంచి వినతులు, అభ్యంత రాలు వచ్చాయి. 2025, ఏప్రిల్ 6న రిట్ పిటిష న్‌కు సంబంధించి న్యాయస్థానంలో ధిక్కరణ కేసు దాఖలైంది. శంషాబాద్ తహసీల్దార్ నవాబ్ మొహమ్మద్ యూసుఫుద్దీన్ ఖాన్ తదితరులను 2026, ఫిబ్రవరి 28న 94.28 ఎకరాలకు యజమానులుగా పేర్కొన్నారు. అనంతరం ఓంకార్ కారియర్స్ అండ్ మూవర్స్ ప్రైవేటు లిమిటెడ్, ఇతరులు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయడంతో 2026, ఏప్రిల్, 16న హైకోర్టు ఆ భూములపై స్టేటస్ కో ఉత్తర్వులను జారీ చేసింది. ప్రస్తుతం కోర్టు ధిక్కరణ కేసు జూన్ 12న విచారణకు రానుంది.

2026, ఫిబ్రవరి 28న ఎమ్మార్వో జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం భూ భూరతి పోర్టల్లో మార్పులేవీ జరగలేదని, న్యాయ కోవిదుల సలహా తీసుకొని హైకోర్టుకు వేసవి సెలవులు పూర్తయిన వెంటనే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ నారాయణ రెడ్డి వివరించారు.

# డిజిటల్ చెల్లింపులతో జర భద్రం



**హైదరాబాద్:** బక్రీద్ పండుగ నేపథ్యంలో.. డిజిటల్ చెల్లింపుల (జీ పే, ఫోన్ పే, వంటివి) విషయంలో వ్యాపారులు జాగ్రత్తగా ఉండాలని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. ఇటీవల కాంచన్‌బాగ్, రాజేంద్రనగర్ పీఎస్?ల పరిధుల్లో రెండు డిజిటల్ మోసాలు వెలుగులోకి వచ్చాయని సీపీ తెలిపారు. కాంచన్‌బాగ్‌లో ఆరుగురు వ్యక్తులు ఒక వ్యాపారితో బేరమాడి, రూ.5వేలు చెల్లించినట్లుగా చూపించే నకిలీ యాప్ స్క్రీన్‌ను చూపించి రూ.68వేల విలువైన పశువులతో ఉడాయించారని తెలిపారు. అదేవిధంగా, రాజేంద్రనగర్‌లో నలుగురు వ్యక్తులు రూ.48వేల విలువైన మేకలను కొనుగోలు చేసి, నకిలీ పేమెంట్ యాప్‌తో బురిడీ కొట్టించారన్నారు. ఖాతాలో డబ్బు జమ కాలేదని గుర్తించిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో, మేకలు, గొర్రెల అమ్మకందారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశువులను అప్పగించే ముందు, మీ బ్యాంకింగ్ ఖాతాలో బ్యాలెన్స్ నిర్ధారించుకోవాలన్నారు. ఎవరైనా మోసం చేయడానికి ప్రయత్నిస్తే డయల్ 100కు కాల్ చేసి పోలీసు అధికారులకు అందించాలని సూచించారు.

# తెలంగాణలో భారీగా ఎమ్మార్వోలు బదిలీ




**హైదరాబాద్, మే 27:** రాష్ట్రంలో భారీగా తహసీల్దార్లు (ఎమ్మార్వోలు) బదిలీ అయ్యారు. 12 మంది తహసీల్దార్లను బదిలీ చేస్తూ రెవెన్యూ శాఖ కార్యదర్శి డీఎస్ లోకేష్ కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా అవసరాల దృష్ట్యా ఈ బదిలీలు జరిగాయని జారీ చేసిన ఉత్తర్వుల్లో ఆయన స్పష్టం చేశారు. నిర్మల్‌కి చెందిన ఏ. మోతీరాంను మంచిర్యాల డీఆర్వోగా పోస్టింగ్ ఇచ్చారు. కరీంనగర్‌కి చెందిన బి. రాజేశ్వరికి పెద్దపల్లి డీఆర్వో బాధ్యతలు అప్పగించారు. పెద్దపల్లికి చెందిన కె.వై.ప్రసాద్‌ను జగిత్యాల డీఆర్వోగా నియమించారు. వనపర్తికి చెందిన ఆర్. పాండును నాగర్‌కర్నూల్ డీఆర్వోగా బదిలీ చేశారు. ఖమ్మంకి చెందిన వి. రవి కుమార్‌ను ములుగు డీఆర్వోగా పోస్టింగ్ ఇచ్చారు. మేడ్చల్-మల్కాజిగిరి జె.స్వామికి కరీంనగర్ డీఆర్వోగా బాధ్యతలు అప్పగించారు. నాగర్‌కర్నూల్‌కి చెందిన ఎ. పాండుకు కామారెడ్డి డీఆర్వోగా పోస్టింగ్ ఇచ్చారు. జనగాంకి చెందిన సీహెచ్ శ్రీకాంత్‌కు మహబూబ్‌నగర్ స్పెషల్ కలెక్టర్ పీఏగా నియామించారు. సూర్యాపేటకి చెందిన ఎం. సుదర్శన్ రెడ్డికి సిద్ధిపేట ఎస్‌డీసీ(ఎల్‌ఏ)గా బాధ్యతలు అప్పగించారు. ఖమ్మం ఎం. రామదేవికి నల్గొండ ఎస్‌డీసీ(ఎల్‌ఏ) పోస్టింగ్పెద్దపల్లి జి. కుమారస్వామికి సిరిసిల్ల ఎస్‌డీసీ(ఎల్‌ఏ) బాధ్యతలుకరీంనగర్ ఎన్. వెంకట్ రెడ్డికి కరీంనగర్ ఎస్‌డీసీ(ఎల్‌ఏ)గా నియామకం

# విద్యార్థులు, తల్లిదండ్రులకు భారీ ఊరట.. పుస్తకాల ధరలు భారీగా తగ్గింపు




**హైదరాబాద్:** త్వరలోనే 2026-27 విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో తల్లిదండ్రులు, విద్యార్థులకు భారీ ఊరటను ఇచ్చే వార్త వచ్చింది. విద్యార్థుల పుస్తకాల ధరలు భారీగా తగ్గడం విశేషం. ఒకటవ తరగతి నుంచి 10వ తరగతి పాఠ్య పుస్తకాల ధరలు తగ్గడంతో.. ఆర్థికంగా కాస్త రిలీఫ్ లభించింది. గరిష్ఠంగా 20 శాతం వరకు ధరలు తగ్గడంతో విద్యార్థులు ఆనందంగా ఫీల్ అవుతున్నారు. ఒకవైపు యుద్ధం కారణంగా అన్ని రకాల వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న వేళ.. పుస్తకాల ధరలు తగ్గడం గమనార్హం. అయితే ప్రభుత్వ పాఠ్యపుస్తకాల విభాగం కొన్ని రోజుల క్రితం పుస్తకాల ప్రింటింగ్ కోసం.. టెండర్లను పిలిచింది. ఈ టెండర్లలో 3 ప్రింటింగ్ సంస్థలు గతం కంటే 20 శాతం తక్కువగా కోట్ చేయడంతో పుస్తకాల ధరలు దిగి వచ్చాయి. గతంలో ఒక్కో పేజీ ప్రింటింగ్ ధర 54 పైసలు ఉండగా.. అది ప్రస్తుతం 44.50 పైసలకు దిగి వచ్చింది. ఉదాహరణకు 1వ తరగతిలోని 3 పుస్తకాలు కలిపి గతేడాది రూ.247లు కాగా.. ఈసారి రూ.209కి తగ్గాయి. ఇఖ 10వ తరగతిలోని మొత్తం 8 పుస్తకాల ధర గత విద్యా సంవత్సరంలో రూ.1,078 ఉండగా ఈసారి రూ.900కి తగ్గింది. అంటే.. ఒక్క టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఈ ఏడాది రూ.178 ఆదా అయ్యాయి. జూన్ 5వ తేదీ నుంచి కొత్త పుస్తకాలు మార్కెట్లో అందుబాటులోకి రానున్నాయి. మరోవైపు.. పుస్తకాల ధరలు తగ్గినంత మాత్రాన.. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రింటింగ్‌లో, బైండింగ్‌లో ఎలాంటి రాజీ లేకుండా.. మెరుగైన క్వాలిటీతో లామినేటెడ్ పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులోకి రానున్నాయి. ఇక.. వరుసగా 4వ ఏడాది కూడా పాఠ్యపుస్తకాల ధరలు తగ్గడంతో.. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక భారం తప్పింది. 2023-24 అకడమిక్ ఇయర్‌లో 10వ తరగతి విద్యార్థుల పుస్తకాల కోసం రూ.1,482 ఖర్చు కాగా.. ఇప్పుడు.. ముడి సరుకుల ధరలు 20 శాతం ఆర్క్‌బర్డ్ సంస్థ పేజీకి 54 పైసలు కోట్ చేయగా.. ఈ ఏడాది నవతెలంగాణ ప్రింటర్స్, డీకే పబ్లికేషన్స్, సూపర్ ప్రింటర్స్ సంస్థలు కేవలం 44.50 పైసలకే పుస్తకాలను ప్రింట్ చేస్తామని ప్రకటించి.. ఎల్-1గా నిలిచాయి.

# స్థానిక సంస్థల ఎన్నికలపై వైఎస్ జగన్ ఫోకస్.

**అమరావతి, మే 27 :** స్థానిక సంస్థల ఎన్నికలకు ఏపీలో రాజకీయ పార్టీలు సమాయత్తమవుతున్నాయి. త్వరలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతూ ఉండటంతో.. విపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కూడా ఎన్నికలకు శ్రేణులను సిద్ధం చేస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో చంద్రబాబు కుట్రలను ఎదుర్కొని.. ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరేయాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ నేతలకు స్పష్టం చేశారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ముఖ్య నేతలు, సమన్వయకర్తలు, ఇంఛార్జిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఎలా నడుచుకోవాలనే దానిపై నేతలకు జగన్ పలు సూచనలు చేశారు. ఈ క్రమంలోనే పరోక్షంగా వార్నింగ్ కూడా ఇచ్చారు వైసీపీ అధినేత. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిచోటా పోటీ చేయాలని.. పోటీ చేసే అభ్యర్థికి ఇంఛార్జిలు సహకారం అందించాలని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎక్కడైనా ఏకగ్రీవం జరిగితే అది.. ఆ నియోజకవర్గ ఇంఛార్జి వైఫల్యంగా భావిస్తానంటూ జగన్ హెచ్చరించారు."ఎన్ని కుట్రలు చేసినా.. ఎన్ని ఇబ్బందులు పెట్టినా కూడా స్థానిక సంస్థల



ఎన్నికల్లో ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరేయాలి. ఇది ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోండి. ఎక్కడైనా ఏకగ్రీవం జరిగిందంటే మాత్రం నేను చాలా సీరియస్‌గా తీసుకుంటా. ఇది మళ్లీ మళ్లీ చెప్తున్నా. అలా జరిగితే అది నియోజకవర్గ ఇంఛార్జి ఫెయిల్యూర్‌గానే భావిస్తా. ఇది మీరు గుర్తుపెట్టుకోండి. ఎస్సీలు మనకు అండగా నిలిచే గ్రామాలు ఉన్నాయి. అలాంటి చోట్ల ఆ గ్రామంలోని ఎస్సీల నుంచి క్యాండిడేట్ రావాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలి. నాకు వైసీపీ తోడుగా ఉంది, ఇంఛార్జి అండగా ఉన్నారనే ధైర్యం కల్పిస్తే.. అసెంబ్లీ ఎన్నికల్లో వారు మీకు తోడుగా నిలుస్తారు." అని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

# మెగా డీఎస్సీపై దుష్ప్రచారం - క్రిమినల్ కేసులు తప్పవన్న విద్యాశాఖ

**అమరావతి, మే 27 :** మెగా డీఎస్సీ-2025పై ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని పాఠశాల విద్యాశాఖ తీవ్ర హెచ్చరిక జారీ చేసింది. తప్పుడు ప్రచారం చేసిన మీడియా సంస్థలు, సోషల్ మీడియా వేదికలకు ఇప్పటికే పరువు నష్టం నోటీసులు జారీ చేస్తున్నట్లు స్పష్టం చేసింది. రికార్డు సమయంలో 15,941 పోస్టుల భర్తీ: మెగా డీఎస్సీ-2025 ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 15,941 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ రికార్డు సమయంలో, పూర్తి నిబద్ధతతో విజయవంతంగా పూర్తయిందని విద్యాశాఖ తెలిపింది. ఈ నియామకాలన్నింటినీ అత్యంత పారదర్శకంగా, అత్యాధునిక సాంకేతిక ఆధారిత విధానంలో, చట్టబద్ధమైన నిబంధనలకు లోబడి పూర్తి చేశామని పేర్కొంది. నోటిఫై చేసిన నిబంధనల ప్రకారమే: ఈ నియామక ప్రక్రియ అంతా ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు, నోటిఫై చేసిన నియామక నిబంధనలు, రిజర్వేషన్ విధానాలకు అనుగుణంగానే జరిగిందని వివరించింది. ప్రతి దశలోనూ పారదర్శకత చర్యలు, డిజిటల్ భద్రతా



వ్యవస్థలు, ఫిర్యాదుల పరిష్కార విధానాలు, జిల్లా స్థాయి ధృవీకరణ వ్యవస్థలను పటిష్టంగా అమలు చేశామని తెలిపింది. అర్థం చేసుకోకుండా ఆరోపణలు: కొన్ని వార్తాపత్రికలు, సోషల్ మీడియా వేదికలు, కొందరు వ్యక్తులు కావాలనే మెగా డీఎస్సీ-2025పై నిరాధారమైన, తప్పుదారి పట్టించే ప్రచారాన్ని సాగిస్తున్నారని విద్యాశాఖ ఖండించింది. ప్రభుత్వ నోటిఫైడ్ రిజర్వేషన్ విధానాలను, ముఖ్యంగా హారిజాంటల్ రిజర్వేషన్ అమలు తీరును కనీసం అర్థం చేసుకోకుండా ప్రశ్నాపత్రాల లీకేజీ జరిగిందని, మెరిట్ జాబితాలు ప్రచురించలేదని, అక్రమ ఎంపికలు జరిగాయంటూ ఎలాంటి ఆధారాలు లేకుండా అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండపడింది. పూర్తి మెరిట్ జాబితాలు ప్రచురించాం: మెగా డీఎస్సీకి సంబంధించిన పూర్తి మెరిట్ జాబితాలు, ఎంపిక జాబితాలు, ఇతర అన్ని వివరాలు నోటిఫై చేసిన విధానం ప్రకారమే పారదర్శకంగా ప్రచురించామని విద్యాశాఖ స్పష్టం చేసింది. మొత్తం ఎంపిక ప్రక్రియ అంతా కేవలం మెరిట్, రిజర్వేషన్ రోస్టర్, అనేక స్థాయుల ధృవీకరణ వ్యవస్థల ఆధారంగా, అత్యంత సురక్షితమైన డిజిటల్ విధానంలోనే నిర్వహించామని, ఇందులో ఎలాంటి [illegible]ంది. విద్యాశాఖ ప్రతిష్టకు భంగం: ఈ అబద్ధపు ప్రచారాలు అభ్యర్థుల్లో అనవసర ఆందోళనలు రేకెత్తించడమే కాకుండా, విద్యాశాఖ ప్రతిష్టకు, నియామక ప్రక్రియ విశ్వసనీయతకు భంగం కలిగిస్తున్నాయని పేర్కొంది. దీనిని తీవ్రంగా పరిగణించి ఇప్పటికే తగిన న్యాయపరమైన చర్యలను ప్రారంభించామని తెలిపింది. తప్పుడు ప్రచారం చేసిన మీడియా సంస్థలు, సోషల్ మీడియా వేదికలు, ఇతర బాధ్యులకు పరువు నష్టం నోటీసులు జారీ చేస్తున్నామని, సమాజంలో గందరగోళం సృష్టించినందుకు బాధ్యులపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తున్నామని వివరించింది. విద్యాశాఖ డిమాండ్: ప్రజలను, అభ్యర్థులను తప్పుదారి పట్టించేలా నిరాధార ఆరోపణలు చేసిన మీడియా సంస్థలు, సోషల్ మీడియా వేదికలు, వ్యక్తులు బహిరంగంగా ప్రజలకు, విద్యాశాఖకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. ప్రభుత్వం చేపట్టే అన్ని నియామక ప్రక్రియల్లో పారదర్శకత, నిష్పక్షపాతత్వం, ప్రతిభాధారిత ఎంపిక, బాధ్యతాయుత పరిపాలనకు పాఠశాల విద్యాశాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేసింది. అభ్యర్థులు ఇలాంటి తప్పుడు

# పుట్టపర్తి యుద్ధ విమానాల ప్రాజెక్టులో మూడు సంస్థల భాగస్వామ్యం - టాటా, ఎల్అండ్‌టీ, భారత్ ఫోర్జ్

**శ్రీ సత్యసాయి జిల్లా :** రాయలసీమ రత్నాల గని నుంచి ఒక రక్షణ కవచంగా రూపుదిద్దుకుంటోంది. భారతదేశ రక్షణ సామర్థ్యంలో ఒక సరికొత్త ఆయుధంగా అవతరించడానికి ఇది సిద్ధంగా ఉంది. శ్రీ సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తిలో రూ.15,803 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్న ఐదో తరం(ఫిఫ్త్ జనరేషన్) ఎడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల () తయారీ ప్రాజెక్టులో భాగస్వామిగా చేరడానికి టాటా, ఎల్‌ అండ్‌ టీ లేదా భారత్ ఫోర్జ్ అనే మూడు సంస్థలలో ఒకటి సిద్ధంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం తన తుది సమీక్ష అనంతరం ఎంపిక చేసే సంస్థ, ఈ ప్రాజెక్టులో సుమారు రూ.9,000 కోట్లు పెట్టుబడి పెట్టే అవకాశం ఉంది. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (అనుబంధ సంస్థ అయిన 'ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ' ()



ప్రస్తుతం ఈ ప్రాజెక్టు అభివృద్ధి బాధ్యతలను ముందుండి నడిపిస్తోంది. ఈ ప్రతిపాదనను ప్రవేశపెట్టిన సమయంలో, ప్రజా-ప్రైవేటు భాగస్వామ్య నమూనా ద్వారా ఈ ప్రాజెక్టును అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. తదనుగుణంగా ప్రైవేటు భాగస్వామిని ఎంపిక చేసే బాధ్యతను ఏడీఏకు అప్పగించారు. వివిధ సంస్థల నుంచి వచ్చిన ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత, పైన పేర్కొన్న మూడు సంస్థలతో కూడిన తుది జాబితాను రూపొందించింది. ప్రాజెక్టుకు భాగస్వామిగా వ్యవహరించడానికి ఈ సంస్థలలో ఒకదానిని కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేస్తుంది. ఈ విషయానికి సంబంధించి తుది నిర్ణయం సెప్టెంబర్ నాటికి వెలువడే అవకాశం ఉంది. తన వంతుగా, కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టులో రూ.6,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. విమాన పరీక్షా కేంద్రం విమానాల అనుసంధాన సదుపాయాలతో పాటు ఈ ప్రదేశంలో ఒక అత్యాధునిక విమాన పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ ఉద్దేశ్యం కోసం పుట్టపర్తిలో ఇప్పటికే ఉన్న విమానాశ్రయాన్ని వినియోగించుకునే అవకాశం ఉంది. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం 650 ఎకరాల భూమిని కేటాయించింది. ప్రాజెక్టు కింద తయారయ్యే మొట్టమొదటి యుద్ధ విమానం పుట్టపర్తి నుంచే ఆకాశంలోకి ఎగరనుంది. దీని మొదటి నమూనా ( 2029 నాటికి సిద్ధమయ్యేలా ప్రణాళిక రూపొందించారు. మొత్తం ఐదు నమూనాలను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ విమానం బరువు సుమారు 25 టన్నులు ఉంటుంది. 2035 నాటికి పూర్తి స్థాయి ఉత్పత్తిని సాధించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం.

# లోకేష్ నాయకత్వంలో టీడీపీ మరింత బలంగా ముందుకెళ్తుంది

**విశాఖపట్నం, మే27:** దేశంలో గత ఏడాది వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే వచ్చాయని విశాఖపట్నం లోక్‌సభ సభ్యుడు ఎం. భరత్ వెల్లడించారు. స్పీడ్ ఆఫ్ డ్యూయింగ్ బిజినెస్ నినాదంతో సక్సెస్ అయ్యామన్నారు. బుధవారం విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గంలోని 42, 43వ వార్డుల క్లస్టర్‌లో ఏర్పాటు చేసిన మహానాడు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ.. 20, 25 ఏళ్ల లోపు యువతకు పబ్లిక్ పాలసీ, రాజకీయాల్లో పెద్దపీట వేస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో మహిళా బిల్లు చట్టం అమలులోకి రావడం ఖాయమన్నారు. పార్టీలోకి పెద్ద ఎత్తున మహిళా శ్రేణులను తెలుగుదేశం పార్టీ ఆహ్వానిస్తోందని తెలిపారు. టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నారా లోకేష్ బాధ్యతలు స్వీకరించటం శుభసూచకమని ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు. నారా లోకేష్ నాయకత్వంలో టీడీపీ మరింత బలంగా



ముందుకు వెళ్లనుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 82 క్లస్టర్లు ఏర్పాటు చేశారు. ప్రతి క్లస్టర్‌లో మహానాడు ప్రత్యక్ష ప్రసారం వీక్షించేలా టీడీపీ నాయకులు, కార్యకర్తలు కోసం ప్రత్యేకంగా భారీ స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా1,850 క్లస్టర్లలో మహానాడు సమావేశాల నిర్వహిస్తున్నారు. విశాఖపట్నంలోని 81 క్లస్టర్లలో వర్చువల్‌గా నిర్వహించిన మహానాడులో టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# విజయవాడ టెర్రర్ లింక్స్ కేసులో కీలక మలుపు

**విజయవాడ, మే 27 :**

విజయవాడలో వెలుగుచూసిన ఈ టెర్రర్ లింక్స్ వ్యవహారం తీవ్ర కలకలం రేపింది. ఇప్పటివరకు ఈ కేసులో విజయవాడకు చెందిన ముగ్గురితో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన మరో 12 మందిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. జాతీయ భద్రతకు సంబంధించిన అత్యంత కీలక అంశంగా భావించిన అధికారులు ఈ కేసును ఎన్ఐఏకు అప్పగించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు ఇప్పటికే ఎన్ఐఏ అధికారులకు లేఖ రాశారు. అయితే, విశాఖపట్నంలోని ఎన్ఐఏ అధికారులు ఈ టెర్రర్ లింక్స్ కేసుపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. మరో రెండు రోజుల్లో ఈ కేసును టేకోవర్ చేసి



సంబంధిత కోర్టులో అఫిడవిట్ దాఖలు చేయనున్నారు. ఆ తర్వాత పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టనున్నారు. ఈ కేసులో అరెస్టయిన వ్యక్తుల కాల్ డేటా, ఆన్‌లైన్ కమ్యూనికేషన్, ఆర్థిక లావాదేవీలు, ఇతర రాష్ట్రాలతో ఉన్న సంబంధాలపై ఎన్ఐఏ అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఎవరితోనైనా సంబంధాలున్నాయా అనే కోణంలో కూడా అధికారులు దర్యాప్తు చేపట్టనున్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థ విచారణతో మరిన్ని సంచలన విషయాలు బయటపడే అవకాశాలు ఉన్నాయి.

# స్టాన్‌ఫర్డ్‌లో చదివింది నేను.. పేపర్ లీక్ చరిత్ర జగన్‌ది

**అమరావతి, మే 27 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై (తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత తల్లిని, చెల్లిని మెడపెట్టి గెంటేశారని ధ్వజమెత్తారు. జగన్ బాబాయి, మాజీ మంత్రి వివేకానందరెడ్డిని గొడ్డలితోనే కదా చంపారు... అందుకే వైసీపీని గొడ్డలి పార్టీ అని పిలుస్తున్నామని విమర్శించారు. గత మహానాడులో 6 శాసనాలు ప్రవేశపెట్టామని.... వీటిని మనం ఎప్పుడు గుర్తుపెట్టుకోవాలని సూచించారు. (బుధవారం) మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో మహానాడు వేడుకల్లో లోకేశ్ పాల్గొని ప్రసంగించారు. డీఎస్సీపై చేసే కుట్రలను తిప్పి కొట్టాలి. గొడ్డలి పార్టీ చేసే కుట్రలను ఎప్పుడు గమనిస్తూ ఉండాలని.. జగన్ అండ్ కో డీఎస్సీపై చేసే కుట్రలను తిప్పి కొట్టాలని మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. డీఎస్సీని అడ్డుకోవాలని వైసీపీ నేతలు చూశారని ధ్వజమెత్తారు. 'నీది పదోతరగతి పేపర్ లీక్



చేసిన చరిత్ర.. నాది స్టాన్‌ఫర్డ్‌లో చదివిన చరిత్ర. బోత్ ఆర్ నాట్ సేమ్ బ్రదర్ సైకో. టీచర్లను మేము సింగపూర్ పంపిస్తే.. నువ్వు మద్యం షాపుల ముందు కాపలా పెట్టావ్' అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిని పొలిట్ బ్యూరోలోకి తీసుకువచ్చాం. నిజం గడపదాటే లోపల అబద్ధం ప్రపంచాన్ని చుట్టేస్తోందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. టీడీపీలో సంస్కరణలు తీసుకురావడానికి ఎంతో పోరాడామని తెలిపారు. జిల్లాస్థాయి నుంచి పార్లమెంటరీ స్థాయికి పార్టీ ఎదుగుదలకు ఎంతో పోరాటం చేశామని చెప్పుకొచ్చారు. ఒక మండల పార్టీ అధ్యక్షురాలు శ్రీదేవిని, ధనుంజయ్‌లను పొలిట్‌బ్యూరోలోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. శాంతిభద్రతలకు ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల ఆందోళనలకు అనుమతి ఇస్తున్నామని తెలిపారు. ఎక్కడా కూడా గేట్లకు తాళ్లతో కట్టలేదని చెప్పారు. చిన్నచిన్న సమస్యలు ఉండొచ్చని.. వాటిని నాలుగు గోడల మధ్య కుర్చోని పరిష్కరించుకోవాలని అన్నారు. 151 స్థానాల నుంచి 11కు వైసీపీ ఎలా వచ్చిందో మనం చూశామని అన్నారు. మనం ప్రజల దగ్గరకు వెళ్లాలని.. వారి కష్టాలు వినాలి అని మంత్రి నారా లోకేశ్ సూచించారు. ప్రభుత్వం కొనసాగింపు చాలా అవసరం.. ప్రభుత్వం కొనసాగింపు చాలా అవసరమని... అందరూ ఈ విషయాన్ని ఆలోచించాలని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. 1983లో టీడీపీని ఎన్టీఆర్ అధికారంలోకి తీసుకువచ్చారని చెప్పారు. 1982లో ఏపీ, బిహార్ తలసరి ఆదాయం ఒకేలా ఉండేదని.... టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మార్పు తెచ్చిందని ప్రస్తావించారు. తెలుగుదేశం వరుసగా అధికారంలోకి వచ్చి ఉంటే రాష్ట్రం ఎంత అభివృద్ధి చెందేదని చెప్పుకొచ్చారు. ఏపీలో నమో అంటే నాయుడు... మోదీ జోడీ అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు జైళ్లలో ఉన్నప్పుడు తనకు అండగా పవన్ కల్యాణ్ నిలిచారని ప్రస్తావించారు. చంద్రబాబు జైలుకు వెళుతున్నప్పుడు మొదటిసారిగా పవన్ ఫోన్ చేశారని గుర్తుచేశారు. డబుల్ ఇంజన్ బులెట్ ట్రైన్ ఉండటంతోనే విశాఖ ఉక్కు, జోన్ సాధించామని తెలిపారు. కర్నూలుకు హైకోర్టు బెంచి తెస్తామని, రాయలసీమకు ఫైటర్ జెట్ ని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# మహానాడు-2026కు శ్రీకారం టీడీపీ జెండా ఆవిష్కరించిన చంద్రబాబు

**అమరావతి, మే 27 :** తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడు-2026 వేడుకలు అమరావతిలో ఘనంగా ప్రారంభమయ్యాయి. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ( పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పార్టీ కేంద్ర కార్యాలయానికి చేరుకుని మహానాడు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. టీడీపీ జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. వర్చువల్ విధానంలో మహానాడు..అనంతరం టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ సీఎం నందమూరి తారక రామారావుకు నివాళులు అర్పించారు. ఈసారి మహానాడును పూర్తిగా సాంకేతికత ఆధారంగా వర్చువల్ విధానంలో నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1875 క్లస్టర్లలో 1851 క్లస్టర్లను పార్టీ కేంద్ర కార్యాలయంతో అనుసంధానం చేశారు. ప్రతి



నియోజకవర్గం నుంచి ఒక క్లస్టర్‌ను ఎకో-షో కమ్యూనికేషన్ సిస్టమ్ ద్వారా నేరుగా అనుసంధానిస్తూ నాయకులు, కార్యకర్తలతో మమేకం కానున్నారు. కార్యక్రమాన్ని వీక్షించేందుకు ప్రతి క్లస్టర్‌లో భారీ ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. మహిళల భాగస్వామ్యంపై చర్చలు..ఈ ఏడాది మహానాడు ప్రత్యేకంగా 'స్త్రీ శక్తి' థీమ్‌తో నిర్వహిస్తున్నారు. మహిళా సాధికారత, పార్టీ నిర్మాణంలో మహిళల పాత్ర, సామాజిక సేవలో మహిళల భాగస్వామ్యంపై ప్రధానంగా చర్చలు జరగనున్నాయి. అదేవిధంగా 'కార్యకర్తే అధినేత, యువగళం, పేదల సేవలో టీడీపీ' వంటి అంశాలపై కూడా కీలక చర్చలు జరుగనున్నాయి. మహానాడులో మొత్తం 10 కీలక తీర్మానాలపై చర్చించి ఆమోదం తెలపనున్నారు. పార్టీ కేంద్ర కార్యాలయానికి పొలిట్‌బ్యూరో సభ్యులు, జాతీయ, రాష్ట్ర కార్యవర్గ ప్రతినిధులు, పలువురు సీనియర్ నేతలు హాజరయ్యారు. ఇప్పటికే మహానాడు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన పార్టీ శ్రేణులు, పసుపు జెండాలతో కేంద్ర కార్యాలయాన్ని అలంకరించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ మహాసభలను పార్టీ శ్రేణులు 'పసుపు పండుగ'గా అభివర్ణిస్తున్నాయి. రాబోయే రాజకీయ వ్యూహాలపై దిశానిర్దేశం. ఉదయం 10:40 గంటలకు చంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ ప్రారంభ ఉపన్యాసం ఇవ్వనున్నారు. అనంతరం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ ప్రసంగించనున్నారు. రాబోయే రాజకీయ వ్యూహాలు, ప్రభుత్వ పనితీరు, పార్టీ బలోపేతం, యువత, మహిళల పాత్రపై కీలక సందేశాలు ఇచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మహానాడు-2026 ద్వారా పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై స్పష్టమైన దిశానిర్దేశం ఇవ్వడంతో పాటు, గ్రామస్థాయి కార్యకర్తలతో ప్రత్యక్ష అనుసంధానం పెంచడంపై టీడీపీ హై కమాండ్ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.

# దేశంలోనే తొలిసారిగా - విజయవాడలో "సూపర్ ప్రెజర్ బెలూన్" ప్రయోగం విజయవంతం



**అమరావతి, మే 27 :** రెడ్ బెలూన్ ఏరోస్పేస్ అనే స్టార్టప్ సంస్థ రూపొందించిన 'సూపర్ ప్రెజర్ బెలూన్'ను విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ మైదానంలో విజయవంతంగా ప్రయోగించారు. దేశంలోనే తొలిసారిగా దీన్ని గాల్లోకి ఎగురవేసి పరీక్షించారు. దీనిని పాలిమర్ నానోకాంపోజిట్‌తో తయారుచేసి హైడ్రోజన్‌తో నింపారు. నావిగేషన్ కోసం గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ మాడ్యూల్‌ను అమర్చారు. 50 కిలోల వరకు పేలోడ్‌ను మోయగల సామర్థ్యం ఉన్న ఈ బెలూన్‌లో ఇతర సెన్సార్లతో పాటు ఆరు పేలోడ్‌లు ఉన్నాయి. ఏమిటీ సూపర్ ప్రెజర్ బెలూన్ : సూపర్ ప్రెజర్ బెలూన్ అనేది అధిక ఎత్తులో (స్ట్రాటోస్ఫియర్) టెలీకమ్యూనికేషన్లు, శాస్త్రీయ పరిశోధనల కోసం ఉపయోగించే ఒక ప్రత్యేకమైన బెలూన్. బయటి వాతావరణంతో సంబంధం లేకుండా లోపల ఉండే హైడ్రోజన్ ద్వారా ఇవి చాలా రోజుల పాటు గాల్లో తేలుతూ ఉంటాయి. గ్రామీణ ప్రాంతాలకు కమ్యూనికేషన్, ఇంటర్‌నెట్ సేవలను అందించడానికి, అంతరిక్ష పరిశోధనలకు ఇవి ఎంతోగానో ఉపయోగపడతాయి. వందల కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న పారిశ్రామిక కారిడార్ల పర్యవేక్షణకు కూడా వీటిని వినియోగిస్తారు. రెడ్ బెలూన్ ఏరోస్పేస్ స్టార్టప్ సంస్థ రూపొందించిన సూపర్ ప్రెజర్ బెలూన్ ఒక చారిత్రాత్మక ఘట్టమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అభివర్ణించారు. దీనిని తయారు చేసిన స్టార్టప్ వ్యవస్థాపకులు అభినందనలు తెలియజేశారు. ఏపీకి ఇదో మైలురాయి అని ప్రశంసించారు. టవర్లు లేని గ్రామాలు, గిరిజన, తీర ప్రాంతాల్లోనూ ఈ సాంకేతికత కనెక్టివిటీని విస్తరించగలదని చెప్పారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కేరళ మాజీ సీఎం విజయన్ ఇంట్లో ఈడీ సోదాలు



**కేరళ:** కొచ్చిన్ మినరల్స్ అండ్ రుటైల్ లిమిటెడ్(సీఎమ్ఆర్ఎల్) మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా కేరళ మాజీ సీఎం పినరయి విజయన్ ఇంట్లో ఈడీ సోదాలు నిర్వహించింది. అలాగే మరికొందరి నివాసాల్లోనూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(జుణ) సోదాలు చేపట్టింది. విజయన్ కుమార్తె టి. వీణకు చెందిన 'ఎక్సాలాజిక్ సొల్యూషన్స్' సంస్థ ఎలాంటి సేవలు అందించకపోయినా, సీఎమ్ఆర్ఎల్ అనే ప్రైవేట్ కంపెనీ 2018-19 మధ్య అక్రమంగా 1.72 కోట్లు చెల్లించిందనే ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ఈడీ దర్యాప్తును రద్దు చేయాలని కోరుతూ సీఎమ్?ఆర్?ఎల్ దాఖలు చేసిన పిటిషన్‌ను కేరళ హైకోర్టు మంగళవారం కొట్టివేసింది. ఈ నేపథ్యంలో ఈడీ సోదాలు నిర్వహిస్తోంది.మొత్తం 10 ప్రాంతాల్లో సోదాలుమనీ లాండరింగ్ నిరోధక చట్టం () నిబంధనల కింద రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 10 ప్రాంతాల్లో సోదాలు జరుగుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. వీటిలో తిరువనంతపురంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి ఇల్లు, కన్నూరులోని ఒక ప్రాంతం, అలాగే 'కొచ్చిన్ మినరల్స్ అండ్ రూటైల్ లిమిటెడ్' () అనే ప్రైవేట్ సంస్థకు చెందిన "కీలక వ్యక్తుల" నివాసాలు ఉన్నాయని అధికారులు వివరించారు. ఈ దర్యాప్తులో విజయన్ కుమార్తె టి. వీణ ప్రమేయం ఉన్నందున, ఆయన నివాసంలో కూడా సోదాలు నిర్వహించినట్లు వారు తెలివారు. 2017 నుంచి 2020 మధ్య కాలంలో, వీణకు చెందిన 'ఎక్సాలాజిక్ సొల్యూషన్స్' అనే ఐటీ సంస్థ సీఎమ్ఆర్ఎల్‌కు ఎటువంటి సేవలు అందించనప్పటికీ, ఆ సంస్థకు రూ.1.72 కోట్లు అక్రమంగా చెల్లించిందని ఆరోపణలు ఉన్నాయి.సీఎమ్ఆర్ఎల్ పిటిషన్ రద్దుఈ కేసులో ఈడీ చేపట్టిన చర్యలను రద్దు చేయాలని కోరుతూ సీఎవ్‌లఎల్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను కేరళ హైకోర్టు మంగళవారం నాడు కొట్టివేసింది. తద్వారా, కేంద్ర దర్యాప్తు సంస్థ తన విచారణను కొనసాగించడానికి అనుమతి లభించింది. ఈడీ ఈ పీఎమ్?ఎల్?ఏ కేసును 2024లో నమోదు చేసింది. తన కుమార్తెపై వచ్చిన ఆరోపణలను విజయన్ గతంలోనే కొట్టివేశారు. తన ప్రతిష్టను దెబ్బతీయడానికి, తనపై బురద చల్లడానికే ఈ ఆరోపణలు చేశారని ఆయన వ్యాఖ్యానించారు. గత నెలలో కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ విజయం సాధించడంతో, సీపీఎన్(ఎమ్)కి చెందిన ఈ సీనియర్ నాయకుడు ఇటీవల అధికారాన్ని కోల్పోయారు. రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా (2016-2026) ప్రతిపక్ష నాయకుడి స్థానానికి ఆయన పార్టీ నామినేట్ చేసి ంది.ఎ స్ఎఫ్ఐఓ ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తుకార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన దర్యాప్తు విభాగమైన 'సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్' దాఖలు చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈడీ దర్యాప్తు ప్రారంభమైంది. సీఎమ్ఆర్ఎల్ చేపట్టిన కొన్ని లావాదేవీల చట్టబద్ధతపై ఆదాయపు పన్ను శాఖకు చెందిన 'మధ్యంతర పరిష్కార మండలి'(సందేహాలు వ్యక్తం చేసిన తర్వాత ఎస్ఎఫ్ఐఓ దర్యాప్తు మొదలైంది. సీఎమ్ఆర్ఎల్‌కు, వీణకు చెందిన ఐటీ సంస్థకు మధ్య కన్సల్టెన్సీ, సాఫ్ట్‌వేర్ మద్దతు సేవలకు సంబంధించి ఒక ఒప్పందం కుదిరింది. అయితే, వీణ సంస్థ ద్వారా ఎటువంటి సేవలు అందించనప్పటికీ, "ఒక ప్రముఖ వ్యక్తితో ఆమెకున్న సంబంధం" కారణంగానే ఆ మొత్తాన్ని నెలవారీ ప్రాతిపదికన చెల్లించారని ఆరోపణలు ఉన్నాయి.ఖండించిన సీనియర్ సీపీఐ(ఎం) నాయకుడుఇదిలా ఉండగా మాజీ సీఎం నివాసాలపై జరిపిన ఈడీ దాడులను సీనియర్ సీపీఐ(ఎం) నాయకుడు ఎంఏ బేబీ ఖండించారు. ఈ చర్య రాజకీయ ప్రేరేపితమని, ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకోవడానికి బీజేపీ-ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం ఏజెన్సీని వాడుకుంటోందని ఆయన ఆరోపించారు. దేశంలోని వవిధ ప్రాంతాలలో, ఢిల్లీతో సహా, ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులతో సహా ముఖ్యమైన రాజకీయ నాయకులపై కల్పిత ఆరోపణలు చేసి అరెస్టులు జరిగాయని బాగా తెలుసని ఆయన అన్నారు.

# శ్రీ పద్మనాభస్వామి ఆలయంలో బంగారం, వజ్రాల ఆభరణాలు అదృశ్యం



**కేరళ:** తిరువనంతపురంలోని ప్రసిద్ధ శ్రీ పద్మనాభస్వామి ఆలయంలో బంగారం, వజ్రాల ఆభరణాలు అదృశ్యం కావడం సంచలనం సృష్టిస్తోంది. ఈ విషయాన్ని సాక్షాత్తూ కేరళ డీజీపీ వెల్లడించడంతో ఆలయ భద్రతపై భక్తుల్లో అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. స్వామివారి ఆభరణాలు కనిపించకుండా పోయాయని కేరళ హోం శాఖ సెక్రటరీకి డీజీపీ సమర్పించిన నివేదిక చర్చనీయాంశమైంది. డీజీపీ నివేదిక ప్రకారం.. ఆలయం నుంచి సుమారు 78 గ్రాముల బంగారు, వజ్రాల ఆభరణాలు అదృశ్యమయ్యాయి. వాటిలో వైరమ్ నామంగా పిలువబడే వజ్రాల ఆభరణం కూడా ఉంది. అధికారిక రికార్డుల ప్రకారం వైరమ్ నామాన్ని మరమ్మతుల కోసం కొన్ని నెలల కిందట ఆలయం నుంచి బయటకు తీసుకెళ్లారు. కానీ, ఆ తర్వాత దానిని తిరిగి తీసుకురాలేదు. అదే విధంగా ఆరు నెలల కిందట ఆలయం నుంచి తీసుకెళ్లిన బంగారు దీపం కూడా కనిపించకుండా పోయింది. దీంతో ప్రస్తుతం ఉన్న భద్రతా ఏర్పాట్లపై డీజీపీ ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టి భద్రతను పటిష్ఠం చేయాలని హోం శాఖ సెక్రటరీని కోరారు.ఈ సందర్భంగా స్వామివారి విలువైన ఆభరణాల నిర్వహణపై డీజీపీ పలు కీలక సూచనలు చేశారు. అన్ని బంగారు, వెండి వస్తువులను సురక్షిత ఖజానాలకు తరలించాలని నివేదికలో పేర్కొన్నారు. సరైన తనిఖీ లేకుండా ఏ వ్యక్తినీ లోపలికి అనుమతించకుండా పటిష్ఠ భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల కానుకలను ప్రత్యేక లాకర్లలో భద్రపరచాలనీ సూచించారు. మరోవైపు స్వామివారి ఆభరణాలు అదృశ్యం కావడంపై భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శ్రీ పద్మనాభ స్వామివారి శతాబ్దాల నాటి సంపద నిర్వహణలో నిర్లక్ష్యంపై ఆగ్రహిస్తున్నారు.

# బీజేపీతో టచ్‌లో 20 మంది టీఎంసీ ఎంపీలు, 50 మంది ఎమ్మెల్యేలు



**కోల్‌కతా:** పశ్చిమబెంగాల్‌లో సుదీర్ఘ పాలనకు తెరపడటంతో చిక్కుల్లో పడిన మమతా బెనర్జీ తృణమూల్ కాంగ్రెస్ ( పార్టీకి మరిన్ని చిక్కులు తప్పలే కనిపించడం లేదు. ఆ పార్టీకి చెందిన సుమారు 20 మంది ఎంపీలు, 50 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారేందుకు బీజేపీతో సంప్రదింపులు జరుపుతున్నట్టు బీజేపీ ఎంపీ సౌమిత్రా ఖాన్ తాజాగా బాంబు పేల్చారు. బుధవారంనాడిక్కడ మీడియాతో సౌమిత్రా ఖాన్ మాట్లాడుతూ, టీఎంసీ ఎంపీలు ఆ పార్టీలో కొనసాగే విషయంలో సంతోషంగా లేరని, బీజేపీ నేతలతో సంప్రదింపులు సాగిస్తున్నారని చెప్పారు. '20 మంది నేతలు మాతో టచ్‌లో ఉన్నారు. పార్టీ నాయకత్వం కోరుకుంటే వాళ్లంతా పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నారు. రాబోయే రోజుల్లో టీఎంసీ మొత్తం ఖాళీ అవుతుంది' అని అన్నారు. అయితే బీజేపీతో సంప్రదింపులు సాగిస్తున్న టీఎంసీ ఎంపీల పేర్లను సౌమిత్రా ఖాన్ వెల్లడించలేదు. పశ్చిమబెంగాల్ నుంచి మొత్తం 42 లోక్‌సభ స్థానాల్లో టీఎంసీకి ప్రస్తుతం 29 మంది ఎంపీలు ఉన్నారు. బీజేపీకి 12, కాంగ్రెస్‌కు ఒక ఎంపీ ఉన్నారు. ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఒక పార్లమెంటరీ పార్టీకి చెందిన మూడింట రెండు వంతుల మంది పార్టీ మారాలనుకుంటే వారిపై అనర్హత వేటు పడదు. టీఎంసీ విషయానికి వస్తే టీఎంసీకి 29 మంది ఎంపీలు ఉన్నందుకు 19 నుంచి 20 మంది ఎంపీలు పార్టీ మారితే అనర్హత వేటు నుంచి వారు తప్పించుకునే వీలుంది.కాగా, టీఎంసీ ఎంపీలు బీజేపీ వైపు చూస్తున్నారని, ఏ క్షణంలోనైనా పార్టీకి ఉద్వాసన చెప్పవచ్చని సౌమిత్రా ఖాన్ చేసిన వ్యాఖ్యలను బోగస్‌గా టీఎంసీ కొట్టివేసింది. అలాంటిదేమీ జరగదని ఆ పార్టీ సీనియర్ ఎంపీ సౌగత రాయ్ తెలిపారు. 2021 అసెంబ్లీ ఎన్నికలకు ముందు పలువురు టీఎంసీ కీలక నేతలు బీజేపీలో చేరారు. అయితే వారిలో చాలామంది టీఎంసీ తిరిగి అధికారం నిలుపుకోవడంతో బీజేపీ నుంచి వెనక్కి వచ్చేశారు. అయితే ఈసారి మాత్రం రాజకీయ సమీకరణలు భిన్నంగా ఉన్నాయి. ఇప్పుడు 15 ఏళ్ల టీఎంసీ పాలనకు గండికొట్టి బీజేపీ అధికారంలోకి వచ్చింది. ఈసారి టీఎంసీ ఓటమి తర్వాత పార్టీలో పలువురు నాయకులు బాహాటంగానే పార్టీపైఅసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

# గురువారం సిద్ధరామయ్య రాజీనామా మే30న కర్ణాటక కొత్త సీఎం ప్రమాణ స్వీకారం



**కర్ణాటక:** కర్ణాటకలో నాయకత్వ మార్పు దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. మంగళవారం దిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీతో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ సమావేశమైన తర్వాత పరిణామాలు వేగంగా మారిపోతున్నాయి. సీఎం సిద్ధరామయ్య గురువారం రాజీనామా చేస్తారని విస్తృత ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో సిద్ధరామయ్య గురువారం గవర్నర్‌ను సమయం కోరడం, నాయకత్వ మార్పుపై అప్పుడే మాట్లాడతానని చెప్పడం ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా మే 30న కొత్త సీఎం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు కాంగ్రెస్ వర్గాల సమాచారం. శివకుమార్‌తో అల్పాహార సమావేశంమంగళవారం దిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీతో జరిగిన భేటీలో నాయకత్వ మార్పుపై అసలు చర్చే జరగలేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ స్పష్టంగా చెప్పినప్పటికీ మార్పు దిశగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గురువారం కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్ అపాయింట్‌మెంట్ కోరినట్లు సీఎంఓ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ వర్గాల సమాచారం ప్రకారం సిద్ధరామయ్య తన రాజీనామాను గవర్నర్ గెహ్లోత్‌కు సమర్పించే అవకాశం ఉంది. సిద్ధరామయ్య తన అధికారిక నివాసం 'కావేరి'లో గురువారం ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, ఇతర మంత్రివర్గ సహచరులతో అల్పాహార సమావేశం నిర్వహించనున్నారు. మాజీ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా బెంగళూరులోని విధాన సౌధలో ఆయనకు సీఎం నివాళులు అర్పించారు. తర్వాత సీఎం మార్పునకు సంబంధించి అడిగిన ప్రశ్నలపై గురువారమే మాట్లాడతానని సిద్ధరామయ్యచెప్పారు. విడివిడిగా కలిసిన నేతలదిల్లీలో మంగళవారం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలు సిద్ధరామయ్య, శివకుమా ర్‌లతో విడివిడిగా సమావేశయ్యా రు. వారితో సుదీర్ఘ చర్చలు జరి పారు. ఈ సందర్భంగా పదవి నుంచి తప్పుకోవాలని సిద్ధరావ ుయ్యను అధిష్టానం కోరినట్లు సమాచారం. సిద్ధరామయ్యకు రాజ్యసభ స్థానం, కేంద్ర స్థాయిలో కీలక పాత్ర ఇవ్వజూ పినట్లు వచ్చాయి. అయితే రాజ్యసభ ఎన్నికలు, కర్ణాటక శాసనమండలి ఎన్నికల గురించే చర్చించినట్లు సమావేశం తర్వాత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చెప్పారు. నాయకత్వ మార్పు గురించి కాదని చెప్పారు.చెరోసగం రోజులు పాలిద్దాం!గతేడాది కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్నప్పటి నుంచి నాయకత్వ మార్పుపై ఊహాగానాలు మొదలయ్యాయి. గత 18 నెలలుగా డీకే శివకుమార్ అనుచరులు ఆయన ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడతారని చెబుతున్నారు. ఇదేసమయంలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు సీనియర్ కాంగ్రెస్ నేత జి. పరమేశ్వరకు సీఎంగా అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. కాంగ్రెస్ కర్ణాటక వ్యవహారాల బాధ్యుడు రణదీప్ సూర్జేవాలా బెంగళూరులో కాంగ్రెస్ నాయకులతో సమావేశమై నాయకత్వ మార్పుపై స్పష్టత ఇచ్చే అవకాశముందని సమాచారం. కాంగ్రెస్?పై బీజేపీ విమర్శలుమూడేళ్లుగా కర్ణాటకలో ప్రభుత్వం సుపరిపాలన అందించడంలో విఫలమైనట్లు అర్థం చేసుకుని సీఎం సిద్ధరామయ్యను మార్చాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం తీసుకుందని బీజేపీ విమర్శించింది. తదుపరి ముఖ్యమంత్రి ఎవరైనప్పటికీ రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికలు జరుగుతాయని, దీన్ని ఎవరూ ఆపలేరని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు విజయేంద్ర జోస్యం చెప్పారు. శివమొగ్గలో విలేకరుల మాట్లాడిన విజయేంద్ర అసలు సమస్య సీఎం ఎవరు అవుతారనేది కాదని రాష్ట్ర పరిపాలన గురించి అని అన్నారు. రాష్ట్రంలో అంతర్గత కలహాల కారణంగా పరిపాలన పూర్తిగా కుప్పకూలిందని ఆరోపించారు. సిద్ధరామయ్య హయాంలో వాల్మీకి డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ముడా సైట్ కేటాయింపుల వంటి కోట్లాది రూపాయల కుంభకోణాలు జరిగాయని ఆరోపించారు. దక్షిణ భారతదేశంలోని ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే, సిద్ధరామయ్య రాష్ట్రాన్ని రూ.10 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టారని మండిపడ్డారు.

# ఎస్ఐఆర్ నిర్వహించేందుకు ఈసీకి పూర్తి అధికారం ఉంది



**హైదరాబాద్ :**ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) చేపట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘానికి (ఈసీ) ఉన్న అధికారాలను సుప్రీం కోర్టు సమర్థించింది. సాధారణ ఓటర్ల జాబితా సవరణ కంటే ఎస్ఐఆర్ భిన్నంగా ఉన్నంత మాత్రాన దీనిని కొట్టివేయలేమని, ఇది పూర్తిగా రాజ్యాంగబద్ధమైనది, చట్టబద్ధమైనదని కోర్టు స్పష్టం చేసింది. ఈ ప్రక్రియ స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికలు నిర్వహించాలనే రాజ్యాంగ లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్తుందని బుధవారం అత్యున్నత ధర్మాసనం పేర్కొంది.' మొదట్లో ఎక్కువ మందిని ఓటరు జాబితా నుంచి తొలగించేదిగా ఎస్ఐఆర్ కనిపిస్తుంది. కానీ తగిన రక్ష చర్యల ద్వారా దీనిని సరిగ్గా రాజ్యాంగబద్ధంగా నిర్వహించవచ్చు. మొత్తానికి ఎస్ఐఆర్ నిర్వహించడం ద్వారా ఈసీ తన పరిధి దాటి వ్యవహరించలేదు' అని సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. అంతేకాదు ఈ ఎస్ఐఆర్ ప్రక్రియ కేవలం పరిపాలనా సౌలభ్యం కోసమే చేపట్టిన చర్య అని నిర్ధరించలేదమని స్పష్టం చేసింది. 'ఎస్ఐఆర్ అనేది స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికలు నిర్వహించాలనే రాజ్యాంగ ఆశయాన్ని పటిష్టం చేస్తుందని మేము భావిస్తున్నాం' అని బెంచ్ పేర్కొంది. రాజ్యాంగ నిబంధనలు, ప్రజాప్రాతిని ధ్య చట్టం ప్రకారం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టే అధికారం ఎన్నికల సంఘానికి ఉందని సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికలు అనేవి ఓటర్ల జాబితాల సమగ్రత, కచ్చితత్వం, విశ్వసనీ యతపై ఆధారపడి ఉంటాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కేవలం పోలింగ్ నిర్వహణ ప్రక్రియపైనే స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికలు ఆధారపడి ఉండవని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. బిహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను సవాల్ చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సుప్రీంకోర్టు ఈ తీర్పును వెలువరించింది.ఈసీకి ఆ అధికారం ఉందాఎన్నికల సంఘం మొదటి విడతలో భాగంగా బిహార్‌లో ఎస్ఐఆర్ నిర్వహించింది. తద్వారా ఏకంగా 65 లక్షల మంది పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించింది. దీనితో ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలు అయ్యాయి. రాజ్యాంగంలోని ఆర్టికల 326, ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 నిబంధనల ప్రకారం, ఇంత పెద్ద ఎత్తున ఎస్?ఐఆర్ నిర్వహించే అధికారం ఎన్నికల కమిషన్?కు లేవని పిటిషనర్లు వాదించారు. ఈ వ్యవహారంలో స్వచ్ఛంద సంస్థ 'అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్?' (ఏడీఆర్?) దాఖలు చేసిన పిటిషన్?తో పాటు ఇతర పిటిషన్లపై జనవరి 29న అత్యున్నత న్యాయస్థానం తన తీర్పును రిజర్వ్ చేసింది.ఎస్ఐఆర్ నోటిఫికేషన్ ప్రకారం, 2002, 2003 ఓటర్ల జాబితాలో లేని ఓటర్లు, అప్పటి జాబితాలో ఉన్న తమ పూర్వీకులతో తమకున్న సంబంధాన్ని నిరూపించే పత్రాను సమర్పించాల్సి ఉంటుంది. అయితే ఎన్నికల సంఘం ఆధార్, ఓటర్ ఐడీ కార్డులను పౌరసత్వాన్ని నిరూపించే ఆధారాలుగా పరిగణించలేమని న్యాయస్థానానికి తెలిపింది. దీనితో ఓటర్ల జాబితా సవరణ అనేది 'ఎన్ఆర్‌సీ' లాంటి ప్రక్రియ అని, కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉండే పౌరసత్వ నిర్ధరణ అధికారాలను ఈసీ ఇక్కడ చలాయిస్తోందని పిటిషనర్లు ఆరోపించారు. వారి వాదనలు విన్న సుప్రీంకోర్టు ఎస్ఐఆర్‌పై స్టే విధించడానికి నిరాకరించింది.

# టీఎంసికీ మరో గండం.. 50 మంది ఎమ్మెల్యేలు, 20 మంది ఎంపీలు పార్టీని వీడనున్నారా..



**బెంగాల్:**పశ్చిమ బెంగాల్‌లో అధికారం కోల్పోయిన టీఎంసీకి కోలుకోలేని దెబ్బ తగిలే అవకాశం ఉంది. ఇప్పటికే పలువురు కిందిస్థాయి నేతలు పార్టీని వీడుతుండగా.. ఇప్పుడు ఏకంగా ఎమ్మెల్యేలు, ఎంపీలు టీఎంసీకి గుడ్‌బై చెప్పేందుకు రెడీ అవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయాన్ని బెంగాల్‌కు చెందిన బీజేపీ ఎంపీ సౌమిత్రా ఖాన్ వెల్లడించారు. టీఎంసీకి చెందిన 50 మంది ఎమ్మెల్యేలు, 20 మంది ఎంపీలు పార్టీని వీడి బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని సౌమిత్రా ఖాన్ ప్రకటించారు.వీరంతా టీఎంసీ పార్టీపై అసంతృప్తితో ఉన్నారని, ఆ విషయాన్ని బీజేపీ నేతలకు చెప్పారని సౌమిత్రా అన్నారు. బీజేపీలో చేరేందుకు పార్టీ పెద్దల ఆమోదం కోసం ఎదురు చూస్తున్నట్లు వెల్లడించారు. బీజేపీ కేంద్ర నాయకత్వం నుంచి ఆమోదం లభిస్తే, టీఎంసీ ఎంపీలు, ఎమ్మెల్యేలు బీజేపీలో చేరుతారని, దీంతో టీఎంసీ రాష్ట్రం నుంచి తుడిచిపెట్టుకుపోవడం ఖాయమని సౌమిత్రా ఖాన్ వ్యాఖ్యానించారు. అయితే, సౌమిత్రా ఖాన్ చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని టీఎంసీ అంటోంది. పార్టీ నేతలు బీజేపీలో చేరుతారంటూ సౌమిత్రా ఖాన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్ మాట్లాడుతూ తప్పుడు ప్రచారం ద్వారా లబ్ధి పొందాలని కాషాయ పార్టీ చూస్తోందన్నారు. ఉద్దేశపూర్వకంగానే బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందని, తమ నేతలెవరూ పార్టీని వీడే అవకాశం లేదన్నారు. తాజాగా అధికారం చేపట్టిన బీజేపీ ప్రభుత్వం టీఎంసీ నేతలపై అవినీతి కేసులు పెడుతోంది.

# పెరుగుతున్న ఇంధన ధరల భారం.. ఎయిరిండియా మరో కీలక నిర్ణయం



**పశ్చిమాసియా :** సంక్షోభం కారణంగా పెరుగుతున్న ఇంధన ధరల భారంతో ఇప్పటికే అంతర్జాతీయ సర్వీసులను కుదించిన ఎయిరిండియా ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. దేశీయ విమాన సర్వీసులను కూడా తగ్గించుకోవాలని నిర్ణయించింది. విమాన ఇంధన ధరలు భారీగా పెరగడమే ఇందుకు కారణమని విమానయాన వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం నెలకొన్న అంతర్జాతీయ ఉద్రిక్తతలు, ముఖ్యంగా ఇరాన్ సంక్షోభం కారణంగా ప్రపంచవ్యాప్తంగా విమాన ఇంధన ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి.ఈ క్రమంలో ఎయిరిండియా జూలై, ఆగస్టు నెలల్లో తన దేశీయ విమాన సర్వీసులను 15 నుంచి 20 శాతం వరకు తగ్గించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ రూట్లను పూర్తిగా రద్దు చేయకుండా కేవలం విమానాల ఫ్రీక్వెన్సీని మాత్రమే తగ్గించాలని సంస్థ భావిస్తోంది. ఈ మార్పులపై ఎయిరిండియా అధికారిక ప్రతినిధి స్పందించారు. ఇంధన ధరల ప్రభావంవల్లే కొన్ని దేశీయ రూట్లలో సర్వీసులను తాత్కాలికంగా క్రమబద్ధీకరిస్తున్నట్లు స్పష్టంచేశారు. పరిస్థితులు చక్కబడిన తర్వాత మళ్లీ పాత షెడ్యూల్ ప్రకారం అన్ని విమానాలను పునరుద్ధరిస్తామని చెప్పారు.

# ముంద్రా తీరంలో 118కిలోల కొకైన్ స్వాధీనం- విలువ రూ.1,150 కోట్లకుపైనే!



**గుజరాత్:**మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై కేంద్ర దర్యా ప్తు సంస్థలు మరో భారీ విజయాన్ని నమోదు చేశాయి. గుజరాత్‌లోని ముంద్రా తీరంలో జరిగిన సంయుక్త ఆపరేషన్‌లో ఇండియన్ కోస్ట్ గార్డ్ (ఐసీజీ), గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటీఎస్) అధికారులు భారీ మొత్తంలో కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. సముద్ర మార్గం ద్వారా భారత్‌కు తరలిస్తున్న సుమారు 118 కిలోల కొకైన్‌ను పట్టుకున్నట్లు అధికారులు వెల్లడించారు. అంతర్జాతీయ మార్కెట్లో దీని విలువ దాదాపు రూ.1,150 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. అధికారుల సమాచారం మేరకు, బ్రెజిల్ నుంచి సముద్ర మార్గంలో భారీగా డ్రగ్స్ రవాణా జరుగుతోందన్న విశ్వసనీయ సమాచారాన్ని గుజరాత్ ఏటీఎస్‌కు అందింది. ఎంవీ యూరప్ అనే కార్గో నౌక ద్వారా డ్రగ్స్‌ను భారత్‌కు తీసుకొస్తున్నట్లు గుర్తించారు. ఈ నౌక ముంద్రా తీరానికి సుమారు ఐదు నాటికల్ మైళ్ల దూరంలో లంగరు వేసి ఉందని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే గుజరాత్ ఏటీఎస్ ఉన్నతాధికారులు అప్రమత్తమై ఇండియన్ కోస్ట్ గార్డ్‌తో కలిసి సంయుక్త ఆపరేషన్ చేపట్టారు.కోస్ట్ గార్డ్ ఇంటర్‌సెప్టర్ బోట్లలో ఏటీఎస్ సిబ్బందిని తీసుకుని ముంద్రా సముద్ర ప్రాంతానికి చేరుకున్నారు. అర్ధరాత్రి వేళల్లో నౌక వద్ద అనుమానాస్పద కదలికలను అధికారులు గమనించారు. కోస్ట్ గార్డ్ బోటును గుర్తించిన నౌక సిబ్బంది కొన్ని భారీ సంచులను సముద్రంలోకి విసిరేసినట్లు అధికారులు తెలిపారు. దీంతో వెంటనే అప్రమత్తమైన సంయుక్త బృందం ఆ సంచులు పడేసిన ప్రాంతానికి చేరుకుని గాలింపు చేపట్టింది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు, తక్కువ విజిబిలిటీ ఉన్నప్పటికీ సముద్రంలో తేలుతున్న ఐదు సంచులను అధికారులు వెలికితీశారు. ఆ సంచులను తెరిచి పరిశీలించగా అందులో మొత్తం 118 ప్యాకెట్లు లభ్యమయ్యాయి. ఒక్కో ప్యాకెట్ సుమారు కిలో బరువు ఉన్నట్లు గుర్తించారు. డ్రగ్స్ డిటెక్షన్ కిట్‌తో పరీక్షించగా, అవి కొకైన్ అని నిర్ధారణ అయింది. మొత్తం స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల బరువు 118.977 కిలోలుగా అధికారులు వెల్లడించారు.ఈ ఆపరేషన్‌లో భాగంగా కొన్ని ఆధునిక ఎలక్ట్రానిక్ పరికరాలను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సంచుల్లో నాలుగు యాపిల్ ఎయిర్ ట్యాగ్‌లు లభించగా, నౌకలోని స్టీరింగ్ గేర్ ప్రాంతంలో గార్మిన్ కంపెనీకి చెందిన రెండు జీపీఎస్ మ్యాప్-67ఐ శాటిలైట్ కమ్యూనికేటర్లు దాచినట్లు గుర్తించారు. వీటి ఆధారంగా డ్రగ్స్ తరలింపు మార్గాలు, అంతర్జాతీయ ముఠా కార్యకలాపాలపై మరింత సమాచారం సేకరిస్తున్నారు.దర్యాప్తులో భాగంగా నౌక సిబ్బందిని విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. తంజానియాకు చెందిన జుమా నాసిర్ ఒమర్ అనే వ్యక్తి, బ్రెజిల్ నుంచి కొకైన్‌ను రహస్యంగా నౌకలోకి తీసుకొచ్చినట్లు అంగీకరించినట్లు అధికారులు తెలిపారు. నౌకలోని మోటార్ రూమ్‌లో డ్రగ్స్‌ను దాచినట్లు విచారణలో వెల్లడించినట్లు చెప్పారు. ని తమ హ్యాండ్లర్లకు ఈ సరుకును అందించాల్సి ఉందని నిందితుడు ఒప్పుకున్నట్లు సమాచారం.

# అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపాల్సిందే !

దేశంలోకి నానాటికీ పెరుగుతున్న అక్రమ వలసలతో దేశ ఆర్థిక వ్యవస్థకు సావాల్‌గా మారింది. అలాగే దేశంలో అలజడులకు కారణమవుతోంది. పెరుగుతున్న జనాభాకు తోడు అక్రమంగా దేశంలోకి ప్రవేశిస్తున్న వారి కారణంగా పలు రాష్ట్రాలు తీవ్ర ఇక్కట్ల పాలవుతున్నాయి. దేశంలో అస్థిరతకు కారణం అవుతున్నారు. ఓటర్లుగా ఉన్న విదేశీయులను మొన్నటి ఎన్నికలకు ముందు సర్ ప్రక్రియలో లక్షల్లో తొలగించారు. దీనిపై నాటి సిఎం మమతా బెనర్జీ నానాయాగీ చేశారు. అసలు ఎంతమంది ఉన్నారన్నదానికి లెక్కాపత్రం లేనంతగా ఇక్కడ అక్రమ వలసదారులు చేరిపోయారు. అమెరికాలో ట్రంప్ వచ్చాక నిర్దాక్షిణ్యంగా అక్రమ వలసదారులను తన్‌ఇన తరిమేశారు. ప్రపంచ దేశాలు నిరసనలు వ్యక్తం చేసినా ట్రంప్ పట్టించుకోలేదు. ఇది ఓ హెచ్చరికగా అన చర్యలు నిలిచాయి. ఇప్పుడు భారత్ కూడా అలాంటి చర్యలను కఠినంగానే తీసుకోక తప్పదు. ఈ క్రమంలో బెంగాల్లో అక్రమవలసదారులపై ప్రభుత్వం కోరడా ఝుళిపించింది. ఇకపోతే అక్రమ వలసతకు చెక్ పెట్టడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. అక్రమ వలసలు, చొరబాట్లు, ఇతర అసాధారణ కారణాలతో దేశంలో జరుగుతున్న అసహజ జనాభా మార్పులపై అధ్యయనానికి ఒక ఉన్నత స్థాయి కమిటీ ని ఏర్పాటు చేసినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ సమస్య భారతదేశ సార్వభౌమత్వా నికి, జాతీయ భద్రతకు, సామాజిక సమతుల్యతకు, గిరిజన సమాజాల పరిరక్షణకు పెనుసవాలుగా మారడం తో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ కమిటీ ఏర్పాటుకు సంబంధించి గత ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రధాని మోదీ వాగ్దానం చేశారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ప్రకాశ్ ప్రభాకర్ నవోలేకర్ అధ్యక్షత వహించే కమిటీలో మాజీ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, ఆర్థికవేత్త డాక్టర్ షమికా రవి, జనగణన కమిషనర్ సభ్యులుగా ఉంటారని, హోంశాఖ సంయుక్త కార్యదర్శి సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారని 'ఎక్స్'లో చేసిన పోస్టులో షా పేర్కొన్నారు. అక్రమ వలసలు, సరిహద్దుల్లో చొరబాట్లు, ఇతర అసాధారణ కారణాలతో దేశవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న మార్పులతో పాటు మత, సామాజికవర్గాల వారీగా అసాధారణ జనాభా మార్పుల సరళిని ఈ కమిటీ సమగ్రంగా విశ్లేషిస్తుందని తెలిపారు. ఈ సమస్యలకు అర్థవంతమైన, విధానపరమైన, కాలపరిమితితో కూడిన పరిష్కారాలను ప్రభుత్వానికి సిఫారసు చేస్తుందని అమిత్ షా తెలిపారు. ఇదిలా వుంటే బెంగాల్లో అక్రంగా తిష్టవేసిన వారు ప్రభుత్వాలను శాసించే స్థాయికి చేరారు. మమతా బెనర్జీ హయాంలో బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా చొరబడ్డవారు ఆధార్ కార్డులు, ఓటరు కార్డులు పొంది, స్థానికులనే సవాల్ చేసే స్థాయికి చేరారు. ఈ క్రమంలో కొత్తగా అధికారం చేపట్టిన సువేందు అధికారి నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం అక్రమ వసలదారులను తరిమేసే పనులు చేపట్టింది. కొంచెం కఠినంగానే హెచ్చరించింది. తన్ని తరిమేసే వరకు ఆగకుండా పారిపోవాలని హెచ్చరించింది. ఈ క్రమంలో సరిహద్దులకు బంగ్లా అక్రమచొరబాటుదార్లు చేరుకుంటున్న దృశ్యాలు చూస్తున్నాం. దీనిని బట్టి ఎంతగా ఇక్కడ తిష్టవేశారో అర్థం చేసుకోవచ్చు. ఇదంతా జరుగుతున్న క్రమంలోనే బెంగాల్లో కొత్త ప్రభుత్వం కఠిన చర్యలు ఇప్పుడు అక్కడ అక్రమవసలదారుల గుండెల్లో దడపుట్టిస్తోంది. తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొనేలోపే రాష్ట్రం విడిచి పారిపోవాలని చొరబాటుదారులను సీఎం సువేందు అధికారి తీవ్రంగా హెచ్చరించారు. భారత్ నుంచి తమ పౌరులను తిరిగి స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు బంగ్లాదేశ్ ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిందని, వారిని తీసుకెళ్లడం ఆ దేశ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. చొరబాటుదారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని జైలుకు పంపవద్దని కూడా పోలీసులను ఆదేశించారు. అసలు మనం వారికి ఆశ్రయం ఎందుకివ్వాలి వారికోసం మన దేశ వనరులను ఎందుకు వృథా చేసుకోవాలి ఈ చొరబాటుదారులేమైనా మన అల్లుళ్లా' అని సువేందు ప్రశ్నించారు. గుర్తించండి, తొలగించండి, బహిష్కరించండి నినాదంతో రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న విదేశీ పౌరులను వెనక్కి పంపడానికి బెంగాల్ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. బంగ్లాదేశ్ అక్రమ వలసదారులపై విదేశీయుల చట్టం కిందే ఈ చర్యలు తీసుకుంటామని చెప్పారు. తక్షణం అక్రమవలసదారులు ఈ ప్రదేశాన్ని వదిలివెళ్లాల్సిందేనని అన్నారు. తమ పౌరులను వెనక్కి తీసుకునే బాధ్యత బంగ్లాదేశ్ ప్రభుత్వంపైనే ఉందన్నారు. కాగా, అక్రమ వలసదారులను వెనక్కి పంపించేందుకు బెంగాల్ ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేయడంతో బంగ్లాదేశీయులు స్వదేశానికి తిరుగుముఖం పడుతున్నారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని హకింపూర్ సరిహద్దు వద్ద మంగళవారం ఉదయం పెద్ద ఎత్తున వారు గుమిగూడారు. రాష్ట్రంలో ఎస్‌ఐఆర్ సమయంలోనూ ఇలాంటి ఘటనలు అనేకం చోటు చేసుకున్నాయి. ఈ క్రమంలో అక్రమ వలసదారులపై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. రాష్ట్రంలోకి అక్రమంగా చొరబడి.. చట్ట విరుద్ధంగా ఉంటున్న బంగ్లాదేశీయులు, రోహింగ్యాల ను తక్షణమే నిర్బంధ కేంద్రాలకు తరలించాలని ఆదేశించింది. ఆయా జిల్లాల్లో నిర్బంధ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించింది. ఈ మేరకు రాష్ట్ర హోం శాఖ అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకు పట్టుబడిన విదేశీయులు, దేశ బహిష్కరణకు గురైన వారు, జైలు నుంచి విడుదలై.. తమ తమ దేశాలకు వెళ్లేందుకు ఎదురు చూస్తున్న విదేశీ ఖైదీలను తక్షణమే నిర్బంధ కేంద్రాలకు తరలించాలని ఆదేశించింది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర హోం శాఖ లేఖలు రాసింది. మొత్తంగా బెంగాల్లో ఏరివేత కారణంగా బీహార్, అసోం తదితర రాష్ట్రాల్లో వారు షెల్టర్ పొందకుండా చూడాలి. అక్కడి ప్రభుత్వాలు కూడా కఠినంగా వ్యవహరించాలి. అలాగే హైదరాబాద్‌లో తిష్టవేసిన రోహిగ్యాలను కూడా పట్టుకని పంపించాలి.

## కొచ్చిన్ మినరల్స్ లిమిటెడ్ కేసు

**• మాజీ సిఎం పినరయ్ నివాసాలపై ఇడి దాడులు**



**తిరువనంతపురం,మే27:** కేరళం మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నివాసంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులకు దిగింది. కొచ్చిన్ మినరల్స్ అండ్ రుటైల్ లిమిటెడ్ కేసులో భాగంగా సోదాలు చేపట్టింది. మాజీ సీఎం నివాసంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10 ప్రాంతాల్లో ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. రూ.1.72 కోట్ల ఈ మనీలాండరింగ్ కేసులో ఈడీ అధికారులు దర్యాప్తు వేగవంతం చేశారు. కొచ్చిన్ మినరల్స్ అండ్ రుటైల్ లిమిటెడ్ అనే ప్రైవేట్ కంపెనీ 2018-2019 మధ్యకాలంలో మాజీ సీఎం విజయన్ కుమార్తె టి.వీణకు చెందిన ఎక్సాలాజిక్ సొల్యూషన్స్ కంపెనీకి ఎలాంటి సేవలు అందించలేదు. అయినప్పటికీ సీఎమ్‌ఆర్‌ఎల్ కంపెనీకి రూ.1.72 కోట్లు అక్రమంగా చెల్లించారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే, 2024లో ఈ ఆరోపణలపై విచారణ జరిపేందుకు మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ కేసు దాఖలు చేసింది. ఈ కేసులో ఈడీ విచారణను రద్దు చేయాలని కోరుతూ సీఎంఆర్‌ఎల్ సంస్థ కేరళం హైకోర్టును ఆశ్రయించింది. మంగళవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం.. సీఎంఆర్‌ఎల్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. కోర్టు తీర్పునిచ్చిన మరుసటి రోజే ఈడీ అధికారులు రంగంలోకి దిగారు. తిరువనంతపురంలోని విజయన్ అద్దె ఇంటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా మరో 10 ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. బుధవారం తెల్లవారుజామున ఈడీ అధికారులు తిరువనంతపురం లోని పినరయి విజయన్ అద్దె నివాసం, కన్నూర్‌లోని ఆయన కుటుంబ నివాసం, కోజికోడ్‌లోని మాజీ పర్యాటక శాఖ మంత్రి పి.ఎ. మహమ్మద్ రియాస్ నివాసంతో సహా పలుచోట్ల ఏకకాలంలో సోదాలు ప్రారంభించారు. ఉదయం 6 గంటల ప్రాంతంలో పెద్ద సంఖ్యలో అధికారులతో, కట్టుదిట్టమైన గోప్యత మధ్య ఈ సోదాలు మొదలయ్యాయి.

## ఇడి దాడులపై భగ్గుమన్న సిపిఎం

**కేరళలో పలు చోట్ల ఆందోళనలు**

**బిజెపితో కాంగ్రెస్ చేతులు కలిపిందన్న నేతలు**



**తిరువనంతపురం,మే27:** కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) పొలిట్ బ్యూరో సభ్యుడు, కేరళం శాసనసభ ప్రతిపక్ష నాయకుడైన పినరయి విజయన్ నివాసంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాడులను సిపిఎం ఖండించింది. రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం కేంద్ర ఏజెన్సీలను నిరంతరం ఉపయోగించడంలో ఇది ఒక భాగమని సిపిఎం అభివర్ణించింది. సిపిఎం, ఇతర ప్రతిపక్ష శక్తులపై జరుగుతున్న విస్తృత రాజకీయ వేధింపులు, వ్యక్తిత్వ హననంలో ఈ దాడులు ఒక భాగమని సిపిఎం పేర్కొంది. ఈ చర్య కేరళ వ్యాప్తంగా తీవ్ర నిరసనలకు దారితీసింది. పలు జిల్లాల్లో ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. పినరయి విజయన్ నివాసంపై ఈడీ దాడిని సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ ఖండించారు. ఒక ప్రముఖ ప్రతిపక్ష నాయకుడిపై భారతీయ జనతా పార్టీ (బిజెపి) ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుని జరిపిన దాడిగా ఆయన అభివర్ణించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఈ పోస్టులో 'ఇలాంటి చర్యలు పినరయి విజయన్‌ను గానీ, సిపిఎంను గానీ భయపెట్టలేవని స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్‌లో యూడీఎఫ్ ప్రభుత్వానికి కూడా ప్రమేయం ఉందా అని ఆయన ప్రశ్నించారు. ÷ఖనియర్ నాయకుడు, కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై ఈడీ జరిపిన దాడిని రాజ్యసభ ఎంపీ జాన్ బ్రిట్టాస్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో పోస్ట్ చేశారు. 'రాజకీయ ప్రత్యర్థులను వేధించడానికి, లక్ష్యంగా చేసుకోవడానికి కేంద్ర సంస్థలను పద్ధతి ప్రకారం దుర్వినియోగం చేయడానికి ఇది మరో ఉదాహరణ. ఇటువంటి కక్షపూరిత చర్యలు నిరంకుశ మనస్తత్వాన్ని బయటపెడతాయి. ఈ అప్రజాస్వామిక ఎత్తుగడలకు పినరయి, సిపిఎం బెదరబోవు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి, ప్రజల మద్దతుతో సిపిఎం దృఢంగా పోరాడుతుంది. అరవింద్ కేజీవ్రాల్ విషయంలో చేసినట్లే, ఆయనను లక్ష్యంగా చేసుకోవడానికి కాంగ్రెస్ నాయకత్వం ఈడీని చురుకుగా ప్రోత్సహించిందన్నది స్పష్టం' అని పేర్కొన్నారు. రాజకీయ ప్రత్యర్థులపై కేంద్ర సంస్థలను ఉపయోగించుకోవడానికి బిజెపి చేస్తున్న ప్రయత్నాలకు కాంగ్రెస్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చేతులు కలిపిందని సిపిఎం పేర్కొంది. రాజకీయ ప్రయోజనాల కోసం దర్యాప్తు సంస్థలను ఆయుధాలుగా మార్చే ప్రయత్నాన్ని కేరళ ప్రజలు స్పష్టంగా అర్థం చేసుకున్నారని తెలిపింది. ఈ చర్యను ప్రతిఘటించాలనే తమ సంకల్పాన్ని పునరుద్ఘాటిస్తూ, కేరళ వ్యాప్తంగా ప్రజలను సమీకరించి, ప్రజాస్వామ్య నిరసనలు, సామూహిక కార్యాచరణ ద్వారా ఈ రాజకీయ దాడులను ఎదుర్కొం టామని సిపిఎం పేర్కొంది. ఈడీ నిర్వహిస్తున్న సోదాలకు వ్యతిరేకంగా కేరళతో పాటు దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. రాజకీయ కక్షసాధింపులో భాగంగానే ఈ దాడులు జరుగుతున్నాయని ఆగ్రహిస్తూ పార్టీ శ్రేణులు, ప్రజలు వీధుల్లోకి వచ్చారు. కన్నూర్‌లోని పినరయి విజయన్ కుటుంబ నివాసం, తిరువనంతపురంలోని బేకరీ జంక్షన్‌లో ఉన్న ఆయన అ÷-దదె ఇంటి ముందు సిపిఎం నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై కూర్చొని నిరసన చేపట్టారు. తిరువనంతపురంలో జరిగిన ఆందోళనలో సిపిఎం కేరళం రాష్ట్ర కార్యదర్శి ఎంవి గోవిదన్, వి.శివన్‌కుట్టి, జాన్ బ్రిట్టాస్, వి. జాయ్, అనవూర్ నాగప్పన్, వి.కె. ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. కన్నూర్‌లో జరిగిన నిరసనలో ఎం.వి. జయరాజన్, పి. జయరాజన్, కె.కె. రాజేష్, కె.కె. శైలజ తదితరులు పాల్గొన్నారు. కోజికోడ్ జిల్లాలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ మాట్లాడుతూ ఈడీ సోదాలు పార్టీపై, పినరయి విజయన్‌పై జరిగిన 'హేయమైన రాజకీయ దాడి'గా పేర్కొన్నారు. ఈ చర్యల వెనుక ఉన్న రాజకీయ ఉద్దేశాలను ప్రజల ముందు బట్టబయలు చేస్తామని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి ఎం.వి. గోవిందన్ మాట్లాడుతూ, పినరయి విజయన్‌కు ఎక్సాలాజిక్ వ్యవహారంతో ప్రత్యక్ష సంబంధం లేదని కోర్టులు ఇప్పటికే పేర్కొన్నప్పటికీ, రాజకీయ వేధింపులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.




## ఎబోలాకు రష్యన్ వ్యాక్సిన్

**మాస్కో,మే27:** ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వ్యాప్తిపై ఆందోళన పెరుగుతున్న నేపథ్యంలో రష్యా కీలక ప్రకటన చేసింది. బుండిబుగ్యో ఎబోలాకు వ్యాక్సిన్ కనుగొన్నట్లు రష్యా ఆరోగ్య మంత్రి మురాష్కో పేర్కొన్నారు. దక్షిణాఫ్రికా లోని రష్యా దౌత్యకార్యాలయం ఈ మేరకు ఎక్స్‌లో ప్రకటన చేసింది. రష్యన్ శాస్త్రవేత్తలు కొత్త ఎబోలా స్ట్రెయిన్ కోసం విజయవంతమైన వ్యాక్సిన్‌ను కనుగొన్నట్లు తెలిపింది. ఇది బుండిబుగ్యో స్ట్రెయిన్ నుంచి రక్షణ కల్పిస్తుందని వెల్లడించింది.

## ఉంగాండా మహిళలో ఎబోలా లక్షనాలు

**బెంగళూరుకు చేరుకున్న వెంటనే పరీక్షలు**

**ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స**




**బెంగళూరు,మే27:** ఆఫ్రికా దేశాల్లో వేగంగా వ్యాపిస్తోన్న ఎబోలాపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు నెలకొన్న క్రమంలో బెంగళూరులో ఉగాండాకు చెందిన మహిళకు ఈ వ్యాధి లక్షణాలు కన్పించాయి. దీంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆ మహిళ (28) ఈనెల 23న ఉగాండా నుంచి కెంపెగౌడ విమానాశ్రయంలో దిగారు. ఎబోలా ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు అధికారులు స్క్రీనింగ్ నిర్వహిస్తున్న క్రమంలో ఆ మహిళలో ఈ వ్యాధికి సంబంధించి తేలికపాటి లక్షణాలను గుర్తించారు. దీంతో ముందుజాగ్రత్త చర్యగా ఆమెను వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఆమె శాంపిల్స్ సేకరించి, పరీక్షల కోసం పుణెలిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపించారు. రెండు రోజుల్లో వీటి ఫలితాలు వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా.. ప్రస్తుతం ఆ మహిళ ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. కర్ణాటక ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి రిత్విక్ రంజన్‌పాండే దీనిపై మాట్లాడారు. ప్రస్తుతం ఆ మహిళ వైద్యాధికారుల పర్యవేక్షణలో ఉందన్నారు. ఆమెలో కన్పించిన లక్షణాలు ఎబోలాకు సంబంధించినవేనా.. కాదా అనే విషయంపై స్పష్టత ఇవ్వలేమన్నారు. ఈ సందర్భంగా సదరు మహిళలో ఒళ్లునొప్పులు, అలసట వంటి లక్షణాలను ఎయిర్‌పోర్టు సిబ్బంది గుర్తించారు. వెంటనే ఆమెను బెంగళూరు ఇందిరానగర్‌లోని ప్రభుత్వ అంటువ్యాధుల ఆస్పత్రికి తరలించి ఐసోలేట్ చేశారు. మహిళకు ఇప్పటివరకు ఎబోలా వ్యాధి నిర్ధారణ కానప్పటికీ ఆస్పత్రి సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. ఎబోలా నిర్ధారించేందుకు పరీక్ష నమూనాలను పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఔఎ÷ఎ)కి తరలించారు. కాగా, మరో రెండు రోజుల్లో ఫలితాలు వెలువడే అవకాశం ఉంది. మరోవైపు భారతదేశంలో ఎబోలా వైరస్ వ్యాధి కేసులు నమోదు కాలేదని, ప్రయాణికురాలి పరిస్థితి నిలకడగానే ఉందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. 'ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాల్లో ఇటీవల ఎబోలా వైరస్ వ్యాప్తి చెందిన దృష్ట్యా భారత ప్రభుత్వం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తోంది' ఓ ప్రకటనలో పేర్కొంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మూడేళ్లకోసారి వచ్చే అరుదైన పద్మిని ఏకాదశి- ఇలా పూజిస్తే శ్రీమహావిష్ణువు కటాక్షం ఖాయం!



తెలుగు పంచాంగం ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి వచ్చే అధిక మాసంలో శుక్ల పక్షంలో వచ్చే ఏకాదశిని పద్మిని ఏకాదశి అంటారు. దీనిని కమల ఏకాదశి లేదా పురుషోత్తమ ఏకాదశి అని కూడా పిలుస్తారు. ఈ పవిత్రమైన రోజు శ్రీ మహావిష్ణువుకు ఎంతో ప్రీతికరమైనది. మిగిలిన సాధారణ ఏకాదశుల కంటే, అధిక మాసంలో వచ్చే ఈ ఏకాదశి వ్రతం చేయడం వల్ల అనేక రెట్లు అధిక పుణ్య ఫలం లభిస్తుందని శాస్త్ర వచనం. ఈ ఏడాదిలో ప్రస్తుతం అధిక జ్యేష్ఠ మాసం నడుస్తున్న సందర్భంగా పద్మిని ఏకాదశి 27న వచ్చింది.

**పద్మిని ఏకాదశి ఎప్పుడు?**
అత్యంత అరుదుగా అధిక మాసంలో మాత్రమే వచ్చే పద్మిని ఏకాదశి ఈ ఏడాది మే 27, బుధవారం జరుపుకోనున్నాం. అధిక మాసంలో శుక్ల పక్షంలో వచ్చే ఏకాదశిని పద్మిని ఏకాదశి అంటారు. ఈ రోజు ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు పూజకు శుభ ముహూర్తం. ఈ సందర్భంగా పద్మిని ఏకాదశి విశిష్టత తెలుసుకుందాం.

**పద్మిని ఏకాదశి విశిష్టత**
తెలుగు పంచాంగం ప్రకారం ప్రతి నెలలో ఒకటి శుక్ల పక్షంలో, రెండవది బహుళ పక్షంలో కలిపి రెండు ఏకాదశులు వస్తాయి. అయితే ప్రతి మూడేళ్లకు ఒకసారి వచ్చే అధిక మాసంలో శుక్ల పక్షంలో వచ్చే ఏకాదశికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ ఏకాదశినే పద్మిని ఏకాదశి అని, కమల ఏకాదశి అని, పురుషోత్తమ ఏకాదశి అని అంటారు. హిందూ పురాణాల ప్రకారం పురుషోత్తముడు అంటే శ్రీ మహా విష్ణువు అని అర్ధం. శ్రీ మహా విష్ణువుకు ప్రీతికరమైన అధిక మాసం కాబట్టి ఈ మాసానికి పురుషోత్తమ మాసమని పేరు వచ్చింది. పద్మిని ఏకాదశి వ్రతం ఆచరించడం వల్ల సమస్త పాపాలు తొలగిపోయి, మోక్షం లభిస్తుందని నమ్ముతారు. పురాణాలలో వివరించిన ప్రకారం పద్మిని ఏకాదశి వ్రతాన్ని ఎలా ఆచరించాలి? వ్రత ఫలం ఏమిటి అనే వివరాలు ఇప్పుడు చూద్దాం.

**పద్మిని ఏకాదశి పూజా విధానం**
పద్మిని ఏకాదశి రోజున సూర్యోదయం కంటే ముందే నిద్ర లేచి తలారా స్నానం చేయాలి. కుదిరితే నదీస్నానం చేయడం ఎంతో పవిత్రం. ఈ రోజంతా ఉపవాసం ఉంటానని స్వామి సమక్షంలో దీక్ష చేపట్టాలి. పూజామందిరాన్ని శుభ్రం చేసుకుని మామిడి తోరణాలతో అలంకరించాలి. ఒక పీటకు పసుపు రాసి, కుంకుమ బొట్లు పెట్టి దానిపై శ్రీమహావిష్ణువు విగ్రహాన్ని ప్రతిష్టించుకోవాలి. అనంతరం ఒక రాగి చెంబులో కానీ, వెండి చెంబులో కానీ శుద్ధ జలాన్ని పోసి అందులో అక్షింతలు, పసుపు రంగు పూలు వేసి దానిపై ఒక కొబ్బరికాయను ఉంచాలి. కొబ్బరికాయను నూతన వస్త్రంతో అలంకరించి కలశ స్థాపన చేసుకోవాలి. శ్రీ విగ్రహాన్ని పంచామృతాలతో అభిషేకించాలి.

**విష్ణువు అలంకరణ**
పద్మిని ఏకాదశి పూజలో శ్రీ మహా విష్ణువు అలంకరణకు ప్రాధాన్యం ఉంది. శ్రీమన్నారాయణుడు అలంకార ప్రియుడని అంటారు. అందుకే ఈ రోజు స్వామిని తులసి దళాలతో, పసుపు రంగు పూలతో, కలువ పూలతో చక్కగా అలంకరించుకోవాలి. ఆవు నేతితో దీపారాధన చేయాలి. అనంతరం శ్రీ మహావిష్ణువు అష్టోత్తర శతనామావళి పఠించాలి. అలాగే ఈ రోజు తులసి దళాలతో శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ చేయడం శుభప్రదం. పూజ పూర్తయ్యాక కొబ్బరికాయ, అరటిపండ్లు, చక్రపొంగలి వంటి నైవేద్యాలు సమర్పించాలి. చివరగా కర్పూర నీరాజనం ఇచ్చి నమస్కరించుకోవాలి. పూజ పూర్తయ్యాక పద్మిని ఏకాదశి వ్రత కథను చదువుకుని శిరస్సున అక్షింతలు వేసుకోవాలి.

**సాయంత్రం పూజ**
సాయంకాలం సంధ్యా సమయంలో సమీపంలోని విష్ణువు ఆలయానికి వెళ్లి తులసి మాల సమర్పించాలి. ఈ రోజు రాత్రంతా నిద్రపోకుండా శ్రీమన్నారాయణుని భజనలు, కీర్తనలతో జాగారం చేయాలి.

**ద్వాదశి పారణ**
మరుసటి రోజు ఉదయం తలారా స్నానం చేసి ద్వాదశి ఘడియల్లో శ్రీ మహావిష్ణువును అర్చించి మహా నైవేద్యం సమర్పించాలి. ఒక సద్బ్రాహ్మణునికి భోజనం పెట్టి దక్షిణ తాంబూలాలతో సత్కరించాలి. పిదప ద్వాదశి ఘడియలు ముగియక ముందే భోజనం చేసి ఉపవాసాన్ని విరమించాలి.

**పద్మిని ఏకాదశి వ్రత కథ**
త్రేతాయుగంలో త్రివీర్యుడు అనే రాజుకు బహు భార్యలు ఉన్నప్పటికీ సంతానం లేకపోవడం పెద్ద లోటుగా ఉండేది. సంతానం కోసం ఎన్నో నోములు, యజ్ఞయాగాదులు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. రాజు ఆవేదనను చూసి రాణి, పతివ్రతా శిరోమణి అయిన అనసూయను సంతానం కలిగించే ఉపాయం చెప్పమని ప్రార్థిస్తుంది. అప్పుడు అనసూయాదేవి మూడేళ్లకోసారి వచ్చే అధిక మాసంలో వచ్చే శుక్లపక్ష ఏకాదశి రోజు పద్మిని ఏకాదశి వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో, నియమనిష్టలతో ఆచరిస్తే తప్పకుండా సంతానం కలుగుతుందని చెబుతుంది.

**రాణి ఆచరించిన ఏకాదశి వ్రతం**
అనసూయాదేవి సూచన మేరకు రాణి పద్మిని ఏకాదశి వ్రతాన్ని ఆచరించగా, ఆమె భక్తికి మెచ్చి శ్రీమన్నారాయణుడు ప్రత్యక్షమవుతాడు. నారాయణుడు రాణిని వరం కోరుకోమనగా, ఆమె తనకు కాకుండా తన భర్తకు వరం ఇవ్వమని వేడుకుంటుంది. అప్పుడు రాజు శ్రీ మహా విష్ణువుతో 'ఎప్పుడు అపజయం పొందని, సదా విజయాలు పొందుతూ, సర్వ గుణ సంపన్నుడైన కుమారుని ప్రసాదించమని' కోరుతాడు. విష్ణువు తథాస్తు అని వరమిచ్చి అదృశ్యమవుతాడు.

**రాణికి సంతానప్రాప్తి**
కాలక్రమంలో రాణి శ్రీ మహావిష్ణువు అనుగ్రహంతో గర్భం దాల్చి పండంటి మగబిడ్డను ప్రసవిస్తుంది. అతడే ముల్లోకాలను జయించిన కీర్తిమంతుడు కార్తవీర్యార్జునుడు.


**పద్మిని ఏకాదశి వ్రత ఫలం**
పద్మిని ఏకాదశి రోజు ఉపవాసం వ్రతం ఆచరించి శ్రీ మహా విష్ణువును పూజించిన వారు అన్ని రకాల యాగాలు, తపస్సు చేసిన ఫలితాలు పొందుతారని శాస్త్రవచనం. పెళ్లికాని అమ్మాయిలు ఈ ఏకాదశి రోజున ఉపవాసం ఉండి, పూజ చేయడం వల్ల మంచి భర్త లభిస్తారని పురాణాలు చెబుతున్నాయి. మనం కూడా రానున్న పద్మిని ఏకాదశి వ్రతాన్ని ఆచరించి పురుషోత్తముని అనుగ్రహాన్ని పొందుదాం. జై శ్రీమన్నారాయణ!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# చిన్నారుల్లో చర్మ సమస్యలా? - ఈ జాగ్రత్తలు పాటించాలంటున్న నిపుణులు!



చిన్నపిల్లల చర్మం ముట్టుకుంటే కందిపోయేంత మృదువుగా, దూదిపింజ అంత సుతిమెత్తగా ఉంటుంది. అందుకే కాస్త ఎండ తగిలినా కందిపోవడం, చల్లటి వాతావరణంలో పొడిబారిపోతుందట. అంతేకాదు, వారి చర్మం వివిధ రకాల ఇన్ఫెక్షన్లకు కూడా త్వరగా లోనయ్యే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇందుకు వారి చర్మం కింద లిపిడ్లు తక్కువగా, ఆమ్ల స్థాయిలు ఎక్కువగా ఉండడమే ముఖ్య కారణమంటున్నారు. తద్వారా వారి చర్మం మరింతగా డ్యామేజ్ అయ్యే అవకాశం ఉందని చెబ్బుతున్నారు. అయితే, కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఇలాంటి చర్మ సమస్యల నుంచి చిన్నారుల్ని కాపాడుకోవచ్చని సూచిస్తున్నారు. ఈ క్రమంలో పిల్లల్లో ఎదురయ్యే చర్మ సమస్యలేంటి? వాటి నుంచి పిల్లల్ని ఎలా కాపాడుకోవాలి? లాంటి విషయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం!
చిన్నచిన్న పొక్కులు : పుట్టినప్పుడు ఎంతో సున్నితంగా ఉండే చర్మం కొన్ని రోజులయ్యాక ఆ మృదుత్వాన్ని కోల్పోతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందుకు వాతావరణ మార్పులే ప్రధాన కారణమట. అయితే, కొంతమంది చిన్నారుల్లో బుగ్గలు, గడ్డం, నుదురు వంటి భాగాల్లో చిన్నచిన్న పొక్కులు, గుల్లల్లా వస్తుంటాయంటున్నారు. ఇలాంటప్పుడు చర్మాన్ని గోరువెచ్చటి నీళ్లతో రోజుకు రెండు మూడు సార్లు మృదువుగా తుడవాలని సూచిస్తున్నారు. ఇలాంటప్పుడు సబ్బులు లేదా లోషన్లు వాడకపోవడం మంచిదని సలహా ఇస్తున్నారు. అలాగే, మొటిమల కోసం పెద్దవాళ్లు వాడే క్రీమ్స్, ఆయింట్?మెంట్స్ అసలు వాడకూడదని పేర్కొంటున్నారు. వాటి నివారణకు డాక్టర్ సలహా మేరకు సురక్షితమైన బేబీ ఉత్పత్తులు ఉపయోగించడం మంచిదట. చర్మపు రక్షణ పొర అభివృద్ధి చెందే సమయంలో చర్మం పనితీరు దెబ్బతినడం, చర్మం రసాయన నష్టం, సూక్ష్మజీవుల సంక్రమణలు, చర్మ వ్యాధులకు గురయ్యే అవకాశం ఉంటుంది, ఇది శిశువు సాధారణ ఆరోగ్యాన్ని దెబ్బతీసే అవకాశం ఉందని చీఫ్ఆశీఖ్రీ ాఆఎత్ఖ్రతీఎ శీట వీవసఱఘఱఅవ పేర్కొంది.
టీనేజ్ అమ్మాయిలకు - పేరెంట్స్ ఈ విషయాలు అర్థమయ్యేలా చెప్పాలట!డైపర్లు మార్చకపోయినా : డైపర్ రాష్ అనేది పిల్లలకు వచ్చే దద్దుర్లలో అత్యంత సాధారణమైనదని ఎశ్రీవజవశ్రీఖఅఎశ్రీఅఅఅఎ పేర్కొంది. ఎక్కువ సేపు డైపర్లు వేసే ఉంచడం, నిర్ణీత సమయాల్లో వాటిని మార్చకపోవడం వంటివి అక్కడి చర్మ ఆరోగ్యం దెబ్బతినేలా చేస్తాయంటున్నారు నిపుణులు. ఫలితంగా, అక్కడి చర్మం ఎరుపెక్కడం, దురద, మంట వంటివన్నీ పిల్లలకు విపరీతమైన అసౌకర్యం కలిగిస్తాయని చెబుతున్నారు. అందుకే, ఈ సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్తపడాలని సూచిస్తున్నారు. ఈ సమస్య నుంచి ఉపశమనం పొందాలన్నా, నిర్ణీత సమయాల్లో డైపర్లు మార్చాలంటున్నారు. అలాగే, అక్కడి చర్మం ఎప్పుడూ పొడిగా, శుభ్రం ఉండేలా చూసుకోవాలని సూచిస్తున్నారు.
కుదుళ్లలో ఈ సమస్య రాకుండా : కొంతమంది చిన్నారుల్లో జుట్టు కుదుళ్ల చర్మం కూడా పొడిబారిపోతుందని నిపుణులు చెబుతున్నారు. దీనికి వాతావరణంతోపాటు జన్యుపరమైన సమస్యలు కూడా కారణం కావచ్చని పేర్కొంటున్నారు. ఇదిలాగే కొనసాగితే కుదుళ్లలో చర్మం పసుపు లేదా తెలుపు రంగులో ప్యాచెస్?లా కూడా అయ్యే అవకాశముందని హెచ్చరిస్తున్నారు. దీన్నే 'క్రాడిల్ క్యాప్' అని అంటారు. అయితే, దీని నుంచి బయటపడాలంటే... డాక్టర్ల సలహా మేరకు షాంపూను మార్చడం, నూనెతో కుదుళ్లకు చక్కటి మసాజ్ చేయడం, నిర్ణీత వ్యవధుల్లో చిన్నారులకు తలస్నానం చేయించడం వంటి చిన్నపాటి జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. అలాగే, ఎప్పటికప్పుడు డాక్టర్?ను సంప్రదిస్తూ వారు సూచించిన సలహాలు తీసుకోవాలని సలహా ఇస్తున్నారు. క్రెడిల్ క్యాప్?లో చర్మంపై జిడ్డుగా కనిపించే పసుపు రంగు పొలుసులతో కూడిన ఎరిథెమాటస్ ఫలకాలుగా ఉంటాయని
ఈ క్రమంలో చిన్నారులకు ఎలాంటి చర్మ సంబంధిత సమస్య వచ్చిన కూడా వెంటనే సంబంధిత డాక్టర్ దగ్గరికి తీసుకెళ్లి తగిన చికిత్స అందించాలంటున్నారు నిపుణులు. తద్వారా మొదట్లోనే సమస్యను త్వరగా పరిష్కరించుకోవచ్చని సూచిస్తున్నారు. అంతేకానీ, సొంత వైద్యం మాత్రం చేయవద్దని సలహా ఇస్తున్నారు.సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర

# ఎండకు చర్మం కమిలిపోయిందా? - ఈ జాగ్రత్తలు పాటించాలంటున్న నిపుణులు!



ఎండ వేడిమి మనల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. సూర్యుడి నుంచి భూ వాతావరణంలోకి చొచ్చుకు వస్తున్న అతినీలలోహిత (ఖఎ) కిరణాలు శరీరాన్ని మంటెత్తిస్తున్నాయి. అతినీల లోహిత కిరణాలు మన ఆరోగ్యానికి ఎంత వరకు అవసరం? చర్మానికి హానికరమా? మేలు చేస్తాయా? వాటి స్థాయి ఎంత ఉండాలి?
అతినీలలోహిత కిరణాలు ప్రమాదకరమా? : యూవీ కిరణాలు మన చర్మానికి అవసరమైన విటమిన్ డి ఉత్పత్తికి దోహదపడతాయి. ఎముకలు, రక్త కణాలు, రోగనిరోధక వ్యవస్థ పనితీరుకు సహాయపడతాయంటున్నారు నిపుణులు. అయితే, వీటి ప్రభావం ఎక్కువైతే చర్మం కమిలిపోతుందని చెబుతున్నారు. చర్మకణాల్లోని ఐచీూ దెబ్బతిని క్యాన్సర్ ముప్పు పెరుగుతుందట. అంతేకాదు, కంటి శుక్లాలు సహా కంటి సమస్యలూ రావొచ్చు. అతినీలలోహిత కిరణాలు చర్మాన్ని ముడతలు కాపాడుకోవాలి? : ఖఎ దుష్ప్రభావం నుంచి పడేలా, నల్లబడేలా చేస్తాయని ఎశ్రీవజవ-శ్రీఖఅఎశ్రీఅఅఅఎ పేర్కొంది.
యూవీ సూచిక అంటే : ఈ కిరణాల తీవ్రత స్థాయిలు రోజంతా మారుతూ ఉంటాయి. సాధారణంగా ఎండ తీవ్రత మిట్టమధ్యాహ్నం దాదాపు నాలుగంటల పాటు అత్యధిక రీడింగ్?లు నమోదవుతాయి. విలువలు జీరో నుంచి ప్రారంభమై 10 కంటే ఎక్కువగా ఉండొచ్చు. ఈ సంఖ్య పెరుగుతున్న కొద్దీ చర్మం, కళ్లకు హాని కలిగే అవకాశాలు అంత ఎక్కువ. యూవీ స్థాయిల్నీ ఊదా, ఎరుపు, నారింజ, ఆకుపచ్చ బ్లాక్?లుగా ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) నిర్వచించింది. భూమధ్య రేఖకు దగ్గరగా ఉన్న దేశాలు ఏడాది పొడవునా, పగటిపూట అత్యధిక యూవీ స్థాయిలను అనుభవించవచ్చుట.మేకప్ ప్రొడక్ట్స్ కొంటున్నారా? - టెస్ట్ చేసే ముందు ఈ జాగ్రత్తలు పాటించాలట!చర్మాన్ని ఎలా కాపాడుకోవాలి? : ఖఎ దుష్ప్రభావం నుంచి ఎలా కాపాడుకోవాలో బ్రిటన్?లోని జాతీయ ఆరోగ్య సేవల (చీనూ) సంస్థ వివిధ సూచనలు చేస్తోంది.మితిమీరిన ఎండ ఉన్నప్పుడు బయట ఎక్కువగా తిరగొద్దు.మధ్యాహ్న సమయాల్లో సాధ్యమైనంత ఎక్కువగా నీడలోనే గడపాలి. శరీరానికి ఎండ తీవ్రత తగలకుండా తగిన దుస్తులు, సన్?గ్లాసెస్ ధరించకాపాడుకోవాలి? : ఖఎ దుష్ప్రభావం నుంచి ాలి.ఎండకు ప్రభావితమయ్యే ముఖం, మెడ, ఇతర చర్మభాగాలపై యూవీ నుంచి రక్షణ కల్పించే నాణ్యమైన, 50 కన్నా గ్రాఖీ ఎక్కువగా ఉన్న సన్?స్క్రీన్?ను ఉపయోగించాలి.పిల్లలకు యూవీ తక్కువ స్థాయిల్లోనూ అదనపు రక్షణలు అవసరంఎండకు చర్మం కమిపోయిందా? : ఎండలో ఎక్కువగా తిరిగినప్పుడు, చర్మం కమిలినట్లు అనిపిస్తుంది. దానిని నివారించడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు .తేనె, నిమ్మరసం కలిపి ముఖానికి రాసుకుని 25 నిమిషాల తర్వాత కడిగితే మంచి ఫలితం ఉంటుంది.పెరుగు, శనగపిండి, పసుపు కలిపిన పేస్ట్?ను ప్యాక్?లా వేసుకుంటే ప్రయోజనకరం.సాధ్యమైనంత వరకు సొంత ప్రయోగాలు చేయకుండా వైద్యులు, నిపుణులు సలహాలు పాటిస్తే మంచిది.చీజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# పవర్‌ఫుల్ కషాయం మావ.. ఉదయాన్నే తాగితే ఆ సమస్యలన్నీ మటుమాయమే..

జామ చెట్టు భారతీయ సంస్కృతిలో ఒక అమృత ఫలంగా ప్రసిద్ధి చెందింది. దీనిని సంస్కృతంలో అమృత ఫలం అని కూడా పిలుస్తారు. జామ మొక్క ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. కేవలం పండ్లు మాత్రమే కాకుండా, దీని ఆకులు, బెరడు, వేర్లు కూడా ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. జామను బొటానికల్‌గా సిడియం గ్వాజావా అని అంటారు. ఇది మెర్టేసి కుటుంబానికి చెందిన వృక్షం. జామ ఆకుల్లోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, పొటాషజామ ఆకులు గా, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలతో పేగులోయం వంటి పోషకాలతో నిండిన సహజ ఔషధం ఎన్నో సమస్యలకు దివ్యౌషధంలా పనిచేస్తాయి. ఇవి మధుమేహాన్ని నియంత్రించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, అతిసారం (డయేరియా) తగ్గించడంలో, కొలెస్ట్రాల్ తగ్గించి గుండె ఆరోగ్యాన్ని పెంపొందించడంలో.. రోగనిరోధక శక్తిని పెంచడంలో అద్భుతంగా పనిచేస్తాయని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు..జామ -- ఆరోగ్యానికి చిరునామా అని చెప్పొచ్చంటున్నారు. జామ చెట్లు భారతదేశంలో ముఖ్యంగా ఉష్ణమండల, ఉప




ఉష్ణమండల ప్రాంతాలలో పెరుగుతాయి. ఇప్పుడు.. అన్ని ప్రాంతాల్లోనూ ఏడాది పొడువునా తక్కువ ధరకే లభిస్తున్నాయి.. జామ ఉపయోగించి.. ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు..ముఖ్యంగా జామ ఆకులు విరేచనాలు, దంత నొప్పులు వంటి సమస్యలకు ఆయుర్వేదం ప్రకారం, జామ ఆకులు శోధనివారణిగా, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలతో పేగులోని ఇన్ఫెక్షన్లను తగ్గించి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. విరేచనాలను తగ్గించేందుకు ఒక పిడికెడు జామ ఆకులను 100 మిల్లీలీటర్ల నీటిలో వేసి 25 మిల్లీలీటర్ల వరకు మరిగించి కషాయం చేసుకుని తజామ ఆకులు శోధనివారణిగా, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలతో పేగులోగవచ్చు.దంత నొప్పికి కొన్ని జామ ఆకులను నమిలి, ఆ పేస్ట్‌ను నొప్పి ఉన్న పంటిపై ఉంచడం ద్వారా ఉపశమనం పొందవచ్చు. జామ ఆకుల్లోని యాంటీ ప్లేక్ గుణాలు నోటి ఆరోగ్యానికి తోడ్పడతాయి.జామ ఆకులకి యాంటీ ప్లేక్ లక్షణాలు.. ఇది నోట్లో ఉండే హానికరమైన బ్యాక్టీరియాను నాశనం చేసి, దంతాల మీద పేరుకుపోయే ప్లేక్‌ను తగ్గిస్తుంది. దీనితో దంత నొప్పి, నోటి సంబంధిత సమస్యలు తగ్గుతాయి.జామాకుల కాషాయం.. మధుమేహంలో మంచిగా పనిచేస్తుం ది. షుగర్ ను కంట్రోల్ ఉంచుత ంది. అంతేకాకుండా.. కొలెస్ట్రాల్ తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో.. రోగనిరోధక శక్తిని పెంచడంలో పనిచేస్తుంది.ఈ అద్భుమైన జామ మొక్క, ఆకులను మనం ఉపయోగించుకుని ప్రయోజనాలను పొందవచ్చని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు.. దీనికోసం ఉదయాన్నే పరగడుపున ఆకుల కాషాయాన్ని తీసుకోవడం మంచిదని పేర్కొంటున్నారు.

# మామిడి రైతుకు అండగా జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ గారు.





**జగిత్యాల** నియోజకవర్గం రాయికల్ మండలం ధర్మాజీపేట గ్రామానికి చెందిన లావుడ్య సురేష్ అనే రైతు మామిడి తోట ప్రమాదవశాత్తు దగ్ధం అయి పూర్తిగా కాలిపోగా ఈ రోజు మామిడి తోటను పరిశీలించిన జగిత్యాల తొలి జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ గారు. అక్కడే ఉన్న రైతును ఒదార్చి సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే నష్ట పరిహారం అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్ , మాజీ సర్పంచ్ లావుడ్య నందునాయక్ , నాయకులు మారంపెల్లి సాయికుమార్, అంగోత్ తిరుపతి , వాసాల రాంప్రసాద్ మరియు ధర్మాజీపేట బి.ఆర్. యస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అడవి దేవులపల్లిలో కన్నుల పండుగగా అమ్మవారి జాతర -- భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం





**నల్లగొండ** జిల్లా అడవి దేవులపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహిషాసుర మర్దిని అమ్మవారి జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.ఆలయం ఎదుట సిరిమాను/ప్రభ బండిని ఏర్పాటు చేస్తున్న దృశ్యం. గ్రామ పెద్దలు, యువకులు కలిసి సాంప్రదాయ పద్ధతిలో పెద్ద దుంగను, తాళ్లను ఉపయోగించి ప్రభను సిద్ధం చేస్తున్నారు. ఆలయ గోపురం విద్యుత్ దీపాలతో శోభాయమానంగా వెలుగుతోంది.సాయంత్రం వేళ ఆలయం ముందు లిభక్తుల రద్దీ కనిపిస్తోంది. గుడి గోపురం, ప్రవేశ ద్వారం రంగురంగుల LED లైట్లు, సీరియల్ సెట్టింగులతో దేదీప్యమానంగా వెలిగిపోతోంది. అమ్మవారి దర్శనం కోసం వందలాది మంది భక్తులు బారులు తీరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కూరాకుల చిన్న రామయ్య, ఆలయ అర్చకులు వెల్లటూరి రామ్ మోహన్, వెల్లటూరి జగన్ మోహన్, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో, సిరిమాను, ప్రభ బండ్ల ఏర్పాట్లతో శోభాయమానంగా విరాజిల్లుతోంది. అమ్మవారి దర్శనం కోసం చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పోటెత్తుతున్నారు.జాతర మహోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, అమ్మ అనుగ్రహానికి పాత్రులు కాగలరని సర్పంచి, ఆలయ కమిటీ భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్టె విత్తనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి



**వికారాబాద్ జిల్లా మే 28 పరిగి డివిజన్**పూడూరు మండలం మన్నేగూడలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్టె విత్తనాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించి రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు.అనంతరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే టిఆర్ ఆర్ స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పచ్చిరొట్టె సాగు ద్వారా భూమి సారవంతం పెరిగి రైతులకు మంచి దిగుబడులు లభిస్తాయని తెలిపారు.రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయంలో అభివృద్ధి సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## రైతులు ఆధునిక సాగుతో అధిక దిగుబడులు సాధించాలి : ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి



**వికారాబాద్ జిల్లా మే 28 పరిగి డివిజన్**పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతులకు 50 శాతం సబ్సిడిపై పచ్చిరొట్టె విత్తనాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు,స్థానిక నాయకులతో కలిసి రైతులకు పచ్చిరొట్టె విత్తనాలను పంపిణీ చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులు ఆధునిక సాగు పద్ధతులను అనుసరించి పంటల దిగుబడులు పెంచుకోవాలని సూచించారు.ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.అనంతరం పరిగి మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే TRR గారు స్థానిక నాయకులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్లు,ఆత్మ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్లు,కౌన్సిలర్లు, డైరెక్టర్లు, అధికారులు,ప్రజాప్రతినిధులు,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల టైం టేబుల్ మార్పునకు అంగీకరించిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్




**(ఎల్ బీ నగర్ ) 27-మే :**తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థకు చెందిన అన్ని సర్వీస్ అసోసియేషన్స్ ఏకతాటి పైకి వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనే సదుద్దేశంతో జాయింట్ ఫోరం ఫర్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సర్వీస్ అసోసియేషన్స్ పేరుతో ఒక ఐక్యవేదిక ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఐక్యవేదిక ద్వారా కార్యక్రమాలు నిర్వహించడానికి సుముఖత వ్యక్తం చేసిన ప్రిన్సిపల్స్ అసోసియేషన్, TGSWRETLA, స్టాఫ్ అసోసియేషన్, TIR LEPTA, SWRTU, TGARIEA సంఘాలు ప్రస్తుతం ఈ ఐక్యవేదికలో ఉన్నాయి. ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ ఆరు సంఘాల ప్రతినిధులు బుధవారం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నివాసానికి వెళ్లి మంత్రిని కలిసి సంస్థలో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను మంత్రికీ వివరించి వినతిపత్రం సమర్పించడం జరిగింది. సమస్యలను ఓపికతో విన్న మంత్రి మొదటి ప్రాధాన్యతగా టైం టేబుల్ మార్చుతూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా సంస్థ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. మిగిలిన ఇతర సమస్యలు త్వరలో అధికారులతో చర్చించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వివిధ సంఘాల అధ్యక్షులు తీగల అంజయ్య, డాక్టర్.ఆవుల సైదులు, ఎం.వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శులు డాక్టర్.పి.సుధాకర్, గణేష్, అరుణ్ కుమార్, మల్లారెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గులపల్లిలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

### తహసీల్దార్, టీపీసీసీ ఉపాధ్యక్షుడి చేతుల మీదుగా పంపిణీ




**నల్లగొండ మాడ్గులపల్లి, మే 27:** నాగార్జున సాగర్ నియోజకవర్గం, మాడ్గులపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి పథకం చెక్కులను పంపిణీ చేశారు. బుధవారం స్థానిక కమ్ జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య, మండల తహసీల్దార్ ఎస్. సరోజాపావని కలిసి మహిళా లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా కొండేటి మల్లయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడపిల్లల వివాహానికి ఆర్థిక భరోసాగా నిలుస్తోందని అన్నారు. తహసీల్దార్ సరోజాపావని మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రెవెన్యూ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జీవన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరికతో! నాయకత్వం లేక!! రాయికల్ మండలంలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ!!!





**రాయికల్ మే,27**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో వున్నప్పుడు కంచుకోట అయిన రాయికల్ మండలం కానీ ఇప్పుడు మాత్రం జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడినా నుండి సరియైన నాయకత్వం లేక కార్యకర్తలు చెల్లా చెదురుఅయ్యారు ముఖ్యంగా రాయికల్ మండలంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారిని ఒకతాటి మీదికి తీసుకొచ్చే నాయకుడు అంటూ ఎవరు కనిపించడం లేదు జగిత్యాల జిల్లాలో మండల వారీగా అధ్యక్ష కార్యదర్శులను ప్రకటించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజెంగి నందయ్య రాయికల్ మండలానికి మాత్రం ప్రకటించకపోవడం ఆశ్చర్యానికి గురి చేసింది గతంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవీందర్రావు ఉన్నాడు కానీ ఇప్పుడు మాత్రం ఆయన మండలానికి రావడం పోవడం జరుగుతుంది కానీ కార్యకర్తలు ఒకతాటిపై తేవడంలో విఫలమయ్యాడు అందుకే రాయికల్ మండలానికి కొత్త నాయకులు అవసరమయ్యే రోజులు దగ్గర పడ్డాయి పునాదులు బలంగా ఉన్నప్పుడే గోడలు బలంగా ఉంటాయి అలాగే పార్టీ కి కార్యకర్తలకు బలమైన నాయకుడు లెక మండలంలో కాంగ్రెస్ పార్టీ వేలా వేలా పోతుంది మాజీ మంత్రి జీవన్ రెడ్డికి చెక్ పెట్టేందుకు కొత్తగా మండలానికి అధ్యక్షునిగా మైతాపూర్ మాజీ సర్పంచ్ గన్నె రాజిరెడ్డి లేక రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు అయితే బాగుంటుందని పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు అంటున్నారు మండల కార్యదర్శిగా గంధ్ర రమాదేవి అచ్యుత్ రావు లేక మున్ను బాయ్ వీరిలో ఎవరైనా కాంగ్రెస్ పార్టీ నీ ముందుండి నడిపించే సత్తావుంది ఒకే తాటిపై నడిపించే సత్తా కలిగిన నాయకులు ఈలా అయితే కాంగ్రెస్ మళ్ళీ మండలంలో చిగురిస్తుంది ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎంత బలంగా ఉన్

## ధాన్యాన్ని మరియు తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి



**వికారాబాద్ జిల్లా మే 28 పరిగి డివిజన్:**రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం వెంటనే దానిని అమలు చేయాలి.ప్రభుత్వం తమ ధాన్యం ఎప్పుడు కొనుగోలు చేస్తుందని రైతులు ఎదురుచూస్తున్నారని, ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గత రాత్రి పరిగి లో పడిన వర్షం వల్ల చాలా ధాన్యం తడిసిపోయిందని ఇకనైనా రైతుల పరిస్థితిని అర్థం చేసుకొని యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు చేయాలని ఎతీం నాయకులు తెలియజేశారుతడిచిన ధాన్యాన్ని పరిశీలించిన నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్యే మరియు అధికారులు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని బయటకు చెబుతున్న పరిగిలో ఇప్పటివరకు కేవలం 10 శాతం మాత్రమే కొనుగోలు చేశారని కొనుగోలు సెంటర్లు కేవలం ప్రారంభోత్సవాలకు మాత్రమే పరిమితం అయ్యాయని ఇప్పటివరకు ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం వివరాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని, ఇకనైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రైతుల వద్ద వెంటనే తడిచిన ధాన్యంతో సహా పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లేనిపక్షంలో ఎతీం పార్టీ రైతుల పక్షాన పోరాటం చేస్తుందని తెలియజేశారుమాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ మాజీ ఎంపీపీ కరణం అరవింద్ రావు సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి అశోక్ రెడ్డి గారు సర్పంచులు మాణిక్యం రామచంద్రయ్య కౌన్సిలర్లు జాక్ రవికుమార్ తాహెర్ అలీ ఆనెం ఆంజనేయులు నరేష్ యాదవ్ నాయకులు జంగయ్య సేవియా నాయక్ పాల్గొన్నారు

## లక్నాపూర్ ప్రాజెక్టును టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతాం -- ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి



**వికారాబాద్ జిల్లా మే 28 పరిగి డివిజన్:**పరిగి మండల పరిధిలోని లక్నాపూర్ ప్రాజెక్టును టూరిజం శాఖ అధికారులతో కలిసి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే గారం, లక్నాపూర్ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశాలపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో లక్నాపూర్ ప్రాజెక్టు అభివృద్ధికి రూ.4 కోట్ల నిధులు మంజూరు చేయించుకున్నామని తెలిపారు.టూరిజం శాఖ అధికారులు ప్రాజెక్టు ప్రాంతాన్ని పరిశీలించి, ఇక్కడ అవసరమైన సౌకర్యాలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధ్యయనం చేశారని చెప్పారు.2014లో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయించామని గుర్తు చేశారు.అదేవిధంగా రూ.1 కోట్ల వ్యయంతో ఆరు బోట్లను మంజూరు చేయించామని, త్వరలో మరో ఏడు బోట్లు కూడా అందుబాటులోకి రానున్నాయని వెల్లడించారు.పరిగిని టూరిజం సెంటర్‌గా అభివృద్ధి చేయడానికి పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నామని ఎమ్మెల్యే గారు తెలిపారు. రూ.50 వేల కోట్ల వ్యయంతో రీజినల్ రింగ్ రోడ్, నేషనల్ హైవే, రైల్వే లైన్ వంటి భారీ ప్రాజెక్టులు వస్తున్నాయని చెప్పారు.జాఫర్ పల్లి దగ్గర 140 ఎకరాల్లో ఎకో అర్బన్ పార్క్ పనులు, అదేవిధంగా రూ.6 వేల కోట్లతో రేడియల్ రోడ్డు, రూ.3 వేల కోట్లతో నేవీ రాడార్ స్టేషన్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని వివరించారు.కొందుర్గు--పరిగి--లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు భూ సేకరణకు రూ.587 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ అన్ని అభివృద్ధి పనులతో పరిగి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు.లక్నాపూర్ ప్రాజెక్టును ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే భారీ నిధులు మంజూరయ్యాయని, అదనంగా ఎమ్మెల్యే ఫండ్ నుంచి కూడా నిధులు కేటాయించి మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# వినియోగదారుల హక్కుల పరిరక్షణకు అధికారులు కట్టుబడి ఉండాలి

**మణుగూరు మే 27:** మణుగూరులో జాతీయ అధికారులకు డైరీల పంపిణీమణుగూరులో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు వినియోగదారుల హక్కులు, మానవ హక్కుల పరిరక్షణకు ప్రతి అధికారి కట్టుబడి పనిచేయాలని జాతీయ వినియోగదారులు ఒ మానవ హక్కుల పరిరక్షణ సమితి నాయకులు పిలుపునిచ్చారు. ప్రజలకు న్యాయం జరిగేలా ప్రభుత్వ అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ భవన్‌లో ఇటీవల నిర్వహించిన జాతీయ వినియోగదారులు ఒ మానవ హక్కుల పరిరక్షణ సమితి 22వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా బుధవారం మణుగూరులో తెలంగాణ స్టేట్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి వార్షికోత్సవ డైరీలను పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులకు అందజేశారు. మండల రెవెన్యూ అధికారి నరేష్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్, మణుగూరు సర్కిల్



ఇన్‌స్పెక్టర్ నాగబాబు, ఎస్సై నగేష్, టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ వూకంటి ప్రభాకర్, సీనియర్ జర్నలిస్ట్ పిండిగా వెంకట్‌లను సమితి సభ్యులు సత్కరించి డైరీలు అందించారు.
ఈ కార్యక్రమం తెలంగాణ స్టేట్ సెక్రటరీ ఎడెల్లి భవాని శంకర్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథులుగా రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడు మందడి సంజీవరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఒ టుడే ఫ్రీడమ్ న్యూస్ జిల్లా చీఫ్ బ్యూరో బి. ఓదేలు, ఈసంపల్లి శివకుమార్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలు తమ హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎక్కడైనా అన్యాయం జరిగినప్పుడు చట్టపరంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజంలో అవగాహన పెంపొందించడం ద్వారా వినియోగదారుల హక్కులు, మానవ హక్కుల పరిరక్షణ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు.
కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లో ఆధార్ పార్టీ సమావేశం



బర్రిం కలపాడు **మే 27:** ఈ సమావేశానికి నియోజకవర్గ ఇన్చార్జి సిహెచ్ బాలు, అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ ప్రత్యామ్నాయంగా తెలంగాణలో సామాజిక న్యాయం రావాలని ఒక నూతన పార్టీ పురుడు పోసుకుంది , స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాల కాలంలో నాలుగే నాలుగు కులాలు పరిపాలించడం జరిగింది ఈ నాలుగు కులాలు పరిపాలించడం వల్ల సంపద మొత్తం అతి కొద్ది మంది చేతిలోకి వెళ్లిపోయింది అది వికేంద్రీకరణ జరగాలంటే కేవలం ఒక ఆధార్ పార్టీ సాధ్యమవుతుంది తప్ప, మరొకటి కాదు అని స్పష్టం చేశారు ఈ పార్టీని ముందుకు తీసుకెళ్లడానికి తెలంగాణలో ఒక మార్పు రావాలని యువకులు విద్యావంతులు మేధావులు మహిళలు దీనిలో భాగస్వాములు కావాలని మరియు ముఖ్యంగా యువత ముందుకు రావాలని వారసత్వ రాజకీయాలకు చెక్కు పెట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఆధార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఈడ శేషగిరి రావు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంబోజు బుడ్డయ్య, జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ అధ్యక్షులు తదితర నాయకులు పాల్గొన్నారు

# 50% సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 27:** ములకలపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన రైతులకు పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీ కార్యక్రమంలో ములకలపల్లి పిఎసిఎస్ చైర్మన్ నడిపల్లి సునంద తో కలిసి పాల్గొన్న ములకలపల్లి పంచాయతీ సర్పంచ్ చంద్రలేఖ, ఈ కార్యక్రమంలో ఏవో అరుణ్ బాబు మాట్లాడుతూ జీలుగలు 200 క్వింటాళ్లు, జనుము 40 క్వింటాళు మరియు పిల్లి పెసర 5 క్వింటాళ్లు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపినారు. రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు ఆన్లైన్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని మరియు కావలసిన రైతులు తమ దగ్గరలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాల్సిందిగా కోరినారు. ములకలపల్లి పిఎసిఎస్ చైర్మన్ నడిపల్లి సునంద,మాట్లాడుతూ 50% సబ్సిడీపై అందిస్తున్న విత్తనాలను రైతులు అధిక సంఖ్యలో కొనుగోలు చేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు సాగు. సర్పంచ్ కోర్స చంద్ర లేఖ మాట్లాడుతూ పచ్చిరొట్టి ఎరువుల సాగు ద్వారా భూసారం పెంపొందించుకోవచ్చని మరియు రసాయనక ఎరువులు వాడకం తగ్గించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు ఎం డి జహీరుద్దీన్ , ఎ ఓ అరుణ్ బాబు, ఉప సర్పంచ్ పువ్వాల లలితారావు, ప్రముఖ రైతు నడిపల్లి నవీన్ ములకలపల్లి కాంగ్రెస్ నాయకులు పువ్వాల మంగపతి గాడి, తిరుపతిరెడ్డి శనగపాటి రవి, జుబ్బురు కేశవులు, పిఎసిఎస్ సీఈఓ, వ్యవసాయ విస్తరణ అధికారులు సుజాత, రమేష్, రజనీకాంత్, రాహుల్ మరియు రైతులు పాల్గొన్నారు

## దమ్మపేట మండలం లో పలు కార్యక్రమాలు లో పాల్గొన్నా జిల్లా భా.ర.స నాయకులు సోయం వీరభద్రం



**దమ్మపేట, మే 27 :** 1)దమ్మపేట( మండలం) దమ్మపేట పోలీస్ స్టేషన్ లో నూతనంగా పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్.ఐ) గా భాధ్యతలు స్వికరిశేచిన రాజేష్ కుమార్ ని పోలీస్ స్టేషన్ లో మర్యాద పూర్వకం గా కలిసి శాలువ కప్పి సత్కారించి,శుభాకాంక్షలు తెలియాజెసిన బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు సోయం వీరభద్రం .ఈ సంధర్భంగ సోయం వీరభద్రం మట్లాడుతు ఏజెన్సీ ప్రాంతం లో ఉన్నా దమ్మపేట మండలం లో పోలీస్ స్టేషన్ లో అనేక రకాల సమస్యలు మీ ధృస్టికి వస్తాయిా వాటినీ సత్వరంగా పరిష్కారించి భాద్యులకు న్యాయం చేయాలని,అధే విధముగా దమ్మపేట మండలం ఆంధ్ర సరిహద్దు ప్రాంతం లో ఉన్నశీధున శాంతిభద్రతల విషయశీ లో కీలక భూమిక పోషిశీచాలీ అని సోయం వీరభద్రం అన్నారు2)దమ్మపేట( మండలం) నల్లకుంట గ్రామం లో మాజీ ఎంపీటీసీ వూకే చందర్ రావు-కుమారి దంపతుల కుమారుడు మేటి రాజు జీవనకుమారి ల పరిశుద్ధ వివాహం కి హాజరు అయ్యి నూతన వధువరులను ఆశీర్వధించి,వివాహ శుభాకాంక్షలు తెలియాజేసాను
3)దమ్మపేట మండలం మోండివర్రే ((గ్రామం) లో సోరకాయల. రమేష్ దశదినకర్మలకు హాజరు అయ్యి చిత్రపటానికీ పుష్పాంజలి ఘటిశీచానుఈ కార్యక్రమం లో కొమ్ముగుడెం సర్పంచ్ సోయం సత్యవతి -సత్యనారాయణ,సోయం వెంకన్నబాబు ,వూకే నరసింహారావు వాడే వెంకటేష్,సోరకాయల రాంబాబు తధితరులు పాల్గొన్నారు

# సేవా రంగంలో వీరణాల నాగు మానవత్వం.. ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సాయం

**అశ్వారావుపేట, మే 27:** బాధితులకు దాతల సహకారంతో ఆర్థిక సాయం అందిస్తున్న వీరణాల నాగు అవసరమైన చోట ముందుండి సహాయం అందిస్తూ సేవాభావం చాటుతున్న నాగు దేగల రాము సహకారంతో అత్యవసర రక్తదాన సేవలు"మనిషికి మనిషే తోడు" అనే భావనతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న నాగుఅశ్వారావుపేట మండలం ఆసుపాక గ్రామానికి చెందిన ప్రముఖ ఆటో మెకానిక్ వీరణాల నాగు తన సేవా కార్యక్రమాలతో ప్రజల ప్రశంసలు అందుకు ంటున్నారు. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవాలనే ఉద్దేశంతో బాధి తులకు దాతల సహకారాన్ని సమీకరించి, వారికి అవసరమైన సమయంలో అండగా నిలుస్తున్నారు. ప్రమాదాలు, అనారోగ్యాలు, అగ్ని ప్రమాదాలు వంటి విపత్కర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు స్వయంగా ముందుండి దాతల ద్వారా సహాయం అందించడం వీరణాల నాగు ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. ఎవరైనా ఆపదలో ఉన్నారని తెలిసిన వెంటనే స్పందించి, సోషల్ మీడియా స్టేటస్‌లు, స్నేహితులు మరియు పరిచయాల ద్వారా విరాళాలు సేకరించి బాధితులకు అందజేస్తున్నారు. కుడిచేయి కోల్పోయిన మహిళకు లక్ష రూపాయల సహాయంఆటో మరియు ట్రాక్టర్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కుడిచేయిని కోల్పోయిన ఓ నిరుపేద మహిళ చికిత్స కోసం దాతల సహకారంతో సుమారు రూ.1 లక్ష సేకరించి అందజేశారు. ఈ సాయం బాధిత కుటుంబానికి ఎంతో ఊరటనిచ్చిందని స్థానికులు తెలిపారు.
గాయపడిన యువకుడికి రూ.75 వేల ఆర్థిక అండ
చెట్టుపై నుంచి కిందపడి తీవ్ర గాయాలపాలైన ఓ యువకుడి



చికిత్స కోసం దాతల ద్వారా రూ.75 వేల సహాయం అందేలా నాగు కృషి చేశారు. ఆసుపత్రి ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబానికి ఈ సాయం ఎంతో ఉపయోగపడింది.

**- అగ్ని ప్రమాద బాధితురాలికి తక్షణ సహాయం**
అగ్ని ప్రమాదంలో ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో ఇబ్బందులు పడుతున్న ఓ మహిళకు అత్యవసర అవసరాల కోసం దాతల సహకారంతో రూ.7 వేల సాయం అందించారు.
అనారోగ్యంతో బాధపడుతున్న బాలుడికి అండ
కలుషిత ఆహారం కారణంగా తీవ్ర అనారోగ్యానికి గురైన ఓ బాలుడి వైద్య ఖర్చుల కోసం దాతల ద్వారా రూ.30 వేల సహాయం అందించారు. బాలుడి కుటుంబ సభ్యులు నాగుకు కృతజ్ఞతలు తెలిపారు. కామయ్యపాలెం మహిళకు దాతల సహాయంకామయ్యపాలెం గ్రామానికి చెందిన ఓ మహిళ అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతుండగా, దాతల సహకారంతో రూ.10,100 సేకరించి అందజేశారు. రక్తదానంలోనూ ముందుండే సేవాభావంఆర్థిక సహాయంతో పాటు రక్తదాన కార్యక్రమాల్లో కూడా వీరణాల నాగు చురుకుగా వ్యవహరిస్తున్నారు. నియోజకవర్గ పరిధిలో ఎవరికైనా అత్యవసరంగా రక్తం అవసరమైతే, దేగల రాము సహకారంతో వెంటనే స్పందించి అవసరమైన బ్లడ్ గ్రూప్‌ను ఏర్పాటు చేస్తూ పలువురి ప్రాణాలను కాపాడుతున్నారు. ఆసుపాక పాఠశాల అభివృద్ధికి నాగు, కరీం కృషిఆసుపాక పాఠశాలలో వసతుల కొరతను గమనించిన నాగు, కరీం గ్రామస్తులు మరియు దాతలను సమన్వయం చేసి సుమారు రూ.4 లక్షల విరాళాలను సేకరించారు. ఈ నిధులతో పాఠశాల క్రీడా మైదానాన్ని మట్టితో చదును చేయించి ఆటలకు అనువుగా తీర్చిదిద్దడమే కాకుండా, విద్యార్థుల తాగునీటి అవసరాల కోసం కొత్త మోటార్‌ను బిగించి, ఆవరణలో వాటర్ టాప్‌లను ఏర్పాటు చేయించారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం స్టేజ్ సౌకర్యాన్ని కూడా మెరుగుపరిచారు. ఈ సందర్భంగా వీరణాల నాగు మాట్లాడుతూ,"నాపై నమ్మకం ఉంచి నేను స్టేటస్ పెట్టిన వెంటనే స్పందిస్తున్న దాతలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. బాధితులు మరియు దాతల మధ్య వారధిలా ఉండటం నాకు ఎంతో ఆనందంగా ఉంటుంది" అని తెలిపారు. స్వయంగా డబ్బులు ఇవ్వకపోయినా, అవసరమైన సమయంలో ముందుండి దాతలను సమీకరించి బాధితులకు సహాయం అందించడం ద్వారా వీరణాల నాగు మానవత్వాన్ని చాటుకుంటున్నారు. ఆయన సేవా తత్వాన్ని అశ్వారావుపేట మండల ప్రజలు, యువత మరియు పలువురు ప్రముఖులు అభినందిస్తున్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



బర్రిం కలపాడు **మే, 27:** సీఎం సహాయ నిధి పథకం నిరుపేద కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తోందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. బుధవారం బర్రిం కలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 23 మంది లబ్ధిదారులకు సుమారు రూ.14.81 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందలేని పేద కుటుంబాలకు సీఎం సహా యనిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం సహాయనిధి ఒక భరోసాగా మారిందన్నారు. పోలవరం నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు

# ప్రజాస్వామ్య విలువలను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

నేడు ఒకరిని అరెస్టు చేస్తే 'నాకేమీ కాదులే' అనుకుంటే, రేపు వరుసగా అందరిపైనా అదే పని చేస్తారు. ప్రతిఘటించి, ప్రశ్నించి, ప్రజల పక్షాన నిలబడి పని చేస్తే కన్నెత్తి చూడలేరు. అంతిమ లక్ష్యం కూడా అదే కదా! ప్రపంచంలోనే అత్యున్నత స్థాయి, విస్తృతమైన రాజ్యాంగం కలిగి, ప్రజాస్వామిక విలువలకు ప్రతిరూపమని భావించబ డుతున్న భారత రాజకీయ చరిత్రలో.. ఆచరణలో ఇటీవల కాలంలో ప్రజాస్వామ్య విలువలు తెల్లబోతున్నాయి. రాజ్యం పరంగా, పెట్టుబడిదారీ వర్గం పరంగా, భారతదేశంలో నిలువెల్లా పెనవేసుకొని ఉన్న కులమతాల కోణంలో హింస, వివక్ష, అణచివేత రాజ్యమేలుతున్నాయి. ప్రజాస్వామ్య విలువలను అపహాస్యం చేయడం, హక్కుల కోసం చేసే పోరాటాలను తుంగలో తొక్కడం ఆనవాయితీగా మారిపోయింది.
న్యాయవ్యవస్థ ఎంతో బలమైన రీతిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కూడా అవసరమైతే శాసించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అలాంటి న్యాయ వ్యవస్థను కూడా భయపెట్టడానికి వెనుకాడని రాజకీయ యంత్రాంగం ఈ దేశంలో ఉందని మేధావులు, విశ్లేషకులు అభిప్రాయపడుతున్నప్పుడు.. ఇక సాధారణ ప్రజలకు, ప్రజాస్వామ్య శక్తులకు రక్షణ ఎలా ఉంటుంది? వివక్ష, వంచన ఏ రూపంలో కొనసాగినా ప్రతిఘటించడానికి ప్రజలు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు, అది సహజం కూడా. విద్య, సంస్కృతి, విలువలు ఆ పోరాట చైతన్యాన్ని అందించడంలో కీలక భూమిక పోషిస్తాయి. సంపద కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకరించబడకూడదని ఆదేశిక సూత్రాలలో పొందుపరుచుకున్నాం. కానీ ఆచరణలో మాత్రం దేశ సంపదలో 40 శాతం ఒక్క శాతం మంది పెట్టుబడిదారుల చేతుల్లోనే బందీ అవుతోంది. రాజ్యాంగానికి, ఆచరణకు ఉన్న ఈ తేడాను ఇప్పటికీ పసిగట్టకపోతే ఎలా? ప్రజలను కంటిపాపల్లా కాపాడుతూ పరిపాలన చేస్తామని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిన పాలకవర్గాలు, అధికారం దక్కిన తర్వాత ఐదేళ్ల వరకు ఆ వైపు కన్నెత్తి చూడవు. ఈ రకంగా ఉల్లంఘనలకు పాల్పడుతూ, పెట్టుబడిదారులను రక్షిస్తూ, బ్యాంకులను ముంచిన ఎగవేతదారులకు ప్రోత్సాహాన్ని అందిస్తూ ఉంటే.. సామాన్య ప్రజానీకానికి ఈ దేశంలో రక్షణ ఎక్కడుంటుంది? అన్ని పార్టీలదీ అదే ధోరణి: ఒక రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన చట్టాలు ప్రజాస్వామ్యబద్ధంగా ఉన్నాయా లేదా ప్రజల హక్కులకు విఘాతం కలిగించేలా ఉన్నాయా అని ఆలోచించే బాధ్యత ప్రతిపక్షాలకు ఉంటుంది కదా! కానీ, సకాలంలో ఆలోచించి ప్రతిఘటించక, అన్ని రాజకీయ పార్టీలు కూడా ఒకే తానులోని ముక్కల వలె సర్దుకుపోతున్నాయి. ఆ పార్టీ దిగి ఈ పార్టీ రాగానే మళ్లీ అధికారాన్ని చలాయించడానికి, నియంతృత్వాన్ని కొనసాగించడానికి ఏమాత్రం వెనుకడుగు వేయడం లేదు. పాలనలో ఏమాత్రం తేడా లేకుండా, ఒకే మూసలో పోసినట్లుగా ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తున్నారు. ప్రజాస్వామ్య శక్తులను అణచివేస్తూ.. పత్రికలు, మీడియా, రచయితలు, కవులు, కళాకారులు, మేధావులు, జర్నలిస్టులు నోరు మెదపకుండా చేసే ప్రయత్నం ముమ్మరంగా కొనసాగుతున్నప్పుడు, ఈ దేశం ప్రజాస్వామ్య దేశం ఎలా అవుతుంది? ప్రజాస్వామ్యానికి మనం ఇచ్చుకున్న నిర్వచనాన్నయినా మార్చాలి, లేదంటే పరిపాలనలో మౌలిక మార్పులకైనా సిద్ధపడాల్సిన అవసరం ఉంది కదా! పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడిని అధికార పక్షం ఒక ప్రమాదకారిగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం.. సామాన్య ప్రజానీకానికి ఏ రకమైన భరోసాను ఇస్తుంది? దీని వెనుక ఉన్న వాస్తవాలను ఆలోచిస్తే ఒళ్ళు గగుర్పొడుస్తుంది. వాక్ స్వాతంత్ర్యం అంటే ప్రధానికి, రాష్ట్రపతికి మరియు సామాన్య మానవునికి కూడా ఒకే రకమైన



స్వేచ్ఛ ఉంటుందనే కదా అర్థం. అలాంటప్పుడు తన భావాన్ని వ్యక్తం చేయడానికి, అనుమానాలను నివృత్తి చేసుకోవడానికి, హక్కులను సాధించుకోవడానికి, ప్రభుత్వాలను ఆలోచింపజేయడానికి సామాన్యుల నుండి అసామాన్యుల వరకు వేసే ప్రతి అడుగు, అడిగే ప్రతి ప్రశ్న ప్రభుత్వానికి వ్యతిరేకమైనదిగా తోచినప్పుడు.. ఇక ప్రజల మనుగడ ఎలా సాధ్యం? కనీస సౌకర్యాలకు నోచని అశేష పేద, మధ్యతరగతి, ఆదివాసి, విభిన్న వర్గాల వారు తమ ఆకలిని, ఆరాటాన్ని ప్రశ్నించి అడగకుండానే పాలకులు పంచిపెట్టగలరా? అది చరిత్రలో ఎక్కడైనా సాధ్యమైందా?
స్వాతంత్ర్య పోరాటంలో దేశాన్ని సాధించుకోవడానికి ఎందరో అమరులైతే గానీ స్వేచ్ఛ నిజరూపం దాల్చలేదు. ఆ తర్వాత అనేక ప్రాంతీయ పోరాటాలు, రైతు ఉద్యమాలు, తెలంగాణలో జరిగిన సాయుధ పోరాటం, రాష్ట్ర ఆవిర్భావాల కోసం జరిగిన ప్రజా పోరాటాలు.. సమానత్వం, స్వేచ్ఛ, ఆస్తుల పంపిణీ, పేదరిక నిర్మూలన కోసం జరిగాయి. అవన్నీ క్రమంగా పాలకులను ఆలోచింపజేశాయి. ఆ పోరాటాల పరిణామక్రమమే నేటి ఆర్థిక స్వావలంబన, దేశాభివృద్ధి కాదా? నాడే ప్రశ్నించకుండా ఉంటే స్వాతంత్ర్యం వచ్చేదా? తెలంగాణలో సాయుధ పోరాటం లేకుంటే భూస్వామ్య వ్యవస్థ ముసుగులో కొనసాగిన నిజాం రాచరిక పాలన అంతమయ్యేదా? అనేక రాష్ట్రాలు ఏర్పడడానికి జరిగిన పోరాటాలను కేవలం 'ప్రతిఘటన' అని అణచివేసి ఉంటే కొత్త రాష్ట్రాలు సాకారమయ్యేవా? సుమారు నాలుగు దశాబ్దాలుగా సాగిన తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం పురుడు పోసుకోకుంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేదా? దీన్నిబట్టి ప్రతి చోటా ప్రతిఘటన, ప్రశ్న, విమర్శ, వ్యూహం, హక్కుల కోసం ఆరాటం, పోరాటం అనివార్యమని అర్థమవుతూనే ఉంది కదా!

## చరిత్ర సృష్టించిన కోహ్లీ..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ క్వాలిఫయర్-1 మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రన్ మెషీన్ విరాట్ కోహ్లీ సరికొత్త ప్రపంచ రికార్డుతో చరిత్ర సృష్టించాడు. గుజరాత్ టైటాన్స్‌తో జరుగుతున్న ఈ హై-వోల్టేజ్ పోరులో కోహ్లీ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో చెలరేగి, లీగ్ చరిత్రలోనే అత్యంత అరుదైన మైలురాయిని అధిగమించి క్రికెట్ ప్రపంచాన్ని మరోసారి తన వైపు తిప్పుకున్నాడు.

ధర్మశాల పిచ్‌పై కింగ్ కోహ్లీ విశ్వరూపం..

ధర్మశాల వేదికగా జరుగుతున్న ఈ కీలకమైన ప్లేఆఫ్ మ్యాచ్‌లో పిచ్ బ్యాటింగ్‌కు అంత సులభంగా ఏమీ లేదు. ఒకవైపు గుజరాత్ బౌలర్లు నిప్పులు చెరుగుతుంటే, మరోవైపు బెంగళూరు ఓపెనర్ విరాట్ కోహ్లీ మాత్రం తనదైన శైలిలో విరుచుకుపడ్డాడు. ప్రత్యర్థి బౌలర్లు కాగిసో రబడా, మహ్మద్ సిరాజ్, జేసన్ హోల్డర్ లపై ఎదురుదాడికి దిగుతూ మైదానం నలుమూలలా అద్భుతమైన షాట్లతో అలరించాడు. కేవలం 25 బంతుల్లోనే 43 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ ఆడి జట్టుకు భారీ పునాదిని వేశాడు. చివరకు హోల్డర్ బౌలింగ్‌లో అవుట్ అయినప్పటికీ, వెళ్తూ వెళ్తూ ఐపీఎల్ సామ్రాజ్యంలో ఎవరికీ సాధ్యంకాని ఒక మహా రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు.

కేఎల్ రాహుల్ రికార్డు బద్దలు.. సరికొత్త ప్రపంచ రికార్డు.ఈ మ్యాచ్‌లో సాధించిన పరుగులతో విరాట్ కోహ్లీ, లీగ్ చరిత్రలో



వరుసగా నాలుగు సీజన్లలో (2023, 2024, 2025, 2026) 600కు పైగా పరుగులు సాధించిన మొట్టమొదటి బ్యాటర్‌గా ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఇప్పటివరకు ఈ రికార్డు కేఎల్ రాహుల్ పేరిట సంయుక్తంగా ఉండేది. రాహుల్ గతంలో 2020, 2021, 2022 సీజన్లలో వరుసగా మూడు సార్లు ఈ ఘనత సాధించగా, తాజాగా కోహ్లీ ఆ రికార్డును అధిగమించి ఒంటరిగా అగ్రస్థానానికి చేరుకున్నాడు. టీ20 ఫార్మాట్‌లో తన ఆటతీరుపై విమర్శలు చేసిన వారందరికీ ఈ రికార్డుతో కోహ్లీ బ్యాట్ తోనే సమాధానం చెప్పాడు.అప్రతిహతంగా సాగుతున్న పరుగుల జాతర..ఈ 2026 సీజన్‌లో విరాట్ కోహ్లీ ఆరంభం నుంచే భీకరమైన ఫామ్‌లో ఉన్నాడు. లీగ్ దశలోనే ఒక సెంచరీ, నాలుగు హాఫ్ సెంచరీలతో బెంగళూరు జట్టును ఒంటిచేత్తో ప్లేఆఫ్స్ చేర్చిన కోహ్లీ, అత్యధిక పరుగులు చేసిన టాప్ బ్యాటర్లలో ఒకడిగా నిలిచాడు. క్వాలిఫయర్-1 వంటి ఒత్తిడితో కూడిన మ్యాచ్‌లోనూ జట్టును ముందుండి నడిపించి తనలోని అసలైన ఛాంపియన్‌ను మరోసారి




## ఐపీఎల్ హిస్టరీలో అత్యంత చెత్త రికార్డు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 క్వాలిఫయర్-1 మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ యువ బ్యాటర్ సాయి సుదర్శన్ ఎవరూ కోరుకోని ఒక విచిత్రమైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన ఈ చారిత్రాత్మక పోరులో అతడు అవుటైన విధానం క్రికెట్ ప్రపంచంలోనే కాకుండా సామాజిక మాధ్యమాలలోనూ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.ధర్మశాల వేదికగా పునరావృతమైన విచిత్ర చరిత్ర..ధర్మశాలలోని అందమైన మైదానంలో బెంగళూరు నిర్దేశించిన కొండంత లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో గుజరాత్ జట్టు తీవ్ర ఒత్తిడికి లోనైంది. ఈ క్రమంలోనే క్రీజులో నిలదొక్కుకునేందుకు ప్రయత్నిస్తున్న యువ ఓపెనర్ సాయి సుదర్శన్ దురదృష్టవశాత్తు హిట్ వికెట్‌గా వెనుతిరిగాడు. షాట్ ఆడే ప్రయత్నంలో నియంత్రణ కోల్పోయి తన బ్యాట్ వికెట్లను తాకడం వల్ల అతడు అవుట్ కావాల్సి వచ్చింది. ఐపీఎల్ సుదీర్ఘ చరిత్రలో ఒకే ఒక బ్యాటర్ రెండుసార్లు ఈ విధంగా అవుట్ కావడం ఇదే ప్రథమం. దాంతో లీగ్ చరిత్రలో ఈ అప్రతిష్టను మూటగట్టుకున్న ఏకైక ఆటగాడిగా సాయి సుదర్శన్ రికార్డు పుటల్లోకి ఎక్కాడు.మొదటిసారి ముంబైపై.. ఇప్పుడు బెంగళూరుపై..సాయి సుదర్శన్ కెరీర్‌లో ఈ తరహా ఘోర పరాభవం ఎదురుకావడం ఇది మొదటిసారి కాదు. గతంలో 2022 సీజన్ లో ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబైలోని బ్రబౌర్న్ మైదానంలో అతడు తొలిసారి హిట్ వికెట్‌గా అవుటయ్యాడు. మళ్లీ ఇన్నాళ్లకు, అంటే 2026 సీజన్ అత్యంత కీలకమైన క్వాలిఫయర్-1 మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై అదే తప్పును పునరావృతం చేశాడు. ప్లేఆఫ్స్ లాంటి కీలకమైన మ్యాచ్‌లో ఇలాంటి దురదృష్టకర రీతిలో పెవిలియన్ చేరడం గుజరాత్ టైటాన్స్ విజయ అవకాశాలను తీవ్రంగా దెబ్బతీసింది.ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత అరుదైన అవుట్..క్రికెట్ ఆటలో హిట్ వికట్ అనేది చాలా అరుదుగా జరిగే సంఘటన. ఐపీఎల్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు పందొమ్మిది సీజన్లలో కేవలం 19 సార్లు మాత్రమే బ్యాటర్లు ఈ పద్ధతిలో అవుట్ అయ్యారు. ప్రపంచ స్థాయి దిగ్గజ బ్యాటర్లు సైతం తమ కెరీర్‌లో ఒకటి కంటే ఎక్కువసార్లు ఇలా వికెట్లపై పడి అవుట్ కాలేదు. కానీ సాయి సుదర్శన్ మాత్రం తన చిన్న కెరీర్‌లోనే రెండుసార్లు ఈ విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొని క్రికెట్ విశ్లేషకులను సైతం ఆశ్చర్యపరిచాడు.క్రికెట్‌లో అదృష్టం, దురదృష్టం అనేవి ఎప్పుడు ఏ రూపంలో వస్తాయో ఊహించడం కష్టం. సాయి సుదున్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబైలోని బ్రబౌర్న్ మైదానంలో అతడు తొలిసారి హిట్ వికెట్‌గా అవుటయ్యాడు. మళ్లీ ఇన్నాళ్లకు, అంటే 2026 సీజన్ అత్యంత కీలకమైన క్వాలిఫయర్-1 మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై అదే తప్పును పునరావృతం చేశాడు. ప్లేఆఫ్స్ లాంటి కీలకమైన మ్యాచ్‌లో ఇలర్శన్ ఎంతో ప్రతిభావంతుడైన ఆటగాడు అయినప్పటికీ, ఈ అరుదైన 'హిట్ వికెట్' రికార్డు అతడి కెరీర్‌లో ఒక మాయని మచ్చగా మిగిలిపోనుంది. ఈ పరాభవం నుంచి పాఠాలు నేర్చుకుని రాబోయే మ్యాచ్‌లలో అతడు మరింత జాగ్రత్తగా ఆడతాడని అభిమానులు ఆశిస్తున్నారు.

## చరిత్రలోనే సంచలనం.. తోపు రికార్డ్‌ను బద్దలు కొట్టిన డేంజరస్ ప్లేయర్..!



ఐపీఎల్ 2026 సీజన్ అత్యంత రసవత్తర ఘట్టానికి చేరుకుంది. క్వాలిఫైయర్-1 పోరులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ), గుజరాత్ టైటాన్స్ (+ు) జట్లు తలపడుతుండగా, మైదానంలో ఒక అద్భుతమైన చారిత్రాత్మక రికార్డు నమోదైంది. గుజరాత్ టైటాన్స్ స్పీడ్‌స్టర్ కాగిసో రబాడ తన సంచలన బౌలింగ్‌తో ఐపీఎల్ చరిత్రలోనే ఎవరికీ సాధ్యంకాని సరికొత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ముల్లన్‌పూర్‌లో రబాడ మైలురాయి.. షమీ రికార్డు బద్దలు!చండీగఢ్‌లోని ముల్లన్‌పూర్ స్టేడియం వేదికగా జరుగుతున్న ఈ కీలక నాకౌట్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ టాస్ గెలిచి ముందుగా ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. అయితే, ఆర్‌సీబీ ఇన్నింగ్స్ ప్రారంభంలోనే గుజరాత్ పేసర్ కాగిసో రబాడ పవర్‌ప్లేలో కోలుకోలేని దెబ్బ కొట్టాడు. ఈ క్రమంలోనే ఐపీఎల్ చరిత్రలో ఒకే సీజన్ పవర్‌ప్లేలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా రబాడ చరిత్ర సృష్టించాడు.ఇంతకుముందు 2023 సీజన్‌లో మహమ్మద్ షమీ పవర్‌ప్లే ఓవర్లలో 17 వికెట్లు పడగొట్టి అగ్రస్థానంలో ఉండగా.. తాజాగా రబాడ ఈ సీజన్ పవర్‌ప్లేలోనే 18వ వికెట్ ఖాతాలో వేసుకుని షమీ రికార్డును అధిగమించాడుఈ అద్భుత ప్రదర్శనతో రబాడ ఈ సీజన్‌లో మొత్తం 25 వికెట్లతో పర్పుల్ క్యాప్ రేసులో అగ్రస్థానానికి దూసుకెళ్లాడు. ఆర్‌సీబీ బౌలర్ భువనేశ్వర్ కుమార్ ప్రస్తుతం రెండో స్థానంలో ఉన్నాడు. వెంటకటేష్ అయ్యర్ రూపంలో తొలి దెబ్బ..ఆర్‌సీబీ ఇన్నింగ్స్ ప్రారంభించడానికి విరాట్ కోహ్లీతో కలిసి వెంకటేష్ అయ్యర్ బరిలోకి దిగాడు. ఈ జోడి 12 బంతుల్లో 21 పరుగులు జోడించి మంచి ఆరంభాన్ని ఇచ్చే ప్రయత్నం చేసింది. ముఖ్యంగా అయ్యర్ 7 బంతుల్లోనే 19 పరుగులు చేసి ప్రమాదకరంగా మారుతున్నట్లు కనిపించాడు. అయితే రెండో ఓవర్ చివరి బంతికి రబాడ వేసిన షార్ట్ పిచ్ డెలివరీని పుల్ చేయడానికి ప్రయత్నించిన అయ్యర్ టైమింగ్ మిస్సయ్యాడు. మిడ్-ఆఫ్ దిశగా గాల్లోకి లేచిన బంతిని కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అద్భుతమైన రన్నింగ్ క్యాచ్‌గా అందుకు్న్నాడు. అంతకుముందు బంతికే సిక్స్ బాదిన అయ్యర్, రబాడ వ్యూహానికి చిక్కి పెవిలియన్ చేరాల్సి వచ్చింది.

## అంతర్జాతీయంగా తగ్గినా, దేశీయంగా పెరిగిన బంగారం ధరలు! ఇవాళ్టి పసిడి ధర ఎంతంటే..?



ఇరాన్‌లో అమెరికా సైనిక చర్యలు తీవ్రతరం కావడంతో ముడి చమురు ధరలు ఒక్కసారిగా ఆకాశాన్నంటాయి. ఈ పరిణామం ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణ భయాలను మళ్లీ రేకెత్తించింది. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయ డానికి సెంట్రల్ బ్యాంకులు వడ్డీ రేట్లను దీర్ఘకాలం పాటు అధికంగానే కొనసాగించవచ్చ ్చనే అంచనాలతో మంగళవారం (మే 26) మార్కెట్లో బంగారం ధరలు క్షీణించాయి. సాధారణంగా బంగారం ద్రవ్యోల్బణానికి రక్షణగా నిలిచినప్పటికీ, వడ్డీ రేట్లు పెరిగితే రాబడి లేని ఈ లోహంపై ఒత్తిడి పెరుగుతుంది.అంతర్జాతీయ మార్కెట్లో 0049 +మీ సమయానికి, స్పాట్ గోల్డ్ 0.6% క్షీణించి ఔన్సుకు ఏ4,544.33 వద్ద ట్రేడవుతోంది. అయితే, జూన్ డెలివరీకి సంబంధించిన యూ.ఎస్. గోల్డ్ ఫ్యూచర్స్ స్వల్పంగా 0.5% పెరిగి ఏ4,545.60కి చేర ుకున్నాయి. ఇరాన్‌పై అమెరికా దాడుల నేపథ్య ంలో ఆసియా ట్రేడింగ్ ప్రారంభంలో బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ దాదాపు 2% పెరిగాయి. అయినప్పటికీ భారతదేశంలో ఈరోజు (మంగళవారం, మే 26) బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మార్పులు, డాలర్ విలువ తగ్గడం వంటి కారణాల వల్ల దేశీయంగా పసిడి రేట్లు ఈరోజు సానుకూలంగా కదిలాయి.

హైదరాబాద్ సహా దేశంలోని ప్రధాన నగరాల్లో నేటి ధరల వివరాలు:22 క్యారెట్ల బంగారం: 10 గ్రాముల ధర రూ. 1,46,110గా ఉంది. 24 క్యారెట్ల బంగారం: 10 గ్రాముల ధర రూ.1,59,390 వద్ద కొనసాగుతోంది.

నిన్నటితో పోలిస్తే ధరల్లో స్వల్ప పెరుగుదల కనిపించింది. అయితే, ఈ ధరలు జీఎస్టీ (+ూ), మేకింగ్ ఛార్జీలు కలపకముందువని, మీ స్థానిక జ్యువెలరీ దుకాణాల్లో తుది ధరలు కొంత మారవచ్చని గమనించగలరు.గోల్డ్ ప్రియులకు తీపికబురు అందింది. బంగారం ధరలు ఒక్కసారిగా తగ్గుముఖం పట్టాయి. మంగళవారం ధరలు ఉన్నట్లుండి పడిపోయాయి. సోమవారం ధరలు పెరగ్గా.. ఇవాళ తగ్గడంతో బంగారం ప్రియులు ఊరట చెందుతున్నారు. ఇక వెండి ధరలు కూడా డౌన్ అయ్యాయి. ఈ తగ్గింపు తర్వాత ప్రస్తుతం దేశంలోని వివిధ ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయనేది ఒకసారి చూద్దాం.హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,58,890 వద్ద కొనసాగుతోండగా.. నిన్నటితో పోలిస్తే రూ.490 పతనమయ్యాయి. ఇక 22 క్యారెట్ల రేటు రూ.1,45,650 వద్ద ఉండగా.. ఇవాళ ఒక్కరోజే రూ.450 మేర పడిపోయాయి. ఇక విజయవాడ, విశాఖపట్నంలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

ఇదిలావుంటే యుద్ధాన్ని ముగించేందుకు ఇరాన్ ప్రతినిధులు ఖతార్‌లో చర్చలు జరుపుతున్నప్పటికీ, తక్షణ పురోగతిపై వాషింగ్టన్, టెహ్రాన్ అంచనాలను తగ్గించాయి. జవీజు ఫెడ్‌వాచ్ టూల్ ప్రకారం, ఈ ఏడాది డిసెంబర్ నాటికి యూ.ఎస్. ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచే అవకాశం 54% వరకు ఉందని మార్కెట్లు భావిస్తున్నాయి. బంగారంతో పాటు ఇతర విలువైన లోహాలు కూడా నష్టాల్లో పయనించాయి. స్పాట్ వెండి 0.8% తగ్గి ఔన్సుకు ఏ77.42కు చేరింది. అలాగే ప్లాటినం ఏ1,958.18 వద్ద, పల్లాడియం ఏ1,389.68 వద్ద క్షీణతను నమోదు చేశాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితి, ఫెడ్ నిర్ణయాలు రాబోయే రోజుల్లో మార్కెట్ గమనాన్ని శాసించనున్నాయి.

## ఇంటర్నెట్ వాడే వారికి షాకింగ్ న్యూస్ పెరగనున్న ధరలు

ఇంటర్నెట్ వినియోగంపై పన్ను విధించడం గురించిన చర్చలు మరోసారి తీవ్రమయ్యాయి. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల నుండి ఆదాయాన్ని పెంచుకోవడానికి అనేక దేశాల ప్రభుత్వాలు డిజిటల్ సేవలపై పన్ను విధించాలని యోచిస్తున్నాయి. ఇంటర్నెట్ లేదా డిజిటల్ సేవలపై అదనపు పన్నులు విధిస్తే, అది వినియోగదారులపై నేరుగా ప్రభావం చూపుతుంది. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వీడియో వంటి వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌ల సబ్‌స్క్రిప్షన్‌లు మరింత ఖరీదైనవిగా మారవచ్చు. అంతేకాకుండా మొబైల్ డేటా, బ్రాడ్‌బ్యాండ్ ప్లాన్ ధరలపై కూడా ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. అయితే, ప్రభుత్వాలు సాధారణ వినియోగదారులపై భారం పడకుండా ఉండేందుకు ప్రయత్నిస్తాయని, తరచుగా పన్నులను పెద్ద టెక్ కంపెనీలపైనే కేంద్రీకరిస్తాయని నిపుణులు అంటున్నారు. అందువల్ల మొత్తం మీద ఇంటర్నెట్ మరింత ఖరీదైనదిగా మారుతుందా లేదా అనేది ప్రభుత్వ తుది విధానాలు, నిబంధనలపై ఆధారపడి ఉంటుంది.అయితే భారతదేశంలో మొబైల్ డేటా వినియోగంపై కొత్త పన్ను విధించే ప్రతిపాదనపై ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన టెలికాం రంగ సమీక్షా సమావేశంలో ఈ కీలక అంశం చర్చకు వచ్చింది. ఆర్థిక సంవత్సరం 2025లో దేశంలో




దాదాపు 29 బిలియన్ జీబీ డేటా వినియోగం జరిగిందని డేటా గణాంకాలు చెబుతున్నాయి. ఒకవేళ ప్రతి జీబీపై రూ.1 పన్ను విధించినట్లయితే ప్రభుత్వం దాదాపు రూ.న22,900 కోట్ల వేస్తున్నారు.ప్రస్తుతం మొబైల్ రీఛార్జిలపై 18% జీఎస్టీ అమలులో ఉంది. డేటా వినియోగంపై పన్ను విధిస్తే ఇది వినియోగదారులకు "రెట్టింపు దెబ్బ" అవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పన్ను ప్రతిపాదన వెనుక రెండు ప్రధాన లక్ష్యాలు ఉన్నాయి: ఒకటి ప్రభుత్వానికి ఆదాయాన్ని పెంచడం, మరొకటి యువత, పిల్లలలో పెరుగుతున్న స్క్రీన్ అడిక్షన్ సమస్యను నియంత్రించడం. అయితే, డేటా వినియోగంపై పన్ను విధించడం సాంకేతికంగా పెద్ద సవాలు అని, దీనిని అమలు చేయడం కష్టమని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీనివల్ల దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, స్టార్టప్‌లు కూడా దెబ్బతినే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (ఋూ)కు సెప్టెంబర్ 30 నాటికి ఈ అంశంపై పూర్తి నివేదిక సమర్పించమని ఆదేశాలు జారీ అయ్యాయి.

## క్రెడిట్ కార్డు వాడుతున్నారా..? ఒక్కసారి ఇలా చేస్తే మీ డబ్బులు ఆదా

ఇటీవల ఎవరి చేతుల్లో చూసినా క్రెడిట్ కార్డు కనిపిస్తుంది. ఆర్థిక అవసరాల దృష్ట్యా ఇటీవల వీటి వినియోగం పెరిగిపోయింది. అయితే కొంతమంది ఎలా పడితే అలా వాడి అప్పుల పాలవుతున్నారు. కానీ కొన్ని చిట్కాలు పాటించడం వల్ల క్రెడిట్ కార్డు ద్వారా డబ్బులు ఆదా చేసుకోవచ్చు. అనేక ఆఫర్లు, డిస్కౌంట్లు, రివార్డ్ పాయింట్లు వంటివి ఉపయోగించుకోవడం వల్ల ఈ కార్డుల ద్వారా డబ్బులు ఆదా చేసుకోవచ్చు. వీటి ద్వారా డబ్బులు ఎలా ఆదా చేసుకోవాలనే కొన్ని ట్రిక్స్ ఇప్పుడు చూద్దాం.

మీ అవవసరాలకు తగ్గట్లు ఎంచుకోండి

మీ అవసరాలు, ఖర్చులకు తగ్గట్లు ఏ క్రెడిట్ కార్డు తీసుకోవాలనేది నిర్ణయించుకోవాలి. మీరు ఇంట్లో నిత్యావసర సరుకుల కోసం ఎక్కువ ఖర్చు చేస్తుంటే వాటిపై ఎక్కువ ఆఫర్లు,




డిస్కౌంట్స్, రివార్డ్ పాయింట్స్, క్యాష్‌బ్యాక్ ఇచ్చే క్రెడిట్ కార్డును ఎంచుకోండి. దీని వల్ల నిత్యావసర సరుకులపై మీకు అయ్యే ఖర్చు ఆదా చేసుకోవచ్చు. ఇక దుస్తులపై ఎక్కువ ఖర్చు చేస్తుంటే షాపింగ్స్‌పై ఆఫర్లు ఉండే కార్డును తీసుకోండి. ఇక మీరు ప్రయాణాలు ఎక్కువ చేస్తుంటే ట్రావెల్ క్రెడిట్ కార్డు తీసుకోండి. దీని వల్ల హోటల్ బుకింగ్స్, విమాన టికెట్లు, రెస్టారెంట్ బిల్లులపై డబ్బులు ఆదా అవుతాయి. ఇలా మీ ఖర్చులకు తగ్గట్లు ఆఫర్లు ఇచ్చే కార్డులను తీసుకోండిజీరో పర్సంటేజ్ ఏపీఆర్‌కొన్ని సంస్థలు క్రెడిట్ కార్డు జారీ చేసినప్పుడు ప్రారంభంలో చేసే కొనుగోళ్లపై జీరో పర్సంటేజ్ ప్రారంభ ఏపీఆర్‌ను అందిస్తున్నాయి. దాదాపు 6 నుంచి 21 నెలల పాటు ఈ ఆప్షన్ కల్పిస్తున్నాయి. దీని వల్ల మీరు చేసే కొనుగోళ్లపై ఎలాంటి వడ్డీ చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఇలాంటప్పుడు మీ డబ్బు ఆదా అవుతుంది. ఇక కొన్ని క్రెడిట్ కార్డు సంస్థలు వివిధ షాపింగ్, బ్రాండ్లతో ఒప్పందం కుదుర్చుకుంటాయి. ఇలాంటి సమయంలో ఆయా బ్రాండ్లపై క్రెడిట్ కార్డు ద్వారా ట్రాన్సాక్షన్ చేస్తే భారీ తగ్గింపులు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily



# ఆమెతో నాకు కోల్డ్ వార్ జుట్టు పట్టుకుని కొట్టుకునే వరకు

తన అందం, చలాకీతనం, వాక్చాతుర్యంతో తెలుగు బుల్లితెరపై స్టార్ యాంకర్‌గా దూసుకుపోతున్న శ్రీముఖి, తాజాగా వెండితెరపై క్రేజీ ప్రాజెక్ట్ మా ఇంటి బంగారంలో భాగమయ్యారు. టాలీవుడ్ అగ్ర కథానాయిక సమంత స్వీయ నిర్మాణంలో, ప్రముఖ దర్శకురాలు నందినీ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో శ్రీముఖి ఒక కీలక పాత్రలో నటించారు. జూన్ 19న ఈ చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో, సోమవారం హైదరాబాద్‌లో చిత్ర ట్రైలర్ లాంచ్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ వేదికపై శ్రీముఖి సినిమా విశేషాలు మరియు సమంతతో తనకున్న ఆన్-స్క్రీన్ వైరాన్ని గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ట్రైలర్ లాంచ్‌లో యాంకర్ సమీరా భరద్వాజ్ శ్రీముఖిని ప్రశ్నిస్తూ, "టీవీ షోలలో అంత వయలెంట్‌గా (లౌడ్‌గా) ఉండే నువ్వు, ఈ సినిమాలో ఇంత సైలెంట్ క్యారెక్టర్ ఎలా చేశావు? కష్టంగా అనిపించిందా?" అని అడిగారు. దానికి శ్రీముఖి తనదైన శైలిలో స్పందిస్తూ, "ఈసారి వయలెన్స్ అంతా సామ్ (సమంత)కి ఇచ్చేసి, సైలెన్స్ నేను తీసుకున్నాను. నిజంగా సైలెంట్‌గా ఉండటం నాకు చాలా కష్టంగా అనిపించింది" అని నవ్వుతూ చెప్పారు. సినిమాలో తాను చిన్న కోడలిగా, సమంత పెద్ద కోడలిగా నటించినట్లు క్లారిటీ ఇచ్చారు.
ట్రైలర్ లాంచ్‌లో యాంకర్ సమీరా భరద్వాజ్ శ్రీముఖిని ప్రశ్నిస్తూ, "టీవీ షోలలో అంత వయలెంట్‌గా (లౌడ్‌గా) ఉండే నువ్వు, ఈ సినిమాలో ఇంత సైలెంట్ క్యారెక్టర్ ఎలా చేశావు? కష్టంగా అనిపించిందా?" అని అడిగారు. దానికి శ్రీముఖి తనదైన శైలిలో స్పందిస్తూ, "ఈసారి వయలెన్స్ అంతా సామ్ (సమంత)కి ఇచ్చేసి, సైలెన్స్ నేను తీసుకున్నాను. నిజంగా సైలెంట్‌గా ఉండటం నాకు చాలా కష్టంగా అనిపించింది" అని నవ్వుతూ చెప్పారు. సినిమాలో తాను చిన్న కోడలిగా, సమంత పెద్ద కోడలిగా నటించినట్లు క్లారిటీ ఇచ్చారు.సమంతతో సినిమాలో మీ ఇద్దరి మధ్య 'కోల్డ్ వార్' ఎలా ఉండబోతోంది అన్న ప్రశ్నకు శ్రీముఖి బదులిస్తూ... "సినిమాలో మా ఇద్దరికీ అస్సలు పడదు. ఆల్‌మోస్ట్ జుట్లు పట్టుకుని కొట్టుకునేంత వరకు వెళ్లాం. అయితే వారి మధ్య అసలు ఏం జరిగిందో తెలుసుకోవాలంటే సినిమాను థియేటర్లలోనే చూడాలి" అని సస్పెన్స్ క్రియేట్ చేశారు. చాలా గ్యాప్ తర్వాత ఈ సినిమాలో నటించడానికి గల కారణాన్ని శ్రీముఖి వివరించింది. "సమంత గారి పక్కన నటించడానికి ప్రత్యేకంగా కారణాలు అవసరమా? ఆమె ఆన్-స్క్రీనే కాదు, ఆఫ్-స్క్రీన్ కూడా ఎంత బంగారమో అందరికీ తెలుసు. సమంతతో సినిమాలో మీ ఇద్దరి మధ్య 'కోల్డ్ వార్' ఎలా ఉండబోతోంది అన్న ప్రశ్నకు శ్రీముఖి బదులిస్తూ... "సినిమాలో మా ఇద్దరికీ అస్సలు పడదు. ఆల్‌మోస్ట్ జుట్లు పట్టుకుని కొట్టుకునేంత వరకు వెళ్లాం. అయితే వారి మధ్య అసలు ఏం జరిగిందో తెలుసుకోవాలంటే సినిమాను థియేటర్లలోనే చూడాలి" అని సస్పెన్స్ క్రియేట్ చేశారు. చాలా గ్యాప్ తర్వాత ఈ సినిమాలో నటించడానికి గల కారణాన్ని శ్రీముఖి వివరించింది. "సమంత గారి పక్కన నటించడానికి ప్రత్యేకంగా కారణాలు అవసరమా? ఆమె ఆన్-స్క్రీనే కాదు, ఆఫ్-స్క్రీన్ కూడా ఎంత బంగారమో అందరికీ తెలుసు.



# అవకాశాలు లేక టాలీవుడ్ కు దూరం అయిన అందాల సీరత్

అందాల భామ సీరత్ కపూర్.. ఈ బ్యూటీ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలే.. ఈ క్రేజీ భామ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. యంగ్ హీరో శర్వానంద్ నటించిన సూపర్ హిట్ మూవీ రన్ రాజా రాజా రన్ సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది సీరత్ కపూర్. ఆ తర్వాత ఈ అమ్మడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో మెప్పించింది.ఆతర్వాత తెలుగులో ఎక్కడా కనిపించలేదు ఈ చిన్నది. రన్ రాజా రన్ సినిమా తర్వాత కొన్ని సినిమాలు చేసింది..కానీ.. ఈ ముద్దుగుమ్మకు అనుకున్నంతగా గుర్తింపు రాలేదు. దీంతో అవకాశాలు సైతం తగ్గిపోయాయి. అయితే ఈ హీరోయిన్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ అయ్యింది. సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. ఆతర్వాత తెలుగులో ఎక్కడా కనిపించలేదు ఈ చిన్నది. రన్ రాజా రన్ సినిమా తర్వాత కొన్ని సినిమాలు చేసింది..కానీ.. ఈ ముద్దుగుమ్మకు అనుకున్నంతగా గుర్తింపు రాలేదు. దీంతో అవకాశాలు సైతం తగ్గిపోయాయి. అయితే ఈ హీరోయిన్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ అయ్యింది. సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. 2015లో సందీప్ కిషన్ నటించిన టైగర్ చిత్రంలో నటించింది. మంచి అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. ఇక ఆ తర్వాత కొలంబస్, రాజు గారి గది 2, టచ్ చేసి చూడు, ఒక్క క్షణం చిత్రాల్లో నటించింది. అయితే ఈ సినిమాలన్ని బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్స్ కాగా.. అందంలో ఈ అమ్మడుకు మాత్రం మంచి క్రేజ్ వచ్చింది.2015లో సందీప్ కిషన్ నటించిన టైగర్ చిత్రంలో నటించింది. మంచి అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. ఇక ఆ తర్వాత కొలంబస్, రాజు గారి గది 2, టచ్ చేసి చూడు, ఒక్క క్షణం చిత్రాల్లో నటించింది. అయితే ఈ సినిమాలన్ని బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్స్ కాగా.. అందంలో ఈ అమ్మడుకు మాత్రం మంచి క్రేజ్ వచ్చింది.ఆ తర్వాత మరో సినిమాలో కనిపించలేదు. ఆమె చివరిసారిగా మా వింత గాథ వినుమా సినిమాలో నటించింది. అలాగే ఆమధ్య హిందీలో మారిచ్ అనే క్రైం థ్రిల్లర్ లో నటించింది. సీరత్ కపూర్ కేవలం నటి మాత్రమే కాదు.. మంచి డాన్సర్ కూడా.. తన డాన్స్ స్టెప్పులతో మతిపోగొడుతోంది ఈ ముద్దుగుమ్మ.
ఆ తర్వాత మరో సినిమాలో కనిపించలేదు. ఆమె చివరిసారిగా మా వింత గాథ వినుమా సినిమాలో నటించింది. అలాగే ఆమధ్య హిందీలో మారిచ్ అనే క్రైం థ్రిల్లర్ లో నటించింది. సీరత్ కపూర్ కేవలం నటి మాత్రమే కాదు.. మంచి డాన్సర్ కూడా.. తన డాన్స్ స్టెప్పులతో మతిపోగొడుతోంది ఈ ముద్దుగుమ్మ. బాలీవుడ్ ఇండస్ట్రీలో కొరియోగ్రాఫర్ గా చేసింది సీరత్ కపూర్.. పలు సినిమాల్లో కొరియోగ్రాఫర్ గా చేసింది సీరత్. ఆ తర్వాత నటనపై ఆసక్తితో హీరోయిన్ గా అడుగుపెట్టింది.



# ఎంతో అదృష్టం ఉంటే కానీ ఆ పాట రాదు

ప్రస్తుత రోజుల్లో సినిమా పాటలతో సమానంగా జానపద గీతాలు (ఫోక్ సాంగ్స్) ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా తెలంగాణ సంస్కృతి, భాషా ప్రాధాన్యతతో రూపొందుతున్న జానపద పాటలు సోషల్ మీడియాలో, యూట్యూబ్‌లో మిలియన్ల కొద్దీ వ్యూస్ సాధిస్తూ ట్రెండ్ సృష్టిస్తున్నాయి. ఈ క్రమంలోనే యూట్యూబ్‌ను షేక్ చేస్తున్న సరికొత్త ఫోక్ సాంగ్ 'నా పేరే ఎల్లమ్మ'. ఈ పాటలో తన అద్భుతమైన నటన, డ్యాన్స్‌తో ప్రేక్షకుల మనసులు గెలుచుకుంది ప్రముఖ ఫోక్ డాన్సర్ నాగదుర్గ. చూడచక్కని రూపం, అద్భుతమైన డ్యాన్స్ తో హీరోయిన్లకు సైతం పోటీనిచ్చే స్థాయిలో ఈమె క్రేజ్ సంపాదించుకుంది. కాగా, ఇటీవలి ఒక ఇంటర్వ్యూలో నాగదుర్గ ఈ పాట గురించి పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది.తెలంగాణలో ఎంతో ప్రతిష్టాత్మకంగా, ఘనంగా జరుపుకునే బోనాల పండుగ కోసం 'నా పేరే ఎల్లమ్మ' అనే ప్రత్యేక జానపద గీతాన్ని రూపొందించారు. ఈ పాటలో నటించే అవకాశం రావడంపై నాగదుర్గ తీవ్ర సంతోషాన్ని వ్యక్తం చేసింది. "ఎంతో అదృష్టం చేసుకుంటే కానీ నాకు ఈ పాటలో నటించే అవకాశం రాలేదు. 'నా పేరే ఎల్లమ్మ, నేను జోగురాలమ్మ, అయ్యో జోడు గంపల్లా నన్ను జోల జోలంటి' వంటి అద్భుతమైన పదాలతో సాగే ఈ పాటలో భాగం కావడం నా పూర్వజన్మ సుకృతం" అంటూ ఆమె భావోద్వేగానికి లోనైంది. ఈ అవకాశం తనకు ఒక మరువలేని, ఓవర్‌వెల్మింగ్ అనుభూతిని ఇచ్చిందని ఆమె తెలిపింది.తెలంగాణ సంస్కృతి, జానపద సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ ఎల్లమ్మ తల్లికి అంకితంగా వచ్చిన ఈ పాట బోనాల ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కేవలం ఆడియో పరంగానే కాకుండా, విజువల్స్ పరంగా కూడా ప్రేక్షకులను కట్టిపడేసిన ఈ సాంగ్, ఇప్పటికే యూట్యూబ్‌లో 102 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి రికార్డు సృష్టించింది. ఈ పాట ద్వారా నాగదుర్గకు ఇండస్ట్రీలో , ప్రేక్షకుల్లో మరింత గుర్తింపు లభించింది. జానపద కళల పట్ల, సంస్కృతి పట్ల ఉన్న గౌరవమే ఈ పాటను ఇంత పెద్ద హిట్ చేసిందని చెప్పవచ్చు.

# ఇండియాలో ఆ హీరో పాన్ ఇండియా శక్తి.



వైవిధ్యభరితమైన నటనతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న విశ్వనటుడు కమల్ హాసన్. పాన్ ఇండియా లెవల్లో విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్నాడు. కమల్ హాసన్, టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి మధ్య ఉన్న అనుబంధం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వీరిద్దరూ సమకాలీన నటులైనప్పటికీ, ఒకరినొకరు ఎంతో గౌరవించుకుంటారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో కమల్ హాసన్ మెగాస్టార్ చిరంజీవి స్టార్ డమ్, ఆయన వ్యక్తిత్వంపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట మళ్లీ వైరల్ అవుతున్నాయి. 'విక్రమ్' సినిమా ప్రమోషన్స్ సమయంలో ఆయన ఈ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.ఈ ఇంటర్వ్యూలో కమల్ హాసన్ మాట్లాడుతూ, చిరంజీవి కేవలం టాలీవుడ్‌కే పరిమితం కాలేదని, ఆయన అనుకుని ఉంటే కోలీవుడ్ (తమిళ పరిశ్రమ) లో కూడా సులభంగా ఒక పెద్ద స్టార్‌గా ఎదిగేవారని పేర్కొన్నారు."తమిళ ప్రేక్షకులు ఆయనను వద్దనుకోలేదు, కానీ చిరంజీవి ఇక్కడ సినిమాలు చేయడానికి పెద్దగా ఆసక్తి చూపించలేదు. బహుశా ఆయన తన సొంత పరిశ్రమలోనే 'రాజు' (ఖఊఅస్త్ర) గా ఉండాలని భావించి ఉండవచ్చు" అని కమల్ హాసన్ అన్నారు. చిరంజీవికి ఉన్న టాలెంట్ , మాస్ ఫాలోయింగ్‌కు ఆయన ఏ ఇండస్ట్రీకి వెళ్లినా అగ్రస్థానంలో నిలిచేవారని చెప్పుకొచ్చారు. ఈ ఇంటర్వ్యూలో కమల్ హాసన్ మాట్లాడుతూ, చిరంజీవి కేవలం టాలీవుడ్‌కే పరిమితం కాలేదని, ఆయన అనుకుని ఉంటే కోలీవుడ్ (తమిళ పరిశ్రమ) లో కూడా సులభంగా ఒక పెద్ద స్టార్‌గా ఎదిగేవారని పేర్కొన్నారు."తమిళ ప్రేక్షకులు ఆయనను వద్దనుకోలేదు, కానీ చిరంజీవి ఇక్కడ సినిమాలు చేయడానికి పెద్దగా ఆసక్తి చూపించలేదు. బహుశా ఆయన తన సొంత పరిశ్రమలోనే 'రాజు' (ఖఊఅస్త్ర) గా ఉండాలని భావించి ఉండవచ్చు" అని కమల్ హాసన్ అన్నారు. చిరంజీవికి ఉన్న టాలెంట్ , మాస్ ఫాలోయింగ్‌కు ఆయన ఏ ఇండస్ట్రీకి వెళ్లినా అగ్రస్థానంలో నిలిచేవారని చెప్పుకొచ్చారు.సినిమా రంగానికి భాషా సరిహద్దులు లేవని నిరూపించడంలో చిరంజీవి ఎప్పుడూ ముందుంటారని కమల్ హాసన్ అభినందించారు. ఇతర పరిశ్రమల హీరోలను, సాంకేతిక నిపుణులను ఆదరించడంలో చిరంజీవి చూపించే చొరవను ఆయన గుర్తుచేసుకున్నారు. ఒకరి విజయాన్ని చూసి మరొకరు అసూయపడకుండా, పరిశ్రమ ఎదుగుదలకు తోడ్పడటం తాము సీనియర్ నటుల నుంచి నేర్చుకున్నామని కమల్ చెప్పారు. ఈ ఇద్దరు దిగ్గజ నటుల మధ్య ఉన్న పరస్పర గౌరవం, స్నేహపూర్వక వాతావరణం నేటితరం హీరోలకు ఎంతో ఆదర్శదాయకమని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. సినిమా రంగానికి భాషా సరిహద్దులు లేవని నిరూపించడంలో చిరంజీవి ఎప్పుడూ ముందుంటారని కమల్ హాసన్ అభినందించారు. ఇతర పరిశ్రమల హీరోలను, సాంకేతిక నిపుణులను ఆదరించడంలో చిరంజీవి చూపించే చొరవను ఆయన గుర్తుచేసుకున్నారు. ఒకరి విజయాన్ని చూసి మరొకరు అసూయపడకుండా,

# ఆ సినిమాకు అప్పుడే 4 కోట్ల కలెక్షన్స్



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు దర్శకుడు కె. రాఘవేంద్ర రావు. ఎన్నో సూపర్ హిట్ చిత్రాలను తెరకెక్కించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్‌లో అత్యంత కీలకమైన అడవి రాముడు చిత్రం గురించి, ఆనాటి సినీ వాతావరణం గురించి పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. జ్యోతి వంటి లేడీ ఓరియెంటెడ్ చిత్రాల తర్వాత, మాస్ కమర్షియల్ చిత్రం తీయాలనే ఆలోచనతో అడవి రాముడు వైపు మొగ్గు చూపినట్లు తెలిపారు. ఆ సినిమా అప్పట్లో వివరించారు. ఎన్టీఆర్ వంటి లెజెండరీ నటుడిని ఒక మాస్ పాత్రలో చూపించడానికి తానెలా ఆలోచించాడో రాఘవేంద్ర రావు వివరించారు. ఎన్టీఆర్ కనిపించగానే పూలు, హారతులు వేసే అభిమానుల మధ్య, ఏనుగుపై వస్తే ఎలా ఉంటుందనే ఆలోచనతో గజారోహణ సన్నివేశం రూపుదిద్దుకుందని చెప్పారు.అటవీ అధికారిగా కాకుండా, మొదట సాధారణ మనిషిగా వచ్చి అడవిలోని గిరిజనులతో కలిసి వారి గొప్పదనాన్ని తెలుసుకునే పాత్రను ఎందుకు ఎంచుకున్నారో వివరించారు. "కృషి ఉంటే మనుషులు ఋషులు అవుతారు" అనే పాట సృష్టించి, తద్వారా గిరిజనుల ఆత్మవిశ్వాసాన్ని

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861